


# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1


లక్ష్యసేన్ రన్నరప్




సంపుటి : 14 | సంచిక : 70 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : మహేష్ యాదవ్ | 10-03-2026 | పేజీలు :12 | వెల :03/-


## గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను కలిసిన ముఖ్యమంత్రి



మహారాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించబోతున్న తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డితో కలిసి ముఖ్యమంత్రి లోక్‌భవన్‌లో గవర్నర్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ గవర్నర్‌గా ఆయన అందించిన సేవలను ముఖ్యమంత్రి స్మరించారు. తెలంగాణ గవర్నర్‌గా దాదాపు రెండేళ్ల పాటు పనిచేసిన సమయంలో జిష్ణు దేవ్ వర్మకు రాష్ట్ర ప్రజలతో ఏర్పడిన అనుబంధాన్ని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. రాష్ట్ర అభివృద్ధి, పరిపాలనలో ఆయన అందించిన మార్గదర్శకత్వం, సేవలను గౌరవంగా ప్రస్తావించారు. రాష్ట్రానికి చేసిన సేవలు చిరస్మరణీయమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఈశాన్య రాష్ట్రాలతో తెలంగాణకు మధ్య సంబంధాలను బలోపేతం చేయడంలో జిష్ణు దేవ్ వర్మ కీలక పాత్ర పోషించారని ముఖ్యమంత్రి తెలిపారు. కళలు, సంస్కృతి, సాంకేతిక పరిజ్ఞానం, క్రీడలు, ఆవిష్కరణల వంటి విభిన్న రంగాల్లో పరస్పర సహకారం పెంపొందించేందుకు "తెలంగాణ నార్త్ ఈస్ట్ ఇండియా కనెక్ట్" కార్యక్రమాన్ని ప్రారంభించడం అభినందనీయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా తెలంగాణ మరియు ఈశాన్య రాష్ట్రాల మధ్య పరస్పర అవగాహన, సహకారం మరింత బలపడిందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఈ సంబంధాలు మరింత అభివృద్ధి చెందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. మహారాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టబోతున్న జిష్ణు దేవ్ వర్మకు ముఖ్యమంత్రి శుభాకాంక్షలు తెలిపారు.

## టీమ్ ఇండియా విజయం పై అమితాబ్ ఆసక్తికర ట్వీట్



అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో మార్చి 8న జరిగిన టీ20 ప్రపంచకప్ ఫైనల్ మ్యాచ్‌లో భారత్ చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేసింది. న్యూజిలాండ్‌పై 96 పరుగుల భారీ తేడాతో గెలిచిన టీమ్ ఇండియా వరుసగా రెండోసారి ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచింది. ఈ అద్భుత విజయంపై దేశవ్యాప్తంగా ఆనందం వెల్లువెత్తుతుండగా సోషల్ మీడియాలో కూడా ప్రశంసల వర్షం కురుస్తోంది. సినీ, క్రీడా, రాజకీయ రంగాలకు చెందిన ప్రముఖులు భారత జట్టుకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. బాలీవుడ్ ప్రముఖులు కూడా సోషల్ మీడియా ద్వారా టీమ్ ఇండియాను అభినందిస్తున్నారు. అయితే బాలీవుడ్ మెగాస్టార్ అమితాబ్ బచ్చన్ మాత్రం ఈ విజయంపై కొంచెం భిన్నంగా స్పందించి అందరి దృష్టిని ఆకర్షించాడు.భారత్ విజయం సాధించిన తర్వాత అర్ధరాత్రి సమయం వద్ద అమితాబ్ బచ్చన్ ఒక ఆసక్తికరమైన పోస్ట్ చేశారు. టెలివిజన్ స్క్రీన్ ఫోటోను షేర్ చేస్తూ "నేను మ్యాచ్ చూడకపోతే భారత్ గెలుస్తుందని ముందే చెప్పాను.. అలాగే జరిగింది" అని సరదాగా వ్యాఖ్యానించాడు.

## వాడివేడిగా పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు



న్యూఢిల్లీ : పార్లమెంట్ బడ్జెట్ మలి విడత సమావేశాలు సోమవారం నుంచి పున: ప్రారంభమయ్యాయి. పార్లమెంట్ సమావేశాలు.. అత్యంత వాడివేడిగా సాగే అవకాశం కనిపిస్తోంది. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై కాంగ్రెస్ నేతృత్వంలోని విపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై నేడు సభలో కీలక చర్చతో పాటు ఓటింగ్ జరిగే అవకాశం ఉంది. కాంగ్రెస్ తీర్మానంపై లోక్‌సభలో చర్చ జరగనుండగా.. దీనిపై కేంద్రమంత్రి కిరణ్ రిజిజు స్పందించారు. కాంగ్రెస్‌కు దీటైన జవాబు చెప్పి తీరుతామని.. ఒక వ్యక్తి మొండితనం కోసమే కాంగ్రెస్ అవిశ్వాసం తెస్తోందని.. స్పీకర్‌పై అవిశ్వాసం విషయంలో కాంగ్రెస్‌కు ఓటమి తప్పదంటూ రిజుజు మండిపడ్డారు.

## పడిపోయిన రూపాయి



ముంబై : చరిత్రలో తొలిసారిగా భారత రూపాయి విలువ రికార్డు కనిష్ట స్థాయికి పడిపోయింది. సోమవారం అమెరికా డాలర్‌తో పోలిస్తే రూపాయి 92.35 వద్ద ముగిసింది. ప్రపంచ మార్కెట్లలో కొనసాగుతున్న అనిశ్చితి, విదేశీ పెట్టుబడుల భారీ ఉపసంహరణ రూపాయి విలువపై తీవ్ర ప్రభావం చూపాయి. ట్రేడింగ్ సెషన్‌లో ఒక దశలో రూపాయి 92.40 వరకు పడిపోయింది. అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు పెరగడం, దేశీయ స్టాక్ మార్కెట్ల పతనం కూడా రూపాయి బలహీనతకు కారణమయ్యాయి. గత కొన్ని రోజులుగా రూపాయి నిరంతర ఒత్తిడిని ఎదుర్కొంటోంది. అమెరికా డాలర్ బలపడటం, దిగుమతిదారుల నుండి డాలర్లకు పెరుగుతున్న డిమాండ్ కారణంగా రూపాయి మరింత క్షీణించింది. రూపాయి విలువను నిలబెట్టేందుకు భారత రిజర్వ్ బ్యాంక్ మార్కెట్లో జోక్యం చేసుకున్నప్పటికీ, పతనాన్ని పూర్తిగా ఆపలేకపోయింది. రూపాయి విలువ తగ్గడం వల్ల దేశానికి దిగుమతి ఖర్చులు పెరిగే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల భవిష్యత్తులో ద్రవ్యోల్బణ ఒత్తిడి పెరిగే ప్రమాదం ఉందని వారు హెచ్చరిస్తున్నారు.

## ప్రపంచ కప్ విజేత భారత్ కు భారీ ప్రైజ్ మనీ



అహ్మదాబాద్ : 2026 టోర్నీలో విజేతగా నిలిచిన భారత్‌కు రూ.27.48 కోట్ల ప్రైజ్ మనీ లభించింది. టి 20 ప్రపంచకప్ చరిత్రలో ఇదే అత్యధిక బహుమతి అని ఐసిసి ప్రకటించింది. రన్నరప్‌గా నిలిచిన న్యూజిలాండ్‌కు రూ.14.65 కోట్ల నగదు బహుమతి దక్కింది. సెమీఫైనల్ వరకు చేరిన జట్లకు సుమారు రూ.7.24 కోట్ల చొప్పున ప్రైజ్ మనీ ఇవ్వనున్నారు. గ్రూప్ దశలోనే నిష్క్రమించిన ప్రతి జట్టుకు దాదాపు రూ.2.29 కోట్లు లభించనున్నాయి. 20 శాతం పెరిగిన ప్రైజ్ మనీ ఈసారి టోర్నీ మొత్తం ప్రైజ్ మనీని ఐసిసి రూ.123 కోట్లుగా నిర్ణయించింది. గత 2024 తో పోలిస్తే ఈసారి బహుమతి మొత్తాన్ని దాదాపు 20 శాతం వరకు పెంచడం విశేషం. ఇదే సమయంలో దీశ్ఖితీః శీట (బిసిసిఐ) కూడా భారత జట్టుకు అదనంగా భారీ నగదు బహుమతిని ప్రకటించే అవకాశం ఉందని సమాచారం.కోచింగ్ కెరీర్‌లో అత్యంత క్లిష్ట దశ ఎదురైనప్పుడు జై షా తనకు ఎలా ధైర్యం చెప్పారో గంభీర్ గుర్తుచేసుకున్నారు. న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా చేతిలో టెస్ట్ సిరీస్‌లు ఓడిపోయినప్పుడు తానెంతో కుంగిపోయానని, ఆ సమయంలో జై షా ఫోన్ చేసి తనపై నమ్మకం ఉంచారని గంభీర్ తెలిపాడు.

## ఉగాది ఏర్పాట్లపై సమీక్షా సమావేశం



శ్రీశైలం ప్రాజెక్ట్ : మార్చి 16వ తేదీ నుంచి 20వ తేదీ వరకు జరిగే ఉగాది మహోత్సవాల సందర్భంగా భక్తులు ముందస్తుగానే క్షేత్రాన్నికి విచ్చేస్తున్నారని కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు పేర్కొన్నారు. భక్తులరద్దీని అనుసరించి దర్శనం ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని కార్యనిర్వహణాధికారి సూచించారు. ముఖ్యంగా భక్తులు ఎలాంటి అసౌకర్యానికి లోనుకాకుండా ప్రశాంతంగా శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకునే విధంగా దర్శనం ఏర్పాట్లు ఉండాలన్నారు. ఉగాది మహోత్సవాల ఏర్పాట్లను సోమవారం కార్యనిర్వహణాధికారివారు సమీక్షించారు. దేవస్థానం కార్యాలయ భవనములోని సమావేశ మందిరంలో జరిగిన ఈ సమీక్షలో అన్ని విభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు పాల్గొన్నారు.

## ప్రముఖ చరిత్రకారుడు ఫణిక్కర్ కన్నుమూత



తిరువనంతపురం : ప్రముఖ చరిత్రకారుడు కె.ఎన్. ఫణిక్కర్(90) కన్నుమూశారు. వయో సంబంధిత అనారోగ్యం కారణంగా తిరువనంతపురంలోని పట్టోం లోని ఎస్.యు.టి ఆసుపత్రిలో ఆయన మృతి చెందారు. ఆయన కాలడి సంస్కృత విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ గా, ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ గా పనిచేశారు. ఆయన కేరళ హిస్టరీ కాంగ్రెస్ వ్యవస్థాపక అధ్యక్షుడు కూడా. కృష్ణన్ నాయర్, ఇచ్చుకుట్టి అమ్మ దంపతుల కుమారుడు, గురువాయూర్‌లోని త్రైక్కట్‌లోని కందియూర్‌కు ఆయన స్వస్థలం. చావక్కాడ్ బోర్డ్ హై స్కూల్‌లో సెకండరీ విద్యను, పాలక్కాడ్‌లోని గవర్నమెంట్ విక్టోరియా కాలేజీలో అండర్ గ్రాడ్యుయేట్ విద్యను పూర్తి చేశారు. రాజస్థాన్ విశ్వవిద్యాలయం నుండి పోస్ట్ గ్రాడ్యుయేట్ డిగ్రీ, పిహెచ్‌డి పొందారు. తరువాత, ఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయంలో చరిత్ర విభాగంలో అధ్యాపకులుగా పనిచేశారు.

## ధరాఘాతుకం




మధ్యప్రాచ్యం యుద్ధ ప్రభావం మన వంటింటిపై పడింది. అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు, గ్యాస్ ధరలు పెరిగాయన్న బూచితో కేంద్ర ప్రభుత్వం గృహ వినియోగ (ఎల్పీజీ), కమర్షియల్ గ్యాస్ ధరలను పెంచి ధరాఘాతుకానికి పాల్పడుతోంది. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ కలిసి అధర్మ యుద్ధం కొనసాగిస్తున్న ఫలితమే ఈ చమురు కొరత ఎదుర్కోక తప్పని పరిస్థితికి దారితీసింది. వంట గ్యాస్ ధర సిలిండర్‌పై రూ.60 పెరిగింది. అదే వాణిజ్య అవసరాలకు వాడే సిలిండర్ల ధర రూ.116 పెరిగింది. చమురు నిలవలు తగ్గితే, ఇరాన్ నుంచి చమురు దిగుమతికి ఆటంకాలు కొనసాగితే పెట్రోల్, డీజిల్ ధరలు అగ్గిపుల్ల లేకుండానే మండిపోతాయి. అమెరికాకు తలొగ్గి రష్యా నుంచి దిగుమతులు నిలిపివేసిన పర్యవసాన ఫలితమిది. అచ్చేదిన్ గురించి అస్తమానం కబుర్లు చెప్పే మోడీ ప్రభుత్వం సామాన్య జనం నెత్తిన మళ్లీ గ్యాస్‌బండ భారం మోపింది. ఎల్పిజిపై ప్రజలకు బోలెడంత రాయితీ ధారబోస్తున్నా మంటూ బొంకి, నెమ్మది నెమ్మదిగా సబ్సిడీ మొత్తానికి సర్వమంగళం పాడిన మోసకారితనం మోడీ అండ్ కోది. దాదాపు పదేండ్ల క్రితం నగదు బదిలీపై గొప్పగా ఢంకా బజాయించి, సబ్సిడీ సొమ్మును నేరుగా వినియోగదారుల ఖాతాల్లోనే జమ చేస్తామంటూ బీరాలు పలికింది. ఆ తరువాత సిలిండరు ధరను అంతకంతకూ పెంచుకుంటూ పోయింది. ప్రారంభంలో రూ.200 పైగా ఖాతాల్లో జమైన రాయితీ సొమ్ము ఇప్పుడు రూ.15కు కరిగిపోయింది. అంటే దేశంలో కోట్లా మంది ఎల్పిజి వినియోగదారులను చెప్పాపెట్టకుండా బీజేపీ సర్కార్.

# ఖలీల్ సిద్దికి పాఠశాలలో ఉచిత యునానీ వైద్య శిబిరం






పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

నంద్యాల పట్టణంలోని ఎన్జీవో కాలనీలోని ఖలీల్ సిద్ధికి పాఠశాలలో ఉచిత యునాని వైద్య శిబిరాన్ని నిర్వహించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయుష్ ఆధ్వర్యంలో పాఠశాలలోని 240 మంది విద్యార్థినిలకు, ఉపాధ్యాయినిలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసి వారికి అవసరమైన వైద్య సలహాలు సూచనలు అందించారు. ఆయుష్ విభాగంలోని యునాని మెడికల్ ఆఫీసర్ ఎండీ యూనిస్ వైద్య పరీక్షలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఖలీల్ సిద్ధికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఖాజీ మహమ్మద్ ఫసివుద్దిన్ సిద్ధికి, పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు అంజాద్ బాషా సిద్ధికి, ఉపాధ్యాయులు షేక్ అహ్మద్, మహమ్మద్ రఫీ, మహబూబ్ భాష, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కేజీబీవీ లో 6,వతరగతి, ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ







గడివేముల పల్లె వెలుగు న్యూస్

నంద్యాల జిల్లా గడివేముల మండలంలోని గడివేముల గ్రామంలో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఆరవ తరగతి, మరియు ఇంటర్ మొదటి సంవత్సరం (ఎం.పీ.సీ) గ్రూప్ ప్రవేశాల కొరకు ఈనెల 12/03/2026 నుండి ఏప్రిల్ 01/04/2026 దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపల్ ఎం.రుబీనా ఆఫ్రిన్ తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరవ తరగతిలో 40 సీట్లు ఖాళీ ఉన్నాయని అదే విధంగా ఇంటర్ మొదటి సంవత్సరంలో 40 సీట్లు ఖాళీ ఉన్నాయన్నారు, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో చేరాలనుకున్న బాలికలు ఈ నెల 12 తేదీ నుండి ఏప్రిల్ ఒకటి వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కలదు అన్నారు మరిన్ని వివరాల కొరకు గడివేముల స్థానిక కస్తూర్బా పాఠశాల కార్యాలయంలో సంప్రదించి తెలుసుకోవాలన్నారు.

# బి.కొత్తకోటలో ఆర్టీసీ బస్సు బోల్తా: ఓవర్‌టేక్ చేస్తూ ప్రమాదం



పల్లె వెలుగు అన్నమయ్య జిల్లా

బి.కొత్తకోట నుండి చలిమామిడికి ప్రయాణికులతో వెళ్తున్న ఆర్టీసీ బస్సు సోమవారం ప్రమాదానికి గురై బోల్తా పడింది. బి.కొత్తకోట పంచాయతీకి చెందిన ట్రాక్టర్ అచ్చమ్మ కోన వైపు వెళ్తుండగా, దానిని ఓవర్‌టేక్ చేసే క్రమంలో బస్సు నియంత్రణ తప్పి పక్కకు పడిపోయింది. ఈ ఘటనలో పలువురు ప్రయాణికులు గాయపడగా, స్థానికులు వెంటనే స్పందించి వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. అతివేగంగా ఓవర్‌టేక్ చేయడమే ప్రమాదానికి ప్రధాన కారణమని ప్రాథమిక సమాచారం ద్వారా తెలుస్తోంది. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# సర్వేయర్ల అణచివేత కూటమి ప్రభుత్వానికి నైతికత లేదు

**బీఎస్పీ జిల్లా ఇన్‌ఛార్జ్ గాడి అరుణ్ కుమార్ ధ్వజం**

**వివక్ష వీడకుంటే ఆందోళనలు తప్పవు : బహుజన్ సమాజ్ పార్టీ హెచ్చరిక**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

ఎన్నికల ముందు ఆకాశమే హద్దుగా హామీలిచ్చిన కూటమి ప్రభుత్వం, అధికారంలోకి వచ్చాక గ్రామ సర్వేయర్లను నమ్మించి మోసం చేస్తోందని బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) జిల్లా ఇన్‌ఛార్జ్ గాడి అరుణ్ కుమార్ తీవ్రస్థాయిలో విమర్శించారు. సంపద సృష్టిస్తామని చెప్పి గద్దెనెక్కిన చంద్రబాబు ప్రభుత్వం, గత రెండేళ్లుగా రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టడం తప్ప చేసిందేమీ లేదని ఆయన మండిపడ్డారు. పే-స్కేల్‌లో దారుణమైన వివక్ష. సచివాలయ వ్యవస్థలో పనిచేస్తున్న ఇతర ఉద్యోగులకు, సర్వేయర్లకు మధ్య ప్రభుత్వం పెద్ద అగాధాన్ని సృష్టిస్తోందని అరుణ్ కుమార్ ఆరోపించారు. "సచివాలయాల్లోని అన్ని విభాగాల ఉద్యోగులకు రూ. 30,000 బేసిక్ పే ఉండగా, రేయింబవళ్లు కష్టపడే సర్వేయర్లకు మాత్రం రూ. 25,200 మాత్రమే ఇవ్వడం వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమే" అని పేర్కొన్నారు. కేవలం పోస్టు పేరు మార్చి, జీతం పెంచకుండా కాలయాపన చేయడం ఉద్యోగులను వంచించడమేనని ధ్వజమెత్తారు. సాంకేతిక నైపుణ్యానికి గుర్తింపు ఎక్కడ? రీ-సర్వే వంటి క్లిష్టమైన పనుల్లో ~ు+×ూ, జూ=ూ, ఆటో క్యాడ్ వంటి అత్యాధునిక సాంకేతికతను వాడుతున్న సర్వేయర్లను 'టెక్నికల్ రోల్' కింద గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు. సాంకేతిక పరిజ్ఞానం ఉన్న వీరిని సాధారణ సిబ్బందిలా చూడటం సరికాదని, వారికి ప్రత్యేక పే-స్కేల్ అమలు చేయాలని కోరారు. బీఎస్పీ ప్రధాన డిమాండ్లు ఇవే: పదోన్నతులు: 5 ఏళ్ల సర్వీసు పూర్తి చేసిన విలేజ్ సర్వేయర్లకు తక్షణమే గ్రేడ్-1 పదోన్నతులు కల్పించాలి. వేతన సవరణ: గ్రేడ్-1 సర్వేయర్లకు కనీస వేతనం రూ. 34,580 గా నిర్ణయించాలి. విద్యార్హత: కనీస విద్యా అర్హతను డిప్లొమాకు సవరించాలి. సమానత్వం: సచివాలయ ఇతర ఉద్యోగులతో సమానంగా పే-రోల్ మార్పులు చేయాలి. ప్రభుత్వానికి హెచ్చరిక.. మండల స్థాయి



నుండి పైస్థాయి అధికారులకు పదోన్నతులు వస్తున్నా, కేవలం విలేజ్ సర్వేయర్ల విషయంలోనే ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం వెనుక అంతరార్థమేమిటని ఆయన ప్రశ్నించారు. సర్వేయర్ల న్యాయమైన పోరాటానికి బీఎస్పీ పూర్తి మద్దతు ఇస్తుందని, తక్షణమే ప్రభుత్వం తన నివేదికను సవరించి సర్వేయర్లకు న్యాయం చేయకపోతే రాష్ట్రవ్యాప్త ఆందోళనలకు సిద్ధమౌతామని గాడి అరుణ్ కుమార్ హెచ్చరించారు.

# మైక్రోసాఫ్ట్ పవర్ బిఐ డట అనలిస్ట్ అసోసియేట్ పై రాష్ట్ర స్థాయి ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ప్రారంభం

నంద్యాల ప్రతినిధి. మార్చి 09 (పల్లె వెలుగు):

శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాల లోని కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ (డేటా సైన్స్) విభాగం, అంతర్గత నాణ్యత హామీ సెల్ మరియు అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో మైక్రోసాఫ్ట్ పవర్ బిఐ డాట అనలిస్ట్ అసోసియేట్" అనే అంశంపై రాష్ట్ర స్థాయి ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ను కళాశాల ప్రాంగణంలో ఘనంగా ప్రారంభించారు.ఈ ఐదు రోజుల ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ 09 మార్చి 2026 నుండి 13 మార్చి 2026 వరకు నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమం ద్వారా అధ్యాపకులకు డేటా విశ్లేషణ, డేటా విజువలైజేషన్, మరియు రిపోర్ట్ తయారీ నైపుణ్యాలను మైక్రోసాఫ్ట్ పవర్ ద్వారా అభివృద్ధి చేయడం ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో మొత్తం 30 మంది అధ్యాపకులు పాల్గొంటున్నారు. అందులో శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాల నుండి 15 మంది అధ్యాపకులు మరియు రాష్ట్రం లోనిఇతర కళాశాలల నుండి 15 మంది అధ్యాపకులు పాల్గొన్నారు.కార్యక్రమంలో ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ సభను ఆహ్వానిస్తూ కార్యక్రమం యొక్క ఉద్దేశ్యం మరియు ప్రణాళికను వివరించారు. అనంతరం కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ (డేటా




సైన్స్) విభాగాధిపతి కార్యక్రమం యొక్క ప్రాముఖ్యతను వివరించి, ప్రస్తుత కాలంలో డేటా అనలిటిక్స్ మరియు పవర్ వంటి టూల్స్ అధ్యాపకులు మరియు పరిశోధనలకు ఎంతగానో ఉపయోగపడతాయని తన ప్రసంగంలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ సభను ఉద్దేశించి మాట్లాడుతూ డేటా ఆధారిత సాంకేతికతల ప్రాముఖ్యతను వివరించి, ఈ శిక్షణ కార్యక్రమాన్ని అధ్యాపకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ ఐదు రోజుల కార్యక్రమంలో అకాడమీ నిపుణులు మైక్రోసాఫ్ట్ పవర్ కు సంబంధించిన డేటా ట్రాన్స్‌ఫార్మేషన్, డేటా విజువలైజేషన్, డ్యాష్‌బోర్డ్ తయారీ, మరియు రిపోర్ట్




జనరేషన్ వంటి అంశాలపై వ్యాఖ్యానాలు మరియు ప్రాక్టికల్ శిక్షణ అందించనున్నారు. ఈ కార్యక్రమం కంప్యూటర్ సైన్స్ & ఇంజినీరింగ్ (డేటా సైన్స్) విభాగం, విభాగాధిపతి డాక్టర్ రమాదేవి, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ వెంకటేష్ నాయక్ మరియు అధ్యాపకుల సమన్వయంతో విజయవంతంగా ప్రారంభమైంది. కళాశాల యొక్క ఇతర విభాగాల అధ్యాపకులు కూడా కార్యక్రమానికి హాజరై తమ మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం మరియు ప్రిన్సిపాల్, కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన విభాగాధిపతి, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్, అధ్యాపకులు మరియు అకాడమీ వారికి అభినందనలు తెలిపారు.

# శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన

నంద్యాల ప్రతినిధి. మార్చి 09 (పల్లె వెలుగు):

నంద్యాలలోని శాంతిరాం ఇంజనీరింగ్ కాలేజీ ఆధ్వర్యంలో బిల్డింగ్ ఎస్డిజి అప్పస్ విత్ ఏఐ అనే అంశంపై ఒక వారపు సర్టిఫికేషన్ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమం మార్చి 9 నుండి మార్చి 13, 2026 వరకు కళాశాల సెమినార్ హాల్లో నిర్వహించబడుతోంది.ఈ కార్యక్రమాన్ని కళాశాల డిపార్ట్మెంట్ అఫ్ బేసిక్ సైన్సెస్ ఆధ్వర్యంలో బ్రెయిన్ ఓ విజన్ సొల్యూషన్స్ ఇండియా ప్రవేట్ లిమిటెడ్ సహకారంతో మరియు స్టూడెంట్ బ్రాంచ్ భాగస్వామ్యంతో నిర్వహిస్తున్నారు.కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం.వి. సుబ్రహ్మణ్యం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతను ఉపయోగించి సుస్థెనబులే డెవలప్మెంట్ గోల్స్ కు అనుగుణంగా అప్లికేషన్లు




రూపొందించడం ద్వారా సమాజ అభివృద్ధికి తోడ్పడగలరని తెలిపారు.రిసోర్స్ పర్సన్ వై. ప్రణిత్ బాబు యాప్లను నిర్మించడం' అనే అంశంపై అంతర్దృష్టితో కూడిన ప్రసంగం చేశారు. సస్టైనబుల్ డెవలప్మెంట్ గోల్స్ కు మద్దతు ఇచ్చే అప్లికేషన్లను అభివృద్ధి చేయడానికి కృత్రిమ మేధస్సును ఎలా ఉపయోగించవచ్చో ఆయన వివరించారు. వాస్తవ ప్రపంచ సమస్యలను పరిష్కరించడంలో ఏ ఐ యొక్క ఆచరణాత్మక ఉపయోగాన్ని అర్థం చేసుకోవడానికి



ఆయన సెషన్ విద్యార్థులకు సహాయపడింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన శేషయ్య మరియు డేవిడ్ సుకీర్తి కుమార్ మాట్లాడుతూ, ఈ శిక్షణ ద్వారా విద్యార్థులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంపొందించుకొని ప్రాక్టికల్ ప్రాజెక్టను అభివృద్ధి చేసే నైపుణ్యాన్ని సాధిస్తారని చెప్పారు.ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్స్ రమాదేవి, శైలజ అధ్యాపకులు రాజా, స్వాతి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏపీలో స్థానిక, మున్సిపల్ ఎన్నికలకు రంగం సిద్ధం

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

ఏపీలో ఏప్రిల్ నెల నుంచి సర్పంచుల పదవీకాలం ముగియనున్న నేపథ్యంలో, అలాగే మార్చి నెలలో కార్పొరేషన్లు మరియు మున్సిపాలిటీలు, నగర పంచాయతీల్లో కార్పొరేటర్లు, కౌన్సిలర్ల పదవీకాలం కూడా ముగియనున్న నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికల ఏర్పాట్లను వేగవంతం చేసింది. మార్చిలో పదో తరగతి పరీక్షలు పూర్తయిన తర్వాత మొదట మున్సిపల్ ఎన్నికలు, ఆ తర్వాత కొంత వ్యవధి ఇచ్చి సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం యోచిస్తున్నట్లు సమాచారం.



# రేషన్ పంపిణీపై ఫిర్యాదు ప్రజలకు న్యాయం చేయాలని నాయకుల విజ్ఞప్తి:టిడిపి బీసీ నాయకుడు కటారి వెంకట కృష్ణయ్య



పోరుమామిళ్ల మార్చి 9 (పల్లె వెలుగు)

కడప జిల్లా పోరుమామిళ్ల మండలం చిన్నాయపల్లె గ్రామంలోని షాప్ నంబర్ 19 మరియు 20 వద్ద రేషన్ పంపిణీ విషయంలో అక్రమాలు జరుగుతున్నాయనే ఆరోపణలు వెలువడ్డాయి. షాప్‌ల వద్ద డబ్బాలు పెట్టి రేషన్ అందిస్తున్నారని, కిలో అమెరికా బియ్యం నష్టపోతున్నామని అన్నారు. నిజమైన లబ్ధిదారులకు సరైన విధంగా సరుకులు అందడం లేదని గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై టిడిపి బీసీ నాయకుడు కటారి వెంకటి కృష్ణయ్య యాదవ్, బీజేపీకి చెందిన బలిజ మండల ఉపాధ్యక్షుడు కాశం గురయ్య స్పందించారు. ప్రజలకు రావాల్సిన రేషన్ సరుకులు పారదర్శకంగా పంపిణీ కావాలని వారు కోరారు. ప్రభుత్వ పథకాలు నిజమైన లబ్ధిదారులకు చేరేలా అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యపై ఫుడ్ కమిషన్ చైర్మన్ చిత్త విజయప్రతాపరెడ్డి దృష్టి సారించి, మండలంలోని అన్ని డీలర్ షాపులపై పూర్తి స్థాయిలో విచారణ జరిపించి సరైనటువంటి లబ్ధిదారులకు న్యాయం చేయాలని వారు కోరారు. గ్రామ ప్రజలు ఇబ్బందులు పడకుండా సరైన విధంగా రేషన్ పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాలని కూడా వారు సూచించారు., ఏవైనా అక్రమాలు ఉన్నట్లయితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని నాయకులు అన్నారు. దీంతో గ్రామ ప్రజలకు న్యాయం జరుగుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలి

## యుద్ధం వద్దు శాంతి ముద్దు -సిపిఎం

ఆదోని రూరల్ పల్లె వెలుగు



అమెరికా ప్రోత్సాహంతో జరుగుతున్న యుద్ధాల వల్ల భారీగా పెరిగిన గ్యాస్ ధరలను తగ్గించాలని, ఇరాన్ పై ఇజ్రాయిల్, అమెరికా ఉన్మాదం నశించాలని కోరుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శ్రీనివాస భవన్ సర్కిల్ నందు సిలిండర్ లతో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ఉద్దేశించి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకటేశులు, సీనియర్ నాయకులు ఈరన్న మాట్లాడుతూ అమెరికా సామ్రాజ్యవాదం ముసుగులో చిన్నపిల్లలు, పాఠశాలలు, ఆస్పత్రులు నివాస ప్రాంతాల పైన కూడా ఇజ్రాయిల్ దాడి చేసి అమాయకుల ప్రాణాలు తీయడాన్ని భారత ప్రభుత్వం తీవ్రంగా ఖండించాలని అలాగే యుద్ధం కారణంగా పెరిగిన వంట గ్యాస్ ధర 60, కమర్షియల్ గ్యాస్ ధర 114 లను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. అమాయకుల ప్రాణాలు పోవడానికి కారణం అవుతున్న యుద్ధాన్ని ఆపడానికి భారత ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని, నరేంద్ర మోడీ ట్రంప్ కు మద్దతుగా వ్యవహరించడం తప్పు, భారతదేశానికి ఉపయోగపడే ఇరాన్ పట్ల మోడీ వైఖరి సరైనది కాదని ఆరోపించారు. గ్యాస్ ధరలు పెరగడం ద్వారా ప్రజల పైన ఇతర వినియోగదారుల పైన భారీగా భారాలు పడి ఇబ్బందులకు గురవుతారని తెలిపారు. వెంటనే పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ, మండల కార్యదర్శిలు లక్ష్మన్న, లింగన్న, నాయకులు గోపాల్, తిప్పన్న, పాండు, వీరేష్, వెంకటేశులు, ముని,శంకరప్ప, తదితరులు పాల్గొన్నారు.

# డోన్ నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రి పచ్చజెండా: ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి వినతులకు సానుకూల స్పందన






పల్లె వెలుగు -డోన్

డోన్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం శాసనసభ్యులు శ్రీ కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసి కీలక ప్రతిపాదనలు సమర్పించారు. నియోజకవర్గంలోని చిరకాల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా ఆయన అందించిన వినతులకు ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి, త్వరితగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు, పరిపాలనా సౌలభ్యం కోసం డోన్ నియోజకవర్గాన్ని తిరిగి కర్నూలు జిల్లాలో కలపాలని కోరారు. డోన్ పట్టణంలోని రెండు ప్రధాన రైల్వే గేట్ల వద్ద నిరంతరం ఎదురవుతున్న ట్రాఫిక్ ఇబ్బందులను తొలగించేందుకు ర్యాంపింగ్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. నియోజకవర్గంలోని చెక్ డ్యామ్‌ల మరమ్మతుల కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని,

తద్వారా భూగర్భ జల మట్టం పెంచాలని కోరారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ఆధునిక హంగులతో కూడిన ఇంటిగ్రేటెడ్ టర్మినల్ మార్కెట్ ఏర్పాటు కోసం 50 కోట్ల రూపాయల ప్రతిపాదనను అందజేశారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్యను తగ్గించేందుకు మరియు భవిష్యత్తు అవసరాల కోసం రింగ్ రోడ్డు అత్యవసరమని వివరించారు. డోన్ ప్రాంతంలోని ఖనిజ సంపదను దృష్టిలో ఉంచుకుని, స్థానిక యువతకు ఉపాధి కల్పించేలా బ్యాచిలర్ మైనింగ్ కళాశాల మంజూరు చేయాలని కోరారు. మైనర్ ఇరిగేషన్ పరిధిలోని అన్ని కుంటలకు మరియు చెరువులకు హంద్రీనీవా ద్వారా నీరు నింపి, రైతులకు శాశ్వత సాగునీటి పరిష్కారం చూపాలని విన్నవించారు. గత ప్రభుత్వ హయాంలో మంజూరై, అసంపూర్తిగా ఉన్న అభివృద్ధి పనులను తక్షణమే పూర్తి చేయాలని కోరారు. ఎమ్మెల్యే కోట్ల



జయసూర్య ప్రకాష్ రెడ్డి వివరించిన అంశాలన్నీ నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కీలకమని గుర్తించిన ముఖ్యమంత్రి వీటన్నింటినీ సానుకూలంగా పరిశీలించి త్వరలోనే నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. డోన్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుపుతామని భరోసా ఇచ్చారు.

# వైసీపీ కార్యకర్త మృతి నివాళులర్పించిన మాజీ మంత్రి బుగ్గన

## కుటుంబానికి 25 వేల రూపాయలు ఆర్థిక సహాయం





నివాళులర్పించిన బుగ్గన

పల్లె వెలుగు బేతంచెర్ల ప్రతినిధి (మార్చి 9):-

బేతంచెర్ల పట్టణంలోని కోటపేట కాలనీకి చెందిన వైసీపీ కార్యకర్త షేక్ జిలాన్ భాష (62) గుండెపోటుతో ఆదివారం రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర ఆర్థిక శాఖ మాజీ మంత్రివర్యులు బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి జిలాన్ భాష మృతి పట్ల సంతాపం తెలిపారు. వారి మృత దేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించి మృతునికుటుంబ సభ్యులను పరామర్శించి ,25,000 ఆర్థిక సహాయం అందజేశారు. వారి వెంట నగర పంచాయతీ చైర్మన్ జఽ చలం రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల మాజీ డైరెక్టర్ బాబు రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ మాజీ డైరెక్టర్ మూర్తు జావలి, రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ కాజా హుస్సేన్, జిల్లా అధికార ప్రతినిధి పుసులూరు మురళీకృష్ణ, టౌన్ కన్వీనర్ షేక్ పిట్టల జాకీర్ హుస్సేన్, కో ఆప్షన్ సభ్యులు సునీల్, వైసీపీ నాయకులు మనుమోహన్ రెడ్డి, అల్తాఫ్ సలీం, కాజా, ఆలీబాబా, ఝూ కాజా, బ్రహ్మనాయుడు, పబ్లిసిటీ వింగ్ వాలి భాష, టౌన్ ఉపాధ్యక్షులు అడపాల తిరుమలేష్, ఆచారి, రహిమాన్, చాంద్, మదీన వలి , తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సమస్యలు గాలికి

పల్లె వెలుగు నంద్యాల రూరల్.



విద్యార్థుల సమస్యలు, గాలికి వదిలివేసిన బనగానపల్లె బిసి బాలుర వసతి గృహ సంక్షేమ అధికారి హెచ్ డబ్ల్యు ఓ సురేష్ ని సస్పెండ్ చేయాలని,మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల బాయ్స్ హాస్టల్ ప్రిన్సిపాల్ ని కూడా సస్పెండ్ చేయాలని కోరుతూ నంద్యాల జిల్లా డిఆర్ఓ రాము నాయక్ కు విద్యార్థి సంఘాలు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా డెమోక్రటిక్ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షేక్ రియాజ్, రాయలసీమ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బందెల ఓబులేసు, తెలుగు రాష్ట్ర విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి ఇండ్ల జయరాజ,నంద్యాల జిల్లా కార్యదర్శి ప్రవీణ్ మాట్లాడుతూ బనగానపల్లె బీసీ బాలుర సంక్షేమ వసతి గృహంలో సమస్యలు అనేకం వున్నాయని,వార్డెన్ సురేష్ వారానికి రెండు సార్లు మాత్రమే హాస్టల్ కి వస్తారని,హాస్టల్ కి వచ్చిన రెండు రోజులు కూడా విద్యార్థులు సమస్యలు చెబితే పట్టించుకోరని,కేవలం ఆఫీస్ కి మాత్రమే పరిమితం అవుతున్నారని,ముఖ్యంగా గత 3 నెలల నుంచి హాస్టల్లో త్రాగడానికి మరియు కాలకృత్యాలు, బట్టలు ఉతకడానికి మరియు స్నానం చేయడానికి, సరిపడ నీరు లేకపోవడం తో పక్కనే వున్నా ఎఫ్ ఆర్ పి సి కాలువ లోకి వెళ్లి తమ అవసరాలు తీర్చుకుంటున్నారు అని, అక్కడ ప్రమాదవాష్యాతూ ఏదైనా జరగరాని సంఘటన జరిగితే భాధ్యతలు ఎవరు వహిస్తారని,హాస్టల్ నందు నీళ్లు పూర్తి స్థాయిలో లేకపోవడంతో 50 మందికి పైగా విద్యార్థులు తమ స్వంత ఊర్ల నుంచి ప్రయాణం చేస్తు మోడల్ స్కూల్ కి వస్తున్నారని, హాస్టల్లో లేని విద్యార్థులు స్కూల్ కి హాజరైనప్పుడు హాస్టల్ వాచమెన్ విద్యార్థులకు ఎఫ్ ఆర్ ఎస్ తీసి విద్యార్థుల సొమ్ము వార్డెన్ సురేష్ కాజేస్తున్నారని,భోజనం మెనూ ప్రకారం వడ్డించడం లేదని, నాణ్యత లేని భోజనం వడిస్తున్నారని దీని వల్ల విద్యార్థులు చాలా అవస్థలకు గురవుతున్నారనీ,క్లాస్ రూములు, విద్యార్థుల పడుకునే రూములు, తక్కువగా ఉండడం, విద్యార్థుల ఎక్కువ సంఖ్యలో ఉండడం తో సరిపడ వసతులు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని వారు అన్నారు. విపరీతమైన దోమలు, ఈగలు, క్రిమికిటకాలు సరైన పరిశుభ్రత లేకపోవడంతో జ్వరాలు, అనారోగ్యలు సంభవిస్తే సరైన వైద్యం కూడా అక్కడ లేదని విద్యార్థుల తెలియజేసారు. గత కొన్ని రోజుల కిందట వార్డెన్ కి విద్యార్థులు హాస్టల్ లోకి పాములు వస్తున్నాయని ఫిర్యాదు చేస్తే వార్డెన్ సురేష్ పాములు నివసించే ప్రదేశంలో మనం వున్నం కాబట్టి పాములు వస్తూనే ఉంటాయనీ ఆయన నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారని,అక్కడ సిబ్బంది వంట రూములో నుండి కూరగాయలు, కిరాణా వస్తువులు, పాల ప్యాకెట్లు విటన్నిటి విద్యార్థుల కు సరైన విధంగా అందజేయకుండా పక్కదారి పట్టిస్తూ సొమ్ము చేసుకుంటున్నరని కాబట్టి ఈ సమస్యలకు కారణమైన వార్డెన్ ను విధుల నుండి తొలగించాలని వారు డి ఆర్ ఓ కి ఫిర్యాదు చేశారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చే అర్జీలు రీఓపెన్ కానివ్వొద్దు

## కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్

పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :



ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చే అర్జీలు రీఓపెన్ కానియోద్దని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో నిర్వహించిన పిజిఆర్‌యస్‌కు 9 అర్జీలు వచ్చాయి. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ చిన్నరాముడు, ఎస్‌ఈ రమణమూర్తి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగ ప్రసాద్, ఎంఈ మనోహర్ రెడ్డి, ఇంచార్జ్ సిటీ ప్లానర్ వై.వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

# శనగ రైతులను ఆదుకోండి

బిజ్జం వినతి



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు మార్చి 9:**

రాష్ట్రంలో శనగ రైతులను ఆదుకోవాలని బిజెపి కిషన్ మోర్చా నంద్యాల జిల్లా అధ్యక్షుడు బిజ్జం వెంకటసుబ్బారెడ్డి విజ్ఞప్తి చేశారు. సోమవారం నంద్యాల కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా రెవెన్యూ అధికారి రామ్ శంకర్ నాయక్ కు వినతి పత్రం అందజేయడం జరిగిందని బిజ్జం పేర్కొన్నారు. రాష్ట్రంలో గత రెండు సంవత్సరాలుగా రైతులు పండించిన శరణ్య పంటకు గిట్టుబాటు ధర లభించకపోవడంతో రైతులు తమ పంటలను అమ్ముకోలేక శీతల గిడ్డంగులలో అద్దెకు నిల్వ ఉంచుకున్నారని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 25 లక్షల క్వింటాళ్ల శనగలు శీతల గిడ్డంగులలో ఉన్నట్లుగా తెలుస్తూ ఉందని పేర్కొన్నారు. ప్రస్తుతం కొత్తగా వచ్చిన పంటలను మార్క్ఫెడ్ వారు కనీస మద్దతు ధర అయిన 5,875 రూపాయలకు కొనుగోలు చేస్తున్నారని అయితే ఇది ప్రస్తుత సంవత్సరం పంటకే పరిమితమైందని పేర్కొన్నారు. గత రెండు సంవత్సరాలుగా గిడ్డంగులలో నిల్వ ఉన్న శనగలకు కూడా వెయ్యి రూపాయల నష్టపరిహారంతో కలిపి రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసి శనగ రైతులను ఆదుకోవాల్సిన అత్యవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. గిడ్డంగులలో నిలువ ఉన్న తెల్ల శనిగలకు కూడా కనీసం 7,500 రూపాయల ధరకు రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకొనకపోతే శనగ రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితులు ఏర్పడతాయని తద్వారా భవిష్యత్తులో రైతులు శనిగ పట్టే సాగు చేయడానికి వెనకడుగు వేసే పరిస్థితులు ఏర్పడే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి జిల్లాలో గిడ్డంగులలో నిలువ ఉన్న పాత శనగలను కొనుగోలు చేసే విధంగా తగిన చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయాలని బిజెపి కిషన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు బిజ్జం వెంకటసుబ్బారెడ్డి విజ్ఞప్తి చేశారు.

# జనసేన పార్టీ సభ్యత్వం తీసుకుంటే 5 లక్షల ప్రమాద బీమా మీ కుటుంబానికి

జనసేన పార్టీ నాయకులు ధరణి చంద్రమోహన్, సుర నాగేశ్వర్ రెడ్డి.



**గడివేముల పల్లెకు దినపత్రిక**

గడివేముల మండలంలో జనసేన పార్టీ కార్యాలయంలో నిర్వహించిన జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గడివేముల మండల జనసేన పార్టీ నాయకుడు ధరణి చంద్ర మోహన్ హాజరై కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. పార్టీ బలోపేతానికి సభ్యత్వ నమోదు ఎంతో ముఖ్యమని, ప్రతి జనసైనికుడు తప్పకుండా సభ్యత్వం తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. జనసేన పార్టీ సిద్ధాంతాలు మరియు ఆశయాలను గ్రామ గ్రామానికి తీసుకెళ్లాలంటే ప్రతి కార్యకర్త చురుకుగా ముందుకు రావాలని తెలిపారు. సభ్యత్వం ఉన్న వారికే పార్టీ లో గుర్తింపు మరియు భవిష్యత్తులో వచ్చే బాధ్యతలు లభిస్తాయని ఆయన స్పష్టం చేశారు. రేపటితో జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమం ముగియనున్న నేపథ్యంలో, ఇంకా సభ్యత్వం రెన్యూవల్ చేయించుకోవాల్సిన వారు అలాగే కొత్తగా జనసేన ఉద్యమి సభ్యత్వం నమోదు చేసుకోవాలనుకునే వారు వెంటనే నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గడివేముల మండల జనసేన నాయకులు ధరణి చంద్ర మోహన్,సుర నాగేశ్వర రెడ్డి వెంకటేష్, ఫరూక్, రవి మరియు జనసేన కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..జనసేన సభ్యత్వ నమోదు కీ పాణ్యం నియోజకవర్గం లో ఈ నెంబర్ కీ సంప్రదించండి. 7386002002...

# కల్తీపాల మరణాలు ప్రభుత్వ హత్యలే

బాధితులకు రూ.25 లక్షలు పరిహారం ఇవ్వాలి : షర్మిల

**రాజమహేంద్రవరం ప్రతినిధి : పల్లె వెలుగు**



కల్తీ పాల ఘటన బాధాకరమని, దీనివల్ల సంభవించిన 11 మరణాలు ప్రభుత్వ హత్యలేనని ఎపి పిసిసి చీఫ్ వైఎస్.షర్మిల అన్నారు. రాష్ట్రంలో ప్రతిదీ కల్తీగానే ఉందని, పాలు, నెయ్యి, మద్యం కల్తీ, చివరకు వాగ్దానాలు కూడా కల్తీ అవుతున్నాయని విమర్శించారు.

# ప్రజా ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి: జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్





**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను నాణ్యతతో, వేగవంతంగా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో భాగంగా ఆమె ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. ఆ ముఖ్యాంశాలు ఇవే: పెండింగ్ ఉండకూడదు: ప్రజా ఫిర్యాదులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతి దరఖాస్తును నిర్ణీత గడువులోగా పరిశీలించి పెండింగ్ లేకుండా చూడాలని స్పష్టం చేశారు. అలసత్వం వద్దు: కొన్ని విభాగాల్లో అర్జీలను ఇంకా ఓపెన్ చేయకపోవడంపై ఆమె అసహనం వ్యక్తం చేశారు. ఇటువంటి పరిస్థితి పునరావృతం కాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్పష్టమైన ఎండార్స్‌మెంట్లు: అర్జీదారులకు అందజేసే సమాధానాలు (ఎండార్స్‌మెంట్లు) స్పష్టంగా, పారదర్శకంగా ఉండాలని సూచించారు. రీ-ఓపెన్ అర్జీలపై నిఘా: ఒకసారి పరిష్కారం కాక మళ్లీ రీ-ఓపెన్ అయిన అర్జీల పట్ల అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని, వాటిపై ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సి. వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పీడీ చిరంజీవి మరియు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పేరుకు మినరల్ వాటర్ -లోపల నాణ్యత ఎక్కడ

రైతు నగర్‌లో ఈశ్వరి మినరల్ వాటర్ ప్లాంట్‌పై తీవ్ర ఆరోపణలు.

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

పట్టణంలోని రైతు నగర్ ప్రాంతంలో కొనసాగుతున్న ఈశ్వరి మినరల్ వాటర్ ప్లాంట్ పై స్థానిక ప్రజలు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. అపరిశుభ్రమైన వాతావరణంలోనే నీటిని శుద్ధి చేస్తున్నారని,ప్రజలకు సరైన నాణ్యత గల ప్యూరిఫైడ్ వాటర్ అందించడం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్థానికుల వివరాల ప్రకారం ప్రజల నుండి బిందెకు 10,క్యాన్‌కు 20చొప్పున వసూలు చేస్తూ యాజమాన్యం సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపిస్తున్నారు. అయితే అంత మొత్తంలో సొమ్ము వసూలు చేస్తున్నప్పటికీ నీటి నాణ్యతపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయని చెబుతున్నారు. ప్లాంట్‌లో పరిశుభ్రత లేకపోవడం,నీటి శుద్ధికరణ యంత్రాలను సమయానికి శుభ్రపరచడం లేదనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.అలాగే ప్లాంట్ పరిసరాల్లో పరిశుభ్రత లేకపోవడం వల్ల నీటి నాణ్యతపై సందేహాలు వ్యక్తమవుతున్నాయని స్థానికులు పేర్కొంటున్నారు. ప్లాంట్‌కు అవసరమైన పర్మిషన్లు ఉన్నాయా..ఉంటే ఎప్పుడు తీసుకున్నారు..లైసెన్సులు గడువు ముగిసిన తర్వాత రెన్యువల్ చేసుకున్నారా.. శుద్ధికరణ యంత్రాలను సమయానికి శుభ్రపరుస్తున్నారా.. నీటి నాణ్యతపై ల్యాబ్ టెస్ట్ రిపోర్టులు ఉన్నాయా..ప్రజలకు సరైన మినరల్స్ ఉన్న నీటినే అందిస్తున్నారా..అనే ప్రశ్నలు స్థానిక ప్రజలు లేవనెత్తుతున్నట్లు తెలుస్తోంది. సాధారణంగా ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ లేదా మినరల్ వాటర్ ప్లాంట్ నడపాలంటే ఫుడ్ సేఫ్టీ మరియు స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ( ఎఫ్ ఎస్ ఎస్ ఏ ఐ) లైసెన్స్ తో పాటు బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బి ఐ ఎస్) ప్రమాణాలు తప్పనిసరి.అలాగే పర్యావరణ పరిరక్షణ నిబంధనల ప్రకారం ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అనుమతులు కూడా తీసుకోవాలి. ఈ లైసెన్సులు సాధారణంగా నిర్దిష్ట కాలానికి మాత్రమే చెల్లుబాటు అవుతాయి. గడువు ముగిసిన తర్వాత తప్పనిసరిగా రెన్యువల్ చేసుకోవాలి. అయితే రైతు నగర్‌లో ఉన్న ఈ ప్లాంట్ యాజమాన్యం ఈ నిబంధనలను పూర్తిగా పాటిస్తున్నదా లేదా? అన్న సందేహాలు ఇప్పుడు స్థానిక ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. వేసవికాలం ప్రారంభం కావడంతో పట్టణంలో మినరల్ వాటర్‌కు డిమాండ్ పెరిగింది. దీనిని కొందరు వ్యాపారులు





అవకాశంగా మార్చుకుని పేరుకు మాత్రమే మినరల్ వాటర్ ప్లాంట్ అనే బోర్డులు పెట్టుకుని సరైన నాణ్యత గల నీటిని అందించకుండా ప్రజలను దోచుకుంటున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రజల ఆరోగ్యంతో ముడిపడి ఉన్న అంశం కావడంతో సంబంధిత శాఖ అధికారులు వెంటనే ఈశ్వరి మినరల్ వాటర్ ప్లాంట్‌ను సందర్శించి,తనిఖీలు నిర్వహించి,నీటి నాణ్యతపై పరీక్షలు చేసి,యాజమాన్యంపై తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. "ప్రజల ఆరోగ్యంతో ఆటలు ఆడకూడదు – అధికారులు వెంటనే స్పందించి నిజానిజాలు బయటపెట్టాలి" అని స్థానికులు కోరుతున్నారు.

# చిన్న తరహా పరిశ్రమలతోనే వలసల నివారణ: జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి







నీతి ఆయోగ్ సెమినార్‌లో కలెక్టర్ ప్రజంటేషన్

హోళగుందలో 'ఉల్లి ఆకుల డీహైడ్రేషన్ యూనిట్' విజయవంతం

నెలకు రూ. 78 వేల నికర లాభం.. 100 మంది రైతులకు ప్రయోజనం

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

వెనుకబడిన ప్రాంతాల నుండి వలసలను నివారించేందుకు చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించినట్లు జిల్లా కలెక్టర్ డాక్టరు ఏ. సిరి పేర్కొన్నారు. విశాఖపట్నంలోని ఏ-1 గ్రాండ్ కన్వెన్షన్ హాల్‌లో నీతి ఆయోగ్ నిర్వహించిన 'ఆస్పిరేషనల్ డిస్ట్రిక్ట్స్ & బ్లాక్స్' ప్రాంతీయ సెమినార్‌లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా "గ్రీన్ ఆనియన్ టాప్ లీవ్స్ డీహైడ్రేషన్ యూనిట్" (ఉల్లి ఆకుల ఎండబెట్టే కేంద్రం) అనే అంశంపై కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. వలసల అన్వేషణకు పరిష్కారం:సెమినార్‌లో కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని చిప్పగిరి, మద్దికెర, హోళగుంద వంటి ఆకాంక్షాత్మక మండలాలు ఎక్కువగా వర్షాధార వ్యవసాయంపైనే ఆధారపడి ఉన్నాయని, దీనివల్ల ఉపాధి కోసం ప్రజలు ఇతర ప్రాంతాలకు వలస వెళు తున్నారని వివరించారు. ఈ సమస్యకు పరిష్కారంగా హోళగుందలో ప్రయోగాత్మకంగా ఉల్లి ఆకుల డీహైడ్రేషన్ యూనిట్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆర్థికంగా లాభదాయకం: ఈ యూనిట్ ద్వారా అటు వ్యవస్థాపకులకు, ఇటు రైతులకు చేకూరుతున్న ప్రయోజనాలను కలెక్టర్ గణాంకాలతో సహా వివరించారు: పెట్టుబడి: ఈ యూనిట్ స్థాపనకు సుమారు రూ. 7.4 లక్షల వ్యయం అవుతుంది. ఆదాయం: నెలకు రూ. 2,88,750ల స్థూల రాబడి వస్తుండగా, రూ. 2,10,000 నిర్వహణ ఖర్చులు పోను.. నెలకు రూ. 78,750 నికర లాభం వస్తోంది. ఉపాధి: ఒక యూనిట్ ద్వారా ఆరుగురికి ప్రత్యక్షంగా, సుమారు 100 మంది రైతులకు పరోక్షంగా ఉపాధి లభిస్తోంది. జిల్లా వ్యాప్తంగా విస్తరణ: వ్యవసాయ అనుబంధ పరిశ్రమల ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయవచ్చని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. హోళగుంద నమూనాలో జిల్లాలోని ఇతర ప్రాంతాల్లో కూడా ఇటువంటి చిన్న తరహా పరిశ్రమలను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఆమె వెల్లడించారు.

# ఎన్నికల హామీలు గాలికొదిలేసిన కూటమి ప్రభుత్వం







నంద్యాలలో 'ప్రజానిధి' సేకరణ.. పట్టణ సమస్యల పరిష్కారానికి ఎర్రజెండా గర్జన.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగాలివ్వడంలోనూ, మహిళలకు ఇచ్చిన 'సూపర్ సిక్స్' హామీలను నెరవేర్చడంలోనూ ఘోరంగా విఫలమైందని సీపీఐ నాయకులు ధ్వజమెత్తారు. సోమవారం నంద్యాల పట్టణంలోని పెద్దబండ, సంఘపేట, చింతరుగు, రైల్వే స్టేషన్, సాయిబాబా నగర్ తదితర ప్రాంతాల్లో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు, జిల్లా సమితి సభ్యులు పి. మురళీధర్ ల ఆధ్వర్యంలో 'ప్రజానిధి' సేకరణ కార్యక్రమం ఆరో రోజుకు చేరింది. నాయకులు రెండు బృందాలుగా విడిపోయి పట్టణ వీధుల్లో ప్రభంజనంలా పర్యటించి ప్రజల కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రంగనాయుడు, మురళీధర్ లు మాట్లాడుతూ.. ఆన్‌లైన్ డెలివరీ సంస్థల విజృంభణతో పట్టణంలోని చిన్న వ్యాపారస్తుల పరిస్థితి దయనీయంగా మారిందని, కనీసం షాపు అద్దెలు, కరెంట్ బిల్లులు కూడా చెల్లించలేక వారు కుదేలవుతున్నారని వాపోయారు. చిన్న వ్యాపారులను ఆదుకునేందుకు ప్రభుత్వం ఎటువంటి షరతులు లేకుండా తక్కువ వడ్డీకే బ్యాంకు రుణాలు మంజూరు చేయాలని కోరారు. నంద్యాల మున్సిపల్ యంత్రాంగం నిర్లక్ష్యంపై వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణంలో అనేక చోట్ల మున్సిపల్ పైపులైన్లు లీకై మంచినీరు కలుషితమవుతోందని, ఆ నీటిని తాగి ప్రజలు రోగాల బారిన పడి ఆస్పత్రుల పాలవుతున్నారని మండిపడ్డారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్య రోజురోజుకూ జటిలమవుతోందని, పోలీసులు తక్షణమే దృష్టి సారించి ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. వీధి కుక్కల బెడద, దోమల విజృంభణతో ప్రజలు బెంబేలెత్తుతున్నా కనీసం ఫాగింగ్ చేయించలేని స్థితిలో అధికారులు ఉన్నారని విమర్శించారు. పట్టణంలో వేలాది మంది నిరుపేదలు సొంత ఇల్లు లేక అద్దె కొంపల్లో బతుకులీడుస్తున్నారని, వారి కష్టార్జితమంతా అద్దెలకే సరిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి నిరుపేదలందరికీ 2 సెంట్ల ఇళ్ల స్థలం కేటాయించి, ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షల ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. పన్నుల వసూళ్లపై ఉన్న శ్రద్ధ మౌలిక వసతుల కల్పనపై ఏదని ప్రశ్నించారు. చదువుకున్న యువతకు ఉపాధి లేక ఆటోలు నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నారని, అటువంటి వారికి నిరుద్యోగ భృతిని వెంటనే అమలు చేయాలన్నారు. ఆకాశాన్నంటుతున్న ధరలతో సామాన్యులు అల్లాడిపోతుంటే ప్రభుత్వం మొద్దునిద్ర పోవడం దారుణమన్నారు. ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం సాగించే ఏకైక శక్తి ఎర్రజెండానే అని, ప్రజా గొంతుకను బలోపేతం చేసేందుకు చేపట్టిన ఈ నిధి సేకరణకు వర్తక, వ్యాపారుల నుండి అపూర్వ స్పందన లభిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు డి. శ్రీనివాసులు, నాగరాముడు, పట్టణ సహాయ కార్యదర్శి లక్ష్మీదేవి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జి. హరినాథ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శశిధర్ రెడ్డి, మహిళా సమాఖ్య పట్టణ కన్వీనర్ సుశీలమ్మ, సునీత తదితరులు పాల్గొన్నారు.

# బకాయిలు చెల్లించకపోతే ఆస్తుల జప్తు తప్పదు

కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్

పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :



కర్నూలు నగరపాలక సంస్థకు పన్నులు చెల్లించకుండా నిర్లక్ష్యం వహిస్తున్న మొండి బకాయిదారుల ఆస్తులను జప్తు చేసేందుకు అవసరమైన ప్రక్రియను వెంటనే చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ స్పష్టం చేశారు. సోమవారం ఆయన టెలికాన్ఫరెన్స్ ద్వారా రెవెన్యూ, ఇంజినీరింగ్, నోడల్ అధికారులు, అడ్మిన్, అమినిటీస్ కార్యదర్శులతో ఆస్తి పన్ను, తాగునీటి కొళాయి చార్జీల వసూళ్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. బకాయిల వసూళ్లలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించొద్దని, మొండి బకాయిదారులకు నెలాఖరు వరకు అవకాశం ఇవ్వాల్సిన అవసరం లేదని సూచించారు. మొండి బకాయిదారులపై ఉదాసీనత చూపకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. బకాయిలు చెల్లించని వారి ఆస్తుల జప్తునకు సంబంధించిన ప్రక్రియను వేగవంతం చేయాలని, న్యాయస్థానాల ద్వారా కేసులు వేయటం, రెవెన్యూ రికవరీ చట్టం కింద రెవెన్యూ శాఖకు లేఖలు రాయడం వంటి ప్రక్రియలను వేగవంతం చేయాలని ఆదేశించారు. తాగునీటి కొళాయి చార్జీలను సైతం త్వరితగతిన వసూలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఎస్ఈ రమణమూర్తి, ఆర్వోలు జునైద్, స్వర్ణలత, వాజిద్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతుల సొమ్ముతో రాష్ట్రంలో 'రాహుల్ బంధు' పథకం : కేటీఆర్ ఎద్దేవా

పల్లె వెలుగు మార్చి 9 :



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'రాహుల్ బంధు' అనే కొత్త పథకాన్ని ప్రవేశపెట్టారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'రాహుల్ బంధు' అనే కొత్త పథకాన్ని ప్రవేశపెట్టారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఈ రాహుల్ బంధు పథకాన్ని రైతులకు ఇచ్చే రైతుబంధు నిధులతో మొదలుపెట్టాడని విమర్శించారు. సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికల్లో ఇటీవల గెలుపొందిన బీఆర్ఎస్ కౌన్సిలర్ల ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడారు. సంవత్సరానికి రూ. 1,000 కోట్ల రూపాయలు రాహుల్ గాంధీకి ఇచ్చే రాహుల్ బంధు పథకం మాత్రం తెలంగాణలో పక్కాగా రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నారని విమర్శించారు. రాహుల్ గాంధీ కుటుంబానికి ఎప్పుడు ఇబ్బంది అయినా వేల కోట్ల రూపాయలు పంపించేందుకు సీఎం ప్రయత్నం చేస్తున్నాడని, అందుకే రాహుల్ గాంధీ కోసం బ్రహ్మాండమైన కొత్త పథకాన్ని తెలంగాణలో తీసుకువచ్చారని ఆరోపించారు. రాష్ట్రంలోని రైతన్నలంతా తమకు రైతుబంధు వస్తుందని, కాంగ్రెస్ పార్టీ పెంచి ఇస్తామన్న నిధులను ఇస్తుందని ఎదురు చూస్తూ ఉంటే రేవంత్ రెడ్డి రైతుబంధును ఎగ్గొడుతున్నాడని పేర్కొన్నారు. ఇప్పటికే మూడుసార్లు రైతుబంధును ఎగ్గొట్టిన ముఖ్యమంత్రి ఈసారి కూడా రైతుబంధును ఎగ్గొట్టాడని మండిపడ్డారు. రైతులకు ఇవ్వాల్సిన రైతుబంధును పక్కన పెట్టి రాహుల్ బంధు పథకం ద్వారా తన సీటును కాపాడుకుంటున్నాడని వెల్లడించారు. రేవంత్ రెడ్డి సామంతు రాజు లెక్క రాహుల్ గాంధీ ఢిల్లీ గద్దెకు కప్పం కడుతున్నారని విమర్శించారు. పేదల భూములు గుంజుకొని, పేదల ఇండ్లు కూలగొట్టి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ రాహుల్‌కు కప్పం చెల్లిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకే హైదరాబాద్ నుంచి మొదలుకొని ఖమ్మం దాకా అన్ని చోట్ల పేదల ఇళ్లను కూలగొట్టి మరి వ్యాపారం చేసి డబ్బులు సంపాదిస్తున్నారన్నారని విమర్శించారు. అందుకే రాష్ట్రంలో ఆరు గ్యారంటీలను మొదటి క్యాబినెట్ లో నిర్ణయం తీసుకొని చట్టబద్ధత కల్పించి, అమలు చేస్తామని రాహుల్ గాంధీతో సహా అందరూ చెప్పిన మాటలను గుర్తు చేస్తూ తెలంగాణ ప్రజలకు బాకీ పడిన ఆరు గ్యారంటీల చట్టాన్ని వచ్చే అసెంబ్లీ సమావేశాల్లోనే ప్రస్తావిస్తామన్నారు. ఆరు గ్యారెంటీల అమలుకు చట్టబద్దత కోసం అసెంబ్లీలో ప్రైవేట్ బిల్లు.. ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ రానున్న అసెంబ్లీ సమావేశాల్లో ఒక ప్రైవేట్ మెంబర్ బిల్లును తీసుకువచ్చే విధంగా ప్రభుత్వంపైన బిల్లు పెట్టి ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత తీసుకువచ్చే విధంగా ప్రభుత్వం పైన ఒత్తిడి చేస్తామని కేటీఆర్ తెలిపారు.

రాహుల్‌కు కప్పం చెల్లిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకే హైదరాబాద్ నుంచి మొదలుకొని ఖమ్మం దాకా అన్ని చోట్ల పేదల ఇళ్లను కూలగొట్టి మరి వ్యాపారం చేసి డబ్బులు సంపాదిస్తున్నారన్నారని విమర్శించారు. అందుకే రాష్ట్రంలో ఆరు గ్యారంటీలను మొదటి క్యాబినెట్ లో నిర్ణయం తీసుకొని చట్టబద్ధత కల్పించి, అమలు చేస్తామని రాహుల్ గాంధీతో సహా అందరూ చెప్పిన మాటలను గుర్తు చేస్తూ తెలంగాణ ప్రజలకు బాకీ పడిన ఆరు గ్యారంటీల చట్టాన్ని వచ్చే అసెంబ్లీ సమావేశాల్లోనే ప్రస్తావిస్తామన్నారు. ఆరు గ్యారెంటీల అమలుకు చట్టబద్దత కోసం అసెంబ్లీలో ప్రైవేట్ బిల్లు.. ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ రానున్న అసెంబ్లీ సమావేశాల్లో ఒక ప్రైవేట్ మెంబర్ బిల్లును తీసుకువచ్చే విధంగా ప్రభుత్వంపైన బిల్లు పెట్టి ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత తీసుకువచ్చే విధంగా ప్రభుత్వం పైన ఒత్తిడి చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు కూడా ఈ ప్రైవేట్ మెంబర్ బిల్లుకు ఓటు వేయాల్సి వస్తుందని పేర్కొన్నారు. ఈ ప్రైవేట్ మెంబర్ బిల్లుకు కాంగ్రెస్ పార్టీ ముందుకు వచ్చి మద్దతు ఇచ్చి రాహుల్ గాంధీతో సహా , పార్టీ నేతలు ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.సంపాదిస్తున్నారన్నారని విమర్శించారు. అందుకే రాష్ట్రంలో ఆరు గ్యారంటీలను మొదటి క్యాబినెట్ లో నిర్ణయం తీసుకొని చట్టబద్ధత కల్పించి, అమలు చేస్తామని రాహుల్ గాంధీతో సహా అందరూ చెప్పిన మాటలను గుర్తు చేస్తూ తెలంగాణ ప్రజలకు బాకీ పడిన ఆరు గ్యారంటీల చట్టాన్ని వచ్చే అసెంబ్లీ సమావేశాల్లోనే ప్రస్తావిస్తామన్నారు. ఆరు గ్యారెంటీల అమలుకు చట్టబద్దత కోసం అసెంబ్లీలో ప్రైవేట్ బిల్లు.. ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ రానున్న అసెంబ్లీ సమావేశాల్లో ఒక ప్రైవేట్ మెంబర్ బిల్లును తీసుకువచ్చే విధంగా ప్రభుత్వంపైన బిల్లు పెట్టి ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత తీసుకువచ్చే విధంగా ప్రభుత్వం పైన ఒత్తిడి చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు కూడా ఈ ప్రైవేట్ మెంబర్ బిల్లుకు ఓటు వేయాల్సి వస్తుందని పేర్కొన్నారు. ఈ ప్రైవేట్ మెంబర్ బిల్లుకు కాంగ్రెస్ పార్టీ ముందుకు వచ్చి మద్దతు ఇచ్చి రాహుల్ గాంధీతో సహా , పార్టీ నేతలు ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలనిరాహుల్‌కు కప్పం చెల్లిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకే హైదరాబాద్ నుంచి మొదలుకొని ఖమ్మం దాకా అన్ని చోట్ల పేదల ఇళ్లను కూలగొట్టి మరి వ్యాపారం చేసి డబ్బులు సంపాదిస్తున్నారన్నారని విమర్శించారు. అందుకే రాష్ట్రంలో ఆరు గ్యారంటీలను మొదటి క్యాబినెట్ లో నిర్ణయం తీసుకొని చట్టబద్ధత కల్పించి, అమలు చేస్తామని రాహుల్ గాంధీతో సహా అందరూ చెప్పిన మాటలను గుర్తు చేస్తూ తెలంగాణ ప్రజలకు బాకీ పడిన ఆరు గ్యారంటీల చట్టాన్ని వచ్చే అసెంబ్లీ సమావేశాల్లోనే ప్రస్తావిస్తామన్నారు. ఆరు గ్యారెంటీల అమలుకు చట్టబద్దత కోసం అసెంబ్లీలో ప్రైవేట్ బిల్లు.. ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ రానున్న అసెంబ్లీ సమావేశాల్లో ఒక ప్రైవేట్ మెంబర్ బిల్లును తీసుకువచ్చే విధంగా ప్రభుత్వంపైన బిల్లు పెట్టి ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత తీసుకువచ్చే విధంగా ప్రభుత్వం పైన ఒత్తిడి చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు కూడా ఈ ప్రైవేట్ మెంబర్ బిల్లుకు ఓటు వేయాల్సి వస్తుందని పేర్కొన్నారు. ఈ ప్రైవేట్ మెంబర్ బిల్లుకు కాంగ్రెస్ పార్టీ ముందుకు వచ్చి మద్దతు ఇచ్చి రాహుల్ గాంధీతో సహా , పార్టీ నేతలు ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.సంపాదిస్తున్నారన్నారని విమర్శించారు. అందుకే రాష్ట్రంలో ఆరు గ్యారంటీలను మొదటి క్యాబినెట్ లో నిర్ణయం తీసుకొని చట్టబద్ధత కల్పించి, అమలు చేస్తామని రాహుల్ గాంధీతో సహా అందరూ చెప్పిన మాటలను గుర్తు చేస్తూ తెలంగాణ ప్రజలకు బాకీ పడిన ఆరు గ్యారంటీల చట్టాన్ని వచ్చే అసెంబ్లీ సమావేశాల్లోనే ప్రస్తావిస్తామన్నారు. ఆరు గ్యారెంటీల అమలుకు చట్టబద్దత కోసం అసెంబ్లీలో ప్రైవేట్ బిల్లు.. ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ రానున్న అసెంబ్లీ సమావేశాల్లో ఒక ప్రైవేట్ మెంబర్ బిల్లును తీసుకువచ్చే విధంగా ప్రభుత్వంపైన బిల్లు పెట్టి ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత తీసుకువచ్చే విధంగా ప్రభుత్వం పైన ఒత్తిడి చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు కూడా ఈ ప్రైవేట్ మెంబర్ బిల్లుకు ఓటు వేయాల్సి వస్తుందని పేర్కొన్నారు. ఈ ప్రైవేట్ మెంబర్ బిల్లుకు కాంగ్రెస్ పార్టీ ముందుకు వచ్చి మద్దతు ఇచ్చి రాహుల్ గాంధీతో సహా , పార్టీ నేతలు ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.రైతులకు ఇవ్వాల్సిన రైతుబంధును పక్కన పెట్టి రాహుల్ బంధు పథకం ద్వారా తన సీటును కాపాడుకుంటున్నాడని వెల్లడించారు. రేవంత్ రెడ్డి సామంతు రాజు లెక్క రాహుల్ గాంధీ ఢిల్లీ గద్దెకు కప్పం కడుతున్నారని విమర్శించారు. రేవంత్ రెడ్డి సామంతు రాజు లెక్క రాహుల్ గాంధీ ఢిల్లీ గద్దెకు కప్పం కడుతున్నారని విమర్శించారు.

# పంట నమోదు వివరాలు సరిచూసుకోండి



బండి ఆత్మకూరు పల్లె వెలుగు మార్చి 9 :

రైతులు అంట నమోదుకు సంబంధించిన వివరాలు సరిచూసుకోవాలని మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రవి సీజన్ కు సంబంధించి బండి ఆత్మకూరు మండలంలో 15740 మంది రైతులు 36,303ఎకరాల్లో పంటల సాగుకు సంబంధించి ఈ పంట నమోదు చేయడం జరిగిందని అన్నారు ఈ కోడూరు రైతు సేవ కేంద్రంలో ప్రదర్శించిన ఈ పంట ముసాయిదా జాబితాను పరిశీలించిన మాట్లాడుతూ ఈ పంట ముసాయిదా జాబితా త నికి నిమిత్తం మండలంలో అన్ని రైతు సేవా కేంద్రాలలో ఈనెల 14 తేదీ వరకు ప్రచురించనున్నట్లు తెలిపారు.రైతులు జాబితాను పరిశీలించి రైతు పేరు విస్తీర్ణం, పంట నీటి వసతి, ఇతర ఏమైనా పొరపాట్లు ఉంటే, గ్రీవెన్స్ రూపంలో అర్జీ అందజేసి రైతు సేవ కేంద్రం సిబ్బందికి తెలియజేసి సరిచూసుకోవాలని తెలిపారు. రైతులకు ఇచ్చే చివరి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.దచేర్పులు మార్పులు తర్వాత ఈ నెల 15వ తేదీన ప్రచురించే తుది జాబితాలో ఎటువంటి సవరణలు చేయబోమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ సిబ్బంది శ్రీనివాసరెడ్డి పలు రైతులు పాల్గొన్నారు.

# పంటల సాగులో ముందస్తు ప్రణాళికలు

ఎన్‌జి రంగా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ జయలక్ష్మి



ప్రపంచ వాతావరణ వ్యవస్థలో ఈ ఏడాది చోటుచేసుకుంటున్న మార్పులు, ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో వ్యవసాయ పనుల్లో ముందస్తు ప్రణాళికలతో రైతులు సిద్ధంగా ఉండాలని ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆర్ శారదా జయలక్ష్మి తెలిపారు. ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి ఏప్రిల్ వరకూ ఎల్‌నినో దక్షిణ ఆసిలేషన్ పరిస్థితులు తటస్థ స్థితిలో ఉండే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం హిందూ మహా సముద్రంలో 'న్యూట్రల్ ఐఒడి' పరిస్థితులు నెలకొన్నాయని సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాబోయే వేసవి, నైరుతి రుతుపవనాల కాలంలో (జూన్ ఆగస్టు) కూడా వాతావరణం సాధారణ స్థితిలో ఉండే అవకాశం సుమారు 56 శాతమే ఉన్నట్లు అంతర్జాతీయ అంచనాలు సూచిస్తున్నాయని వెల్లడించారు.ఈ ఏడాది ద్వితీయార్థంలో ఎల్‌నినో పరిస్థితులు మళ్లీ అభివృద్ధి చెందే అవకాశం సుమారు 60 వరకూ ఉందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారని తెలిపారు.

## ప్రైవేటు బిల్లుతో 42% రిజర్వేషన్లు సాధ్యమా




భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో పార్లమెంటు అత్యంత కీలకమైన సంస్థ. దేశానికి అవసరమైన చట్టాలను రూపొందించడం పార్లమెంటు ప్రధాన బాధ్యత. పార్లమెంటులో బిల్లులను రెండు విధాలుగా ప్రవేశపెడతారు. ఒకటి ప్రభుత్వం ప్రవేశపెట్టే గవర్నమెంట్ బిల్లు, మరొకటి మంత్రివర్గంలో లేని సభ్యులు ప్రవేశపెట్టే ప్రైవేట్ మెంబర్ బిల్లు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 107 ప్రకారం పార్లమెంట్ సభ్యుడు ఎవరైనా బిల్లును ప్రవేశపెట్టే హక్కు కలిగి ఉంటారు. భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో పార్లమెంటు అత్యంత కీలకమైన సంస్థ. దేశానికి అవసరమైన చట్టాలను రూపొందించడం పార్లమెంటు ప్రధాన బాధ్యత. పార్లమెంటులో బిల్లులను రెండు విధాలుగా ప్రవేశపెడతారు. ఒకటి ప్రభుత్వం ప్రవేశపెట్టే గవర్నమెంట్ బిల్లు, మరొకటి మంత్రివర్గంలో లేని సభ్యులు ప్రవేశపెట్టే ప్రైవేట్ మెంబర్ బిల్లు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 107 ప్రకారం పార్లమెంట్ సభ్యుడు ఎవరైనా బిల్లును ప్రవేశపెట్టే హక్కు కలిగి ఉంటారు. పార్లమెంటరీ చరిత్రను పరిశీలిస్తే..ప్రైవేట్ మెంబర్ బిల్లులు చట్టాలుగా మారడం చాలా అరుదు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు కేవలం 14 ప్రైవేట్ మెంబర్ బిల్లులు మాత్రమే చట్టాలుగా మారాయి. వాటిలో చివరిది 1970లో సుప్రీంకోర్టు క్రిమినల్ న్యాయ పరిధిని పెంచే బిల్లు ఆమోదం పొందింది. ఆ తర్వాత దాదాపు ఐదు దశాబ్దాలుగా వేలాది ప్రైవేట్ మెంబర్ బిల్లులు పార్లమెంటులో ప్రవేశపెట్టినా ఒక్కటి కూడా చట్టంగా మారలేదు. అంటే ప్రభుత్వ మద్దతు లేకుండా ప్రైవేట్ మెంబర్ బిల్లు చట్టంగా మారే అవకాశాలు దాదాపు లేవని చెప్పవచ్చు. ఈ నేపథ్యాన్ని దృష్టిలో పెట్టుకుంటే, తెలంగాణలో బీసీలకు 42% రిజర్వేషన్లు ప్రైవేట్ మెంబర్ బిల్లుతో సాధ్యమని కాంగ్రెస్ నేతలు చెప్పడం రాజకీయ ప్రకటనగా కనిపిస్తున్నది. 50% రిజర్వేషన్ పరిమితి సుప్రీంకోర్టు తీర్పు...దేశంలో రిజర్వేషన్లపై 50% పరిమితిని సుప్రీంకోర్టు 'ఇందిరా సహానీ కేసు' (1992)లో విధించింది. ఈ తీర్పు ప్రకారం సాధారణ పరిస్థితుల్లో రిజర్వేషన్లు 50% మించకూడదు. అందువల్ల ఏ రాష్ట్రమైనా 50%కు మించి రిజర్వేషన్లు అమలు చేయాలంటే సాధారణ చట్టం సరిపోదు. ఈ పరిస్థితిలోనే తమిళనాడు ప్రభుత్వం 69% రిజర్వేషన్ల చట్టాన్ని రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్పించడం ద్వారా న్యాయపరమైన రక్షణ పొందింది. అప్పటి నుంచి తమిళనాడులో 69% రిజర్వేషన్లు అమలులో ఉన్నాయి. తెలంగాణలో 42% రిజర్వేషన్ల హామీ.. ఎన్నికల ముందు 2023 నవంబర్‌లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ ద్వారా బీసీలకు 42% రిజర్వేషన్లు ఇస్తామని హామీ ఇచ్చింది. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే చట్టబద్ధంగా అమలు చేస్తామని ప్రకటించింది. ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం కులగణన నిర్వహించి, కమిషన్ సిఫార్సుల ఆధారంగా శాసనసభ, శాసనమండలిలో బిల్లును ఆమోదింపజేసింది. గవర్నర్ ఆమోదం తర్వాత ఆ బిల్లును 2025 ఏప్రిల్‌లో కేంద్ర ప్రభుత్వానికి పంపింది. దీనిని రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్చాలని కోరింది. ఆ ప్రతిపాదన కేంద్రం వద్ద పెండింగ్‌లోనే ఉన్నది. కేంద్రంలో బిల్లు పెండింగ్‌లో ఉండగానే రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల్లో జీవో నంబర్ 9 ద్వారా 42% రిజర్వేషన్లు అమలు చేస్తామని ప్రకటించింది. అయితే ఇది చట్టపరంగా నిలబడదని బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరమ్ హెచ్చరించింది. తర్వాత జరిగిన పరిణామాలు కూడా అదే విషయాన్ని నిరూపించాయి. ఆ జీవోను హైకోర్టు నిలిపివేసింది. ఫలితంగా పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలు 42% రిజర్వేషన్లు లేకుండానే నిర్వహించారు. ప్రైవేట్ మెంబర్ బిల్లు వాస్తవిక మార్గమా? ఇటీవలి కాలంలో కొంతమంది కాంగ్రెస్ నాయకులు పార్లమెంట్‌లో ప్రైవేట్ మెంబర్ బిల్లు పెట్టి 42% రిజర్వేషన్ల అంశాన్ని సాధిస్తామని ప్రకటిస్తున్నారు. అయితే పార్లమెంటరీ చరిత్రను చూస్తే ఇది అమలయ్యే అవకాశాలు చాలా తక్కువ. ప్రైవేట్ మెంబర్ బిల్లులు సాధారణంగా చర్చలకు మాత్రమే పరిమితమవుతాయి. కేంద్ర ప్రభుత్వం మద్దతు లేకుండా అవి చట్టాలుగా మారడం దాదాపు అసాధ్యం. ముఖ్యంగా రాజ్యాంగ సవరణ వంటి కీలక అంశాల్లో ప్రైవేట్ మెంబర్ బిల్లుకు విజయావకాశాలు మరింత తక్కువ. అందువల్ల సమస్యను హైలైట్ చేయడానికి లేదా ప్రజల దృష్టిని ఆకర్షించటానికి మాత్రమే ప్రైవేట్ మెంబర్ బిల్లు ఉపయోగపడవచ్చు, కానీ అది పార్లమెంటులో చట్టంగా మారే అవకాశాలు చాలా స్వల్పం. చిత్తశుద్ధి ఉంటే కాంగ్రెస్ చేయాల్సింది ఏమిటి? సీలకు 42% రిజర్వేషన్లు ఇవ్వాలనే చిత్తశుద్ధి కాంగ్రెస్‌కు నిజంగా ఉంటే, తమిళనాడు తరహాలో ముందుగా అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలి. ఆ సమావేశంలో అన్ని రాజకీయ పార్టీలను ఆహ్వానించి, సభ్యుల అనుమానాలను నివృత్తి చేసి, బీసీల రిజర్వేషన్ల విషయంలో ఒక సామూహిక నిర్ణయం తీసుకోవాలి. ఆ తర్వాత రాష్ట్రంలోని అన్ని పార్టీల ప్రతినిధులతో కలిసి అఖిలపక్ష ప్రతినిధి బృందాన్ని కేంద్రం వద్దకు తీసుకెళ్లాలి. ప్రధానమంత్రి అపాయింట్మెంట్ తీసుకొని తెలంగాణ బిల్లును వెంటనే పార్లమెంటులో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేయాలి. ఒకవేళ ప్రధానమంత్రి అపాయింట్మెంట్ ఇవ్వకపోయినా, జాతీయ స్థాయిలో కాంగ్రెస్ నాయకత్వం ఉన్నందున ఈ అంశాన్ని లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ ప్రస్తావించి బలమైన పోరాటం చేయాలి. అవసరమైతే లోక్‌సభ సమావేశాలను కూడా స్తంభింపజేసి, ఈ అంశాన్ని జాతీయ చర్చగా మార్చాలి. ఇదే విషయాన్ని బీసీ సంఘాలు ముఖ్యంగా బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరమ్ మొదటి నుంచి డిమాండ్ చేస్తున్నది. కాంగ్రెస్ ఆ ప్రయత్నం చేయకుండా బీసీల దృష్టి మళ్లించడానికి, బీసీల కోసం ఏదో గొప్పగా చేస్తున్నట్టు నటించడానికి రకరకాల పద్ధతులు అవలంబిస్తున్నది. అదే విధంగా కేంద్ర ప్రభుత్వం బీసీల రిజర్వేషన్లకు అడ్డుపడుతున్నట్టయితే, ఆ విషయాన్ని దేశ ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలి. ధర్నాలు, ఆందోళనలు, బంద్‌లు నిర్వహిస్తూ కేంద్రంపై రాజకీయ ఒత్తిడి తీసుకురావాలి.తెలంగాణ వార్తలు బీసీల్లో పెరుగుతున్న అనుమానాలు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తమ ముందు ఉన్న అసలైన కార్యాచరణ చేయకుండా కేవలం ప్రైవేట్ మెంబర్ బిల్లు గురించి మాట్లాడటం వల్ల బీసీల్లో అనుమానం పెరుగుతున్నది. 42% రిజర్వేషన్ అంశాన్ని ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఓట్ల కోసం ఉపయోగించి, ఇప్పుడు అదే అంశంతో మళ్లీ బీసీలను మభ్యపెడుతున్నదా? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. అందుకే కాంగ్రెస్ తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాల్సిన అవసరం ఉన్నది.

# మైనారిటీ మహిళల ఆర్థిక స్వావలంబనకు కుట్టు మిషన్లు

## గల్ఫ్ బాధిత కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా

**-స్వయం ఉపాధి అవకాశాల కల్పనకు ప్రభుత్వ చర్యలు**
**-గల్ఫ్‌లో మృతిచెందిన వారి కుటుంబాలకు రూ.5 లక్షల సాయం -మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ**

**పల్లె వెలుగు మార్చి 9 :**

మైనారిటీ మహిళల ఆర్థిక స్వావలంబనను పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా జగిత్యాల జిల్లాలో కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ కలిసి లబ్ధిదారులకు కుట్టు మిషన్లను అందజేశారు. మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా బలపడేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా గల్ఫ్ దేశాల్లో మృతిచెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వం తరపున రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా మంజూరు పత్రాలను కూడా అందజేశారు. విదేశాల్లో ఉపాధి కోసం వెళ్లి అనుకోని పరిస్థితుల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని మంత్రి తెలిపారు. బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడం ద్వారా వారికి కొంతమేర ఉపశమనం కలిగించాలని ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్లు పేర్కొన్నారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీ సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని అనేక అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. మహిళలు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధిస్తే కుటుంబాల అభివృద్ధి కూడా సాధ్యమవుతుందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న కుట్టు మిషన్ల సహాయంతో మహిళలు స్వయం ఉపాధి ప్రారంభించి తమ కుటుంబాల ఆదాయాన్ని పెంచుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా అధికారులు కృషి చేస్తున్నారని చెప్పారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం



చేసుకుని చిన్న స్థాయి వ్యాపారాలు ప్రారంభించి తమ జీవనోపాధిని మెరుగుపరచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్, మైనారిటీ సంక్షేమ జిల్లా అధికారి చిత్రు, మున్సిపల్ చైర్‌పర్సన్ నాగలక్ష్మి, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా మహిళలు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# శారద విద్యానికేతన్ పాఠశాలలో విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన

## సనాతన ధర్మ విలువలతో విద్యార్థుల ప్రతిభా ప్రదర్శన

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలంలోని శారద విద్యానికేతన్ పాఠశాలలో ఘనంగా విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శిస్తూ 125 కి పైగా ప్రాజెక్టులను రూపొందించి సందర్శకులకు వివరిస్తూ ఆకట్టుకున్నారు. ఈ సైన్స్ ఎక్స్‌పోలో విజ్ఞాన శాస్త్రంతో పాటు భారతీయ సాంప్రదాయాల ప్రాముఖ్యతను తెలియజేసే ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు రామాయణం, మహాభారతం, సనాతన ధర్మం వంటి భారతీయ ఇతిహాసాల విలువలను ఆధునిక శాస్త్ర దృష్టితో వివరించారు. అదేవిధంగా ముస్లిం మరియు క్రైస్తవ మతాలకు సంబంధించిన సాంస్కృతిక విలువలు మరియు సామాజిక సందేశాలను కూడా విద్యార్థులు తమ ప్రాజెక్టుల ద్వారా తెలియజేశారు. పర్యావరణ పరిరక్షణ, శాస్త్రీయ ఆవిష్కరణలు, సాంకేతిక అభివృద్ధి, సమాజానికి ఉపయోగపడే ప్రయోగాలు వంటి అనేక అంశాలపై విద్యార్థులు రూపొందించిన నమూనాలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. ప్రతి ప్రాజెక్టును విద్యార్థులు ఎంతో స్పష్టంగా, వివరంగా వివరించడం కార్యక్రమానికి వచ్చిన తల్లిదండ్రులు మరియు అతిథులను ఎంతో మెప్పించింది. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, సాంస్కృతిక అవగాహన మరియు నైతిక విలువలు పెంపొందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానిక



ప్రముఖులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరై విద్యార్థులను అభినందించారు.

# విద్యార్థుల బాధ్యత గురువులు,ప్రభుత్వాలదే

**పల్లె వెలుగు**

విద్యాలయాలు సమగ్ర వ్యక్తిత్వం గల సమాజాన్ని తయారు చేసే కర్మాగారాలు.గురువులు అందులో కార్మికులు, వారి సృజనాత్మక బోధనలో తయారైన "విద్యార్థులే విశ్వ సౌభాగ్యానికి పట్టుకొమ్మలు". కానీ వాస్తవంగా నేడు జరుగుతున్న దేమిటి?మన దేశవ్యాప్తంగా విద్యార్థుల ఆత్మహత్యలు పెరిగిపోతున్నట్లు నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో నివేదిక చెబుతున్నది. గత రెండు దశాబ్దాలుగా మన దేశంలో బలవన్మరణాల రేటు ప్రతి ఏటా రెండు శాతం పెరుగు తుండగా.. విద్యార్థుల అఘాయిత్యాలు నాలుగు శాతం చొప్పున పెరుగుతున్నాయి. అంతేకాదు నమోదు కానివీ చాలా ఉంటున్నాయి. అప్రమత్తంగా వ్యవహరిస్తే వీటిని చాలావరకు నిలువరించవచ్చు. ఈ మధ్య కాలంలోనే టెన్త్, ఇంటర్ పరీక్షలు రాశారు విద్యార్థులు. రిజల్ట్స్ వచ్చేవరకు వాటి గురించే ఆలోచిస్తూ వారు మదనపడుతున్నారు. కొంతమంది ఆత్మవిశ్వాసంతో ఉంటే మరికొంత మంది దిగులు ఉంటున్నారు. దీన్ని గమనించాల్సింది తల్లిదండ్రులు. అలాగే ఉపాధ్యాయులు కూడా. పరీక్షలు రాసేది విద్యార్థులైతే, వాటి ఫలితాలు, సామర్థ్యాల స్థాయిని ఎవరూ గుర్తించడం లేదు. అంచనాలు ఎక్కువ పెట్టుకోవడం, అవి కాస్తా అనుకూలంగా రాక ఆందోళన చెందడం మానసిక కుంగుబాటుకు దారితీస్తున్నది. పోటీ ప్రపంచంలో విద్యార్థులు ఒత్తిళ్లతో కూడిన చదువుల్ని తట్టుకోలేకపోతున్నరన్నది వాస్తవమని విద్యా నిపుణులు కూడా చెబుతున్నారు. అయితే వీటికితోడు ఆర్థిక, సామాజిక కారణాలు, వివక్ష లాంటివి కూడా విద్యార్థులను వేధిస్తున్నట్టు తెలుస్తున్నది.ఓ వైపు ఉపాధ్యాయులు, మరోవైపు తల్లిదండ్రులు మార్కుల కోసం ఒత్తిడి తేవడంతో కుంగుబాటుకు గురై విద్యార్థులు నిస్సాహాయ స్థితిలో ప్రాణాలు తీసుకుంటున్నారు.ఇది చాలా తప్పని, బతికేందుకు చాలా అవకాశాలున్నాయన్నది వారికి వివరించాలి.ఉపాధ్యాయులు కూడా ఇతరులను చూపెడుతూ బాగా చదవాలని, పరీక్షలు బాగా రాయాలని ఒత్తిడి చేయడం సరికాదు. ఎందు కంటే, కొందరు దీన్ని సానుకూలంగా తీసుకుంటే, ఇంకొందరు ప్రతి కూలంగా తీసుకుంటున్న పరిస్థితి ఉంది. వారు ఎందులో రాణిస్తారో, ఎందులో ఫెయిలవుతున్నారో గమనించి అందులో వారిని ఉత్తీర్ణత అయ్యేలా చూడటమే తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల బాధ్యతగా ఉండాలి. ఎందుకంటే పోటీ పరీక్షల కోసం విద్యా సంస్థలు, కోచింగ్ కేంద్రాల్లో చేరే వారిలో చాలామంది దూరప్రాంతాల నుంచి వస్తుంటారు. హఠాత్తుగా కుటుంబానికి, స్నేహితులకు దూరంగా ఉండటం వల్ల వీరిలో ఒంటరితనం చోటు చేసుకుంటుంది. ఇది కూడా మానసిక కుంగుబాటుకు కారణమవుతున్నది.తల్లిదండ్రులు విడిపోవడం, కుటుంబ తగాదాలు, స్నేహితుల మధ్య విభేదాలు వంటివి కూడా విద్యార్థులపై విపరీత ప్రభావం చూపుతున్నాయి. ఓదార్చడానికి తోడులేని వాతావరణంలో ఇవి ఎక్కువగా అనర్థానికి దారితీస్తున్నాయి. తెలిసి తెలియని వయసులో మాదక ద్రవ్యాలు, మద్యం వంటి వ్యసనాలు కుంగతీస్తున్నాయి. ఆన్‌లైన్ గేమ్స్ లాంటి వాటికి బానిసలుగా మారుస్తున్నాయి. ఇంట్లో సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు, ఫీజుల భారం వీరిని తీవ్రమైన వేదనకు గురిచేస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఎవరికి చెప్పుకోవాలో తెలియక సతమ తమవుతున్నప్పుడు తోటి విద్యార్థులు సాయం కోసం ప్రయత్నించాలి. తమ సమస్య తెలిస్తే ఎవరు ఏమనుకుంటారో అనే భయంతో వెనుకాడకూడదు. ప్రతి సమస్యకు పరిష్కారముంటుందన్న సంగతి మరవకూడదు. విద్యార్థుల్లో సమగ్ర వ్యక్తిత్వం పెంపొందించడమే లక్ష్యంగా తల్లిదండ్రులు, విద్యాసంస్థలు కృషి చేయాలి. హాస్టల్ విద్యార్థులకు కౌన్సె లింగ్ లాంటి సేవలు, సపోర్టు, మానసిక సమస్యల చికిత్స కేంద్రాలు అందుబాటులో ఉండేలా చూడాలి. మానసిక ఆరోగ్యం కూడా శారీరక ఆరోగ్యం లాంటిదేననే సానుకూల దృక్పథాన్ని పెంపొందించాలి. సమస్యగా భావించినప్పుడు చికిత్స తీసుకోవడం ముఖ్యమని వివరించాలి. విద్యార్థుల్లో



ఒకరికొకరు తోడుగా ఉండేలా సుహృద్భావ వాతావరణాన్ని కల్పించాలి. ఒత్తిడి తగ్గడానికి, భావోద్వేగాలను నియంత్రించడానికి ఆటలు, వ్యాయామం ఎంతగానో తోడ్పడతాయి. ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయి, కాబట్టి ఆటలకు వ్యాయామానికి సమయాన్ని కల్పించాలి. అలాగే సామాజిక మాధ్యమాల్లో విద్యార్థులు ఎక్కువ సేపు గడపడంతో ఎక్కడో సైబర్ వేధింపులకు లోనవుతారు.గనుక ఈ సైబర్ వేధింపులను అడ్డుకోవడానికి ప్రభుత్వాలు కఠినమైన విధానాలు తీసుకురావాలి. సామాజిక మాధ్యమ సైట్లు యాప్‌లను పర్యవేక్షిస్తూ వీటిమీద అవగాహన కల్పించాలి. ప్రపంచాన్ని మార్చగల "గొప్ప ఆయుధం విద్య".ప్రభుత్వాలు ఉచితంగా అందించాల్సిన విద్యారంగాన్ని వ్యాపారంగా మార్చడంతో, తల్లిదండ్రులు ఫీజులు కట్టి బికారులవుతున్నారు.ఈ ఆత్మహత్యలకు కారకులెవరు? ప్రభుత్వాలకు బాధ్యత లేదా? కాదా! విద్యార్థుల జీవితాల్ని గాలికొదిలేసి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఎలా? విద్యార్థులకు ముందుగా శారీరక, మానసిక ఆరోగ్యం చేజారకుండా చర్యలు చేపట్టాలి. విద్యార్థులు కూడా చావడం కాదు, బతికి సాధించాలి. చదువొక్కటే జీవితం కాదు, నీకంటూ ఏదో ఒక నైపుణ్యం కలిగి ఉంటావు. అదేమిటో తెలుసుకో ఆత్మవిశ్వాసంతో ఆచరించు.మిమ్మల్ని అవహేళన చేసిన వాళ్లే, మీ గురించి గొప్పగా చెప్పుకునే రోజులు వస్తాయని నమ్ము.

# ఉక్రెయిన్ విభజన -యుద్ధానికి ఆ ముగ్గురే కారణమన్న ట్రంప్

పల్లె వెలుగు

ఉక్రెయిన్ పోరులో మిలియన్ల మంది మరణించారంటే దానికి ఆ ముగ్గురే కారణం, తనకేం సంబంధం లేదంటున్నాడు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్! సోమవారం నాడు ఓవల్ ఆఫీసులో విలేకర్లతో మాట్లాడుతూ 'జో బైడెన్, జెలెన్స్కీ సమర్థులై ఉంటే యుద్ధానికి అవకాశం ఉండేది కాదు, పుతిన్ ప్రారంభించి ఉండేవాడే కాదు' అన్నాడు. జెలెన్స్కీ గురించి అడగ్గా "యుద్ధాన్ని ప్రారంభిస్తున్నావంటే నువ్వు గెలవగలవా లేదా అనేది తెలుసుకోవాలి, నీకంటే ఇరవై రెట్లు పెద్దవారి మీద యుద్ధం ప్రారంభించకూడదు, ఆ తర్వాత కొన్ని క్షిపణులు ఇస్తారని జనాల మీద ఆశ పెట్టుకోకూడదు, ఎంతసేపూ ఎప్పుడు అమెరికా క్షిపణులు అమ్ముతుందా అని ఎదురుచూస్తున్నారు, అక్కడికీ ముందు నేనే జావెలిన్ క్షిపణులు ఇచ్చాను. యుద్ధ కారకుల్లో పుతిన్ మొదటివాడు, రెండోవాడైన జో బైడెన్ గురించి చెప్పాలంటే ఏం చేస్తున్నాడో అతనికే తెలియదు, జెలెన్స్కీ గురించి కొత్తగా చెప్పాల్సిందేమీ లేదు, నా వరకైతే యుద్ధాన్ని ఆపేందుకు ప్రయత్నిస్తా, ఆపగలను, అదే నేను కోరుకుంటున్నా, చావులను ఆపాలని కోరుకుంటున్నా, త్వరలో మీరు మంచి ప్రతిపాదనల గురించి తెలుసుకుంటారు " అన్నాడు. అసలు 2020లో జరిగిన ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగి ఉండకపోతే తాను గెలిచి ఉంటే ఉక్రెయిన్ యుద్ధమే వచ్చి ఉండేది కాదని తన స్వంత ట్రూత్ సోషల్ వేదికలో రాసుకున్నాడు. ఉక్రెయిన్ సంక్షోభం మంగళవారం నాడు 1,147వ రోజులో ప్రవేశించింది. ఏవైనా అనూహ్య నాటకీయ పరిణామాలు జరిగితే తప్ప ఇప్పుడున్న పరిస్థితిని బట్టి ఎప్పుడు ముగిసేది కనుచూపు మేరలో కనిపించటం లేదు. ఆదివారంనాడు సమీ అనే పట్టణంపై రష్యన్ క్షిపణులు, నియంత్రిత బాంబులతో జరిపినదాడిలో 35 మంది మరణించగా, నలభై మంది ఆసుపత్రిపాలయ్యారు. ఇంకా పదకొండు మంది ప్రాణాపాయ స్థితిలో ఉన్నారు. దాడి ఒక చర్చ్ మీద జరిగిందని ఉక్రెయిన్, కాదు మిలిటరీ అధికారుల సమావేశం మీద అని రష్యా ప్రకటించింది. రష్యా తరపున కిరాయి సైనికులుగా పని చేస్తున్న ఇద్దరు చైనా జాతీయులను పట్టుకున్నామని ఉక్రెయిన్ ప్రదర్శించగా అలాంటిదేమీ లేదని మాస్కో, బాధ్యతా రహితంగా ఆరోపణలు చేయవద్దని బీజింగ్ హెచ్చరించింది. చైనీయులను కిరాయి సైనికులుగా తీసుకుంటున్నట్లు జెలెన్స్కీ ఆరోపించాడు. గతంలో ఉత్తరకొరియా నుంచి సైనికులను పంపినట్లు ప్రచారం చేశారు. ఇప్పుడు చైనాను కూడా వివాదంలోకి లాగే ఎత్తుగడతో ఇలాంటి ఆరోపణలు చేస్తున్నట్లు చెబుతున్నారు. ట్రంప్ ప్రకటించిన పన్నుల దాడికి తీవ్ర ప్రతిఘటన, దేశీయంగా వ్యతిరేకత వ్యక్తం కావటంతో మూడు నెలల పాటు సుంకాల విధింపు అమలును వాయిదా వేస్తున్నట్లు చెప్పాడు. దాన్నుంచి జనం దృష్టిని మళ్లించేందుకు లేదా మరొక ఎత్తుగడతో గానీ రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో జర్మనీ విభజన మాదిరి ఉక్రెయిన్ విభజన గురించి అమెరికా చర్చకు తెరలేపింది. త్వరలో మంచి ప్రతిపాదనలను మీరు చూస్తారని విలేకర్లతో ట్రంప్ చెప్పింది దీని గురించే అన్నది స్పష్టం. ట్రంప్ ప్రతినిధి కెయిత్ కెలోగ్ ఉక్రెయిన్ విభజన ప్రతిపాదనను వెల్లడించాడు. దాని మీద తీవ్ర విమర్శలు రావటంతో తన మాటలకు తప్పుడు అర్థం చెప్పారని ఆరోపించాడు. శాంతి ఒప్పందం కుదరాలంటే కోల్పోయిన ప్రాంతా ల గురించి మరిచి పోవాలని గతంలోనే ట్రంప్, అతగాడి యంత్రాంగం ఉక్రెయిన్‌కు చెప్పింది. ఇప్పుడు కెలోగ్ దాన్నే మరింత స్పష్టంగా వెల్లడించాడు. అమెరికా పథకం ప్రకారం ఉక్రెయిన్‌ను నాలుగు ముక్కలుగా చేస్తారు. మొదటి జోన్‌లో బ్రిటన్, ఫ్రెంచి దళాలతో పాటు ఇతర దేశాల మిలిటరీ కూడా చేరి పర్యవేక్షణ జరుపుతుంది. రెండవ జోన్ పూర్తిగా ఉక్రెయిన్ మిలిటరీ ఆధీనంలో ఉంటుంది. మూడవది ఉక్రెయిన్, రష్యా ఆధీనంలో ఉన్న ప్రాంతాల మధ్య 29 కిలోమీటర్ల వెడల్పున ఎవరూ ప్రవేశించకూడని ప్రాంతం, నాలుగవది క్రిమియాతో సహా, స్వాతంత్ర్యం ప్రకటించుకుని రష్యా ఆధీనంలో ఉన్న ప్రాంతాలు. నాటో లేదా నాటో కూటమిలోని దేశాలకు చెందిన మిలిటరీ ఉనికిని ఉక్రెయిన్‌లో అంగీకరించేది లేదని గతంలోనే రష్యా స్పష్టం చేసింది. మొదటి జోన్ పేరుతో నాటో దేశాల దళాలను ఉంచాలన్న అమెరికా ఎత్తుగడ ఆరని రావణకాష్టం వంటిదే. రెండవ ప్రపంచ యుద్ధంలో విడదీసి వియత్నాం దక్షిణ ప్రాంతంలో శాశ్వతంగా తిష్టవేసేందుకు అమెరికా వేసిన ఎత్తుగడను అక్కడి జాతీయ వాదులు, కమ్యూనిస్టులు ప్రతిఘటించి అమెరికా సేనలను తరిమివేశారు. కొరియాను కూడా అలాగే విభజించి ఉభయ కొరియాలు విలీనం కాకుండా అడ్డుపడుతున్నారు. తైవాన్ దీవి చైనా అంతర్భాగమే అని అధికారికంగా గుర్తిస్తూనే చైనా



ప్రధాన భూభాగంతో విలీనానికి తగిన తరుణం అసన్నం కాలేదంటూ రెచ్చగొడుతున్నారు. తమ దేశాన్ని విభజించటానికి వీల్లేదని, అన్ని ప్రాంతాలు తమకు రావాల్సిందేనని ఉక్రెయిన్ నేత జెలెన్స్కీ గతంలోనే చెప్పాడు. దీనికి ఐరోపాలోని ఇతర దేశాలు కూడా అంగీకరించే అవకాశాల్లేవు. జర్మనీ విభజనకు ఉక్రెయిన్ సమస్యకు అసలు పోలికే లేదు. యుద్ధం కొనసాగితే రష్యన్లు జెలెన్స్కీని బందీగా పట్టుకుంటారని లేదా ఉక్రెయిన్ మిలిటరీలోని జాతీయవాదులు, గూఢచార ఏజెన్సీ జెలెన్స్కీని పదవి నుంచి తప్పించే అవకాశాలున్నాయని కొందరు చెబుతున్నారు. నాలుగు ముక్కలుగా విభజన చేస్తే అక్కడ తమకు పనేమీ ఉండదని, ఇతర చోట్ల వ్యవహారాలను చక్కపెట్టు కోవచ్చని, పరువు దక్కించుకోవచ్చని అమెరికా భావిస్తున్నట్లు విశ్లేషణలు వెలువడుతున్నాయి. రష్యా మీద ఆంక్షలు విధించిన ఐరోపా దేశాలు అక్కడి నుంచి ముడిచమురు తప్ప చౌకగా సరఫరా అవుతున్న గ్యాస్‌ను ప్రస్తుతం కొనుగోలు చేస్తున్నాయి. దాన్ని కూడా నిలిపివేస్తే అనేక దేశాల్లో పాలక పార్టీలకు నూకలు చెల్లుతాయని భయపడుతున్నారు. అందువలన సంక్షోభం ఎక్కువకాలం కొనసాగటం అనేక దేశాలకు ఇష్టం లేదని, పరిస్థితులకు అనుగుణంగా సర్దుకు పోవటమా, అస్తవ్యస్త పరిస్థితులను ఎదుర్కోవటమా అనే గుంజాటనలో ఉన్నాయి. తన చమురు, గ్యాస్ లావాదేవీల వివరాలను బహిర్గతం పరచటం నిలిపివేసిన రష్యా వచ్చే ఏడాది ఏప్రిల్ వరకు అదే కొనసాగించనున్నట్లు ప్రకటించింది. సిబిఎస్ టీవీ "60నిమిషాలు" కార్యక్రమంలో ఆదివారం నాడు జెలెన్స్కీతో జరిపిన ముఖాముఖిని ప్రసారం చేసింది. దాని మీద ట్రంప్ మండిపడ్డాడు. ఉక్రెయిన్ పోరు గురించి తారుమారు చేసిన వాస్తవాల మీద ఆధారపడి ట్రంప్ యంత్రాంగం పని చేస్తున్నదని జెలెన్స్కీ ఆరోపించాడు. తాముగా యుద్ధాన్ని ప్రారంభించలేదని, చూస్తుంటే పుతిన్ ప్రారం భించిన యుద్ధాన్ని ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ సమర్థిస్తున్నట్లు కనిపిస్తున్నదన్నాడు. రష్యా దురాక్రమణదారు, తాము బాధి తులమని, పోరు మధ్యలో మరొకదాని కోసం అటూ ఇటూ చూడలేమన్నాడు. అమెరికా మాట మాత్రమే మార్చలేదని, వాస్తవాన్ని కూడా తారుమారు చేసిందని అరోపించాడు. ట్రంప్ ఒక నిర్ణయం తీసుకొనే ముందు స్వయంగా వచ్చి పరిశీలించాలన్నాడు. ఎక్కడికైనా వెళ్లి చూడవచ్చు, దాడులు ఎలా ఉన్నాయో తెలుస్తుంది. అమెరికా మా వ్యూహాత్మక, బలమైన భాగస్వామి అయితే సందేహాలున్నాయి. అమెరికా పౌరులను నేను సందేహించను, వారు మాతోనే ఉన్నారు, కానీ దీర్ఘకాలిక యుద్ధంలో ఐరోపా నుంచి అమెరికా దూరంగా జరగవచ్చు అని ఐరోపాలో ప్రతిఒక్కరూ భయపడుతున్నారు. అమెరికా లేకపోతే మేము భారీగా నష్టపోతాం,మానవ, భూభాగాలను కోల్పోతాము. ఏదో విధంగా ఈ యుద్ధాన్ని ముగించాలి అని జెలెన్స్కీ చెప్పాడు. ఆయన వ్యాఖ్యలు ప్రతికూల ఫలితాలనిస్తాయని జెడివాన్స్ కార్యాలయం హెచ్చరించింది. తమ ఉపాధ్యక్షుడి వ్యక్తిత్వాన్ని దెబ్బతీయటం కంటే వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించుకోవటంపై కేంద్రీకరించాలని పత్రికా కార్యదర్శి టేలర్ వాన్ కిర్క్ ప్రకటించాడు. ఈ కార్యక్రమం వక్రీకరణలతో కూడుకుని ఉన్నందున నియంత్రణ సంస్థ ఫెడరల్ కమ్యూనికేషన్స్ కమిషన్(ఎఫ్‌సిసి) తీసుకొనే చర్యల్లో సిబిఎస్ టీవీ ప్రసార అనుమతులను రద్దుతో పాటు భారీ మొత్తంలో జరిమానా విధించాలని ట్రంప్ చెప్పాడు. ఇది బెదిరించటం తప్ప మరొకటి కాదు. ప్రతివారం 60 నిమిషాల కార్యక్రమంలో అసభ్యకరమైన, అవమానకరంగా ట్రంప్ పేరు ప్రస్తావించు తున్నారు. వాటన్నింటిలో ఇది పరాకాష్ట అని ట్రంప్ తన ట్రూత్ సామాజిక వేదికలో పోస్టు పెట్టాడు. ఎన్నికలకు ముందు గతేడాది తనకు వ్యతిరేకంగా కమలా హారిస్‌కు ప్రాధాన్యత కల్పిస్తూ మోసపూరితంగా ఎడిట్ చేసి కార్యక్రమాన్ని ప్రసారం చేశారంటూ ట్రంప్ సిబిఎస్ ఛానల్ యజమాని పారామౌంట్ కంపెనీ మీద కేసు దాఖలు చేశాడు. తమను దెబ్బతీసేందుకు ప్రయత్ని స్తున్నాడని ఆ కంపెనీ ఆరోపించింది. ట్రంప్ దాఖలు చేసిన 20 బిలియన్ డాలర్ల పరువు నష్టం కేసులో ఒక అంగీకారానికి వచ్చేందుకు ఇరు పక్షాలూ మధ్యవర్తిత్వానికి తెరతీసినట్లు గత నెలలో న్యూయార్క్ టైమ్స్ పేర్కొన్నది. ఉక్రెయిన్‌లో శాంతికోసం అమెరికాతో ఒప్పందం కుదుర్చుకోవటం అంత తేలిక కాదని రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావరోవ్ వ్యాఖ్యానించాడు. సిబిఎస్ టీవీ "60నిమిషాలు" కార్యక్రమంలో ఆదివారం నాడు జెలెన్స్కీతో జరిపిన ముఖాముఖిని ప్రసారం చేసింది. దాని మీద ట్రంప్ మండిపడ్డాడు. ఉక్రెయిన్ పోరు గురించి తారుమారు చేసిన వాస్తవాల మీద ఆధారపడి ట్రంప్ యంత్రాంగం పని చేస్తున్నదని జెలెన్స్కీ ఆరోపించాడు. తాముగా యుద్ధాన్ని ప్రారంభించలేదని, చూస్తుంటే పుతిన్ ప్రారం భించిన యుద్ధాన్ని ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ సమర్థిస్తున్నట్లు కనిపిస్తున్నదన్నాడు. రష్యా దురాక్రమణదారు, తాము బాధి తులమని, పోరు మధ్యలో మరొకదాని కోసం అటూ ఇటూ చూడలేమన్నాడు. అమెరికా మాట మాత్రమే మార్చలేదని, వాస్తవాన్ని కూడా తారుమారు చేసిందని అరోపించాడు. ట్రంప్ ఒక నిర్ణయం తీసుకొనే ముందు స్వయంగా వచ్చి పరిశీలించాలన్నాడు. ఎక్కడికైనా వెళ్లి చూడవచ్చు, దాడులు ఎలా ఉన్నాయో తెలుస్తుంది. అమెరికా మా వ్యూహాత్మక, బలమైన భాగస్వామి అయితే సందేహాలున్నాయి. అమెరికా పౌరులను నేను సందేహించను, వారు మాతోనే ఉన్నారు, కానీ దీర్ఘకాలిక యుద్ధంలో ఐరోపా నుంచి అమెరికా దూరంగా జరగవచ్చు అని ఐరోపాలో ప్రతిఒక్కరూ భయపడుతున్నారు. అమెరికా లేకపోతే మేము భారీగా నష్టపోతాం,మానవ, భూభాగాలను కోల్పోతాము. ఏదో విధంగా ఈ యుద్ధాన్ని ముగించాలి అని జెలెన్స్కీ చెప్పాడు. ఆయన వ్యాఖ్యలు ప్రతికూల ఫలితాలనిస్తాయని జెడివాన్స్ కార్యాలయం హెచ్చరించింది. తమ ఉపాధ్యక్షుడి వ్యక్తిత్వాన్ని దెబ్బతీయటం కంటే వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించుకోవటంపై కేంద్రీకరించాలని పత్రికా కార్యదర్శి టేలర్ వాన్ కిర్క్ ప్రకటించాడు. ఈ కార్యక్రమం వక్రీకరణలతో కూడుకుని ఉన్నందున నియంత్రణ సంస్థ ఫెడరల్ కమ్యూనికేషన్స్ కమిషన్(ఎఫ్‌సిసి) తీసుకొనే చర్యల్లో సిబిఎస్ టీవీ ప్రసార అనుమతులను రద్దుతో పాటు భారీ మొత్తంలో జరిమానా విధించాలని ట్రంప్ చెప్పాడు. ఇది బెదిరించటం తప్ప మరొకటి కాదు. ప్రతివారం 60 నిమిషాల కార్యక్రమంలో అసభ్యకరమైన, అవమానకరంగా ట్రంప్ పేరు ప్రస్తావించు తున్నారు. వాటన్నింటిలో ఇది పరాకాష్ట అని ట్రంప్ తన ట్రూత్ సామాజిక వేదికలో పోస్టు పెట్టాడు. మూల కారణాల సంగతి చూడకుండా అమెరికా ప్రతిపాదనలను అంగీకరించ లేమన్నాడు. అమెరికా కనీసం సమస్య లోతులోకి వెళు తున్నది, ఐరోపా వైపు నుంచి వెర్రి ఆవేశం తప్ప మరొకటి కనిపించటం లేదన్నాడు. అంతకుముందు ట్రంప్ ప్రతినిధి స్టీవ్ విట్‌కోఫ్ సెంట్ పీటర్స్‌బర్గ్‌లో పుతిన్‌తో చర్చలు జరిపాడు. పుతిన్ శాశ్వత శాంతిని కోరుతున్నాడని, దాని గురించి చర్చించాల్సి ఉందన్నాడు. సంక్లిష్టమైన పరిస్థితి ఉందన్నాడు. మరోవైపున సంక్షోభాన్ని మరింత ఎగదోసేందుకు చూస్తున్నారు. అమెరికా పార్లమెంటు దిగువ సభలో ఉక్రెయిన్‌కు మరింతగా మిలిటరీ సాయం అందించాలని, రష్యాపై ఆంక్షలను పెంచాలని తదితర అంశాలతో డెమాక్రాట్లు ఒక బిల్లును ప్రదిపాదించగా దాన్ని బహిర్గతం చేయలేదు. దీర్ఘశ్రేణి తారుస్ క్షిపణులను ఉక్రెయిన్‌కు అందించాలనే జర్మనీ నిర్ణయాన్ని మాస్కో తప్పు పట్టింది. పరిస్థితిని మరింత దిగజార్చేందుకు ఈ చర్య దోహదం చేస్తుందని హెచ్చరించింది. ఆయుధాల కొనుగోలుకు వందకోట్ల డాలర్లు ఇవ్వాలని బ్రిటన్ నిర్ణయించింది. తైవాన్ దీవి చైనా అంతర్భాగమే అని అధికారికంగా గుర్తిస్తూనే చైనా ప్రధాన భూభాగంతో విలీనానికి తగిన తరుణం అసన్నం కాలేదంటూ రెచ్చగొడుతున్నారు. తమ దేశాన్ని విభజించటానికి వీల్లేదని, అన్ని ప్రాంతాలు తమకు రావాల్సిందేనని ఉక్రెయిన్ నేత జెలెన్స్కీ గతంలోనే చెప్పాడు. దీనికి ఐరోపాలోని ఇతర దేశాలు కూడా అంగీకరించే అవకాశాల్లేవు. జర్మనీ విభజనకు ఉక్రెయిన్ సమస్యకు అసలు పోలికే లేదు. యుద్ధం కొనసాగితే రష్యన్లు జెలెన్స్కీని బందీగా పట్టుకుంటారని లేదా ఉక్రెయిన్ మిలిటరీలోని జాతీయవాదులు, గూఢచార ఏజెన్సీ జెలెన్స్కీని పదవి నుంచి తప్పించే అవకాశాలున్నాయని కొందరు చెబుతున్నారు. నాలుగు ముక్కలుగా విభజన చేస్తే అక్కడ తమకు పనేమీ ఉండదని, ఇతర చోట్ల వ్యవహారాలను చక్కపెట్టు కోవచ్చని, పరువు దక్కించుకోవచ్చని అమెరికా భావిస్తున్నట్లు విశ్లేషణలు వెలువడుతున్నాయి. రష్యా మీద ఆంక్షలు విధించిన ఐరోపా దేశాలు అక్కడి నుంచి ముడిచమురు తప్ప చౌకగా సరఫరా అవుతున్న గ్యాస్‌ను ప్రస్తుతం కొనుగోలు చేస్తున్నాయి. దాన్ని కూడా నిలిపివేస్తే అనేక దేశాల్లో పాలక పార్టీలకు నూకలు చెల్లుతాయని భయపడుతున్నారు. అందువలన సంక్షోభం ఎక్కువకాలం కొనసాగటం అనేక దేశాలకు ఇష్టం లేదని, పరిస్థితులకు అనుగుణంగా సర్దుకు పోవటమా, వచ్చే ఏడాది ఏప్రిల్ వరకు అదే కొనసాగించనున్నట్లు ప్రకటించింది.

## మద్యం మత్తులో దాడి: ఐదుగురు నిందితుల అరెస్టు

**కర్నూలు త్రీ టౌన్ పోలీసుల పకడ్బందీ చర్య**

**నిందితుల నుండి పిడిబాకు స్వాధీనం.. 14 రోజుల రిమాండ్**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో



మద్యం మత్తులో తలెత్తిన ఘర్షణలో ఒక వ్యక్తిపై కత్తితో దాడి చేసిన కేసులో ఐదుగురు నిందితులను కర్నూలు త్రీ టౌన్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుండి దాడికి ఉపయోగించిన పిడిబాకును స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఘటన వివరాలు: ఈ నెల 7వ తేదీ మధ్యాహ్నం సుమారు 2:30 గంటల సమయంలో జోహరాపురం రోడ్డులోని ఓ వైన్ షాపు పర్మిట్ రూమ్‌లో సోమిశెట్టి నగర్‌కు చెందిన కోడె తిరుమలేష్ (34) మద్యం సేవిస్తుండగా, అదే సమయంలో నిందితులు కరికాల షణ్ముఖ రాజు, మరాటి రాకేష్ కుమార్, బోయ సుధీర్ కుమార్, వెంగోటి మహీధర్, బి. భవాని ప్రకాష్ సింగ్, కటిక ఇర్ఫాన్ లు అక్కడ మద్యం తాగుతూ గట్టిగా అరుస్తూ గోల చేయసాగారు. ఎందుకు గోల చేస్తున్నారని తిరుమలేష్ ప్రశ్నించగా, నిందితులు అతనితో వాగ్వాదానికి దిగి బెదిరింపులకు పాల్పడ్డారు. పిడిబాకుతో విచక్షణా రహితంగా దాడి: గొడవ పెద్దది కావడంతో నిందితుడు కరికాల షణ్ముఖ రాజు తన వద్ద ఉన్న పిడిబాకుతో తిరుమలేష్‌పై దాడి చేశాడు. బాధితుడికి చాతి, ఎడమ చేతిపై తీవ్ర గాయాలయ్యాయి. మిగిలిన ముద్దాయిలు కూడా అతనిపై దాడికి దిగారు. తీవ్రంగా గాయపడిన తిరుమలేష్‌ను చికిత్స నిమిత్తం కర్నూలు జీజీహెచ్‌కు తరలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు త్రీ టౌన్ పోలీసులు కేసు (జతీ.చీశీ.59/2026) నమోదు చేశారు పోలీసుల వేట.. నిందితుల అరెస్టు: జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు, డీఎస్పీ బాబు ప్రసాద్ మార్గదర్శకత్వంలో సీఐ డాక్టర్ పి. శేషయ్య పర్యవేక్షణలో ఎస్ఐ బాల నరసింహులు సిబ్బందితో కలిసి గాలింపు చేపట్టారు. సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో నిందితులను గుర్తించి, ఆదివారం సాయంత్రం అరుంధతి నగర్ టీవీ టవర్ వెనుక వారిని అదుపులోకి తీసుకున్నారు. నిందితులను కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం వారికి 14 రోజుల రిమాండ్ విధించింది. ఈ కేసులో కటిక ఇర్ఫాన్ అనే మైనర్ ప్రమేయం కూడా ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.

## వార్డులో స్థానిక కౌన్సిలర్ పూర్తి బాధ్యత వహించాలి: కేటీఆర్



మున్సిపల్ ఎన్నికల్లో గతంలో సిరిసిల్ల అభివృద్ధిని చూసి టిఆర్ఎస్ పార్టీని మరోసారి సిరిసిల్ల ప్రజలు గెలిపించారని ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రతి వార్డులో స్థానిక కౌన్సిలర్ పూర్తి బాధ్యత వహించాలని, మున్సిపల్ చైర్ పర్సన్ వార్డులోని కౌన్సిలర్లను కలుపుకొని వారికి గౌరవం ఇస్తూ ముందుకు వెళ్లాలని సిరిసిల్ల ఎమ్మెల్యే కే తారకరామారావు అన్నారు. పట్టణంలో ని సుభాష్ నగర్ కమ్యూనిటీ హాల్ ను ఆయన ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ సిరిసిల్ల పట్టణంలో వివిధ అభివృద్ధి పనుల కోసం రూ.44 కోట్ల గత ప్రభుత్వం మంజూరు చేస్తే, తమ పై ఉన్న కోపంతో ఈ ప్రభుత్వం వాటిని రద్దు చేసిందన్నారు. ఈ విషయాన్ని విమర్శించాలనే ఉద్దేశంతో చెప్పడం లేదని, ప్రజల మనసు గెలుచుకోవడానికి తాము ఇచ్చినదానికంటే ఎక్కువ ఇవ్వాలే కానీ రద్దు చేయడం ఏంటని ఆయన అన్నారు. ప్రజల చైతన్యాన్ని తక్కువ అంచనా వేయవద్దని అన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం లో ఉన్నప్పుడు సిరిసిల్లను అభివృద్ధి చేయడంతోనే సిరిసిల్ల ప్రజలు మున్సిపల్ ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీకే పట్టం కట్టారన్నారు. సిరిసిల్ల ప్రజలు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా పట్టణాన్ని మరింత విస్తరించి, అభివృద్ధి చేసి మళ్లీ ప్రజల మనసు గెలుచుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా కెసిఆర్ ప్రభుత్వంలోనే వేలాదిగా కమ్యూనిటీ హాళ్లను నిర్మించుకోవడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ కౌన్సిలర్లు దారుణం అరుణ, ఆకుల స్వప్న, కల్లూరి రేణుక, గుడ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం -కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్





పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 65 ఫిర్యాదులు. దప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన ... జిల్లా ఎస్పీ.కర్నూలు కొత్తపేటలోని ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు.కర్నూలు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 65 ఫిర్యాదులు వచ్చాయి. వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ...1) బెంగుళూరులోని డెలాయిట్ సాఫ్ట్ వేర్ కంపెనీలో ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి పామిడికి చెందిన చింతల సోమశేఖర్ రూ. 1 లక్ష తీసుకొని మోసం చేశాడని ఆదోని పట్టణంకు చెందిన నరేంద్ర కుమార్ ఫిర్యాదు చేశారు. 2) మేమిద్దరం 10 ఏళ్ళుగా దూరంగా ఉన్నాము. నా పేరు మీద గూడూరులో ఉన్న ఒక ప్రవేట్ స్కూల్ ను నా భర్త రమేష్ ఆక్రమించుకోవాలని నా యొక్క సంతకాలను ఫోర్జరీ చేశారని, నా పిల్లలను పట్టించుకోకుండా ఆస్తి, చౌక్ బౌన్స్ కేసులతో వేధింపులకు గురి చేస్తున్నారని కర్నూలు కు చెందిన రాధిక ఫిర్యాదు చేశారు. 3) నా కళ్ళు సరిగా కనబడవు. బ్యాక్ లాగ్ పోస్టుల క్రింద కల్లూరు గవర్నమెంట్ హాస్పిటల్ లో ఉద్యోగం వచ్చింది . అక్కడ సూపర్ వైజర్ గా పని చేస్తున్న రఘు బాబు ఆఫీసు ఫైల్స్ లో సంతకాలు చేయాలని చెప్పి , నా కళ్ళు సరిగా కనపడని కారణంగా నన్ను నమ్మించి శ్రీరామ్ ఫైనాన్స్ లోన్ పేపర్ల మీద ష్యూరిటి సంతకాలు చేయించుకున్నారు. రూ. 7 లక్షల లోన్ కట్టక పోవడంతో ఫైనాన్స్ ఆఫీసు నుండి నోటిసులు వస్తున్నాయని ఈ సమస్యకు కారణం అయిన సూపర్ వైజర్ రఘుబాబు, లలితమ్మ, కిరణ్ అనే వ్యక్తుల పై చర్యలు తీసుకోవాలని ఓర్వకల్లు మండలం, నన్నూరు గ్రామానికి చెందిన పబ్బతి నారాయణ ఫిర్యాదు చేశారు. 4) పలు పాఠశాలలు, కళాశాలలో విద్యాంజలి పథకం క్రింద ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి హైదరబాద్ కు చెందిన సుజాత ఠాకుర్ రూ. 40 లక్షల వరకు డబ్బులు తీసుకొని మోసం చేసిందని కర్నూలు. బి.క్యాంపుకు చెందిన అహ్మమ్మద్ ఉన్నీషా ఫిర్యాదు చేశారు. 5) కర్నూలు రాం ప్రియనగర్ లో ఉన్న నా ప్లాట్ ను ఆక్రమించుకున్న వారి పై చర్యలు తీసుకోవాలని కర్నూలు, బుధవార పేటకు చెందిన శ్రీకాంత్ ఫిర్యాదు చేశారు. 6) నా ఆరోగ్య పరిస్థితి సరిగా లేదని, నా పెద్ద కుమారుడు సరిగా పట్టించుకోకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని సి. బెళగల్ మండలం, కంపాడు గ్రామానికి చెందిన యశోదమ్మ ఫిర్యాదు చేశారు. 7) నా భర్త గుండెపోటుతో చనిపోయినాడు. నా భర్త పేరు మీద వచ్చిన ఇన్సూరెన్స్ ( జీవిత భీమా) డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్న వారి పై చర్యలు తీసుకోవాలని ఆస్పరి మండలంకు చెందిన సుగుణమ్మ ఫిర్యాదు చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, కర్నూలు డిఎస్పీ జె. బాబు ప్రసాద్, సిఐ శివ శంకర్ పాల్గొన్నారు.

## పన్ను వసూళ్లతోనే పంచాయతీ అభివృద్ధి

పోరుమామిళ్ల, మార్చి 9 (పల్లె వెలుగు)



పన్ను వసూళ్లు పెరిగితేనే గ్రామ పంచాయతీ అభివృద్ధి సాధ్యమవుతుందని బద్వేల్ డివిజనల్ అభివృద్ధి అధికారి వెంకట శేషయ్య అన్నారు. ప్రజలు చెల్లించాల్సిన పన్నులను తప్పనిసరిగా సమయానికి చెల్లించాలని ఆయన సూచించారు. సోమవారం పోరుమామిళ్లలో నిర్వహిస్తున్న ఆస్తి పన్ను ప్రత్యేక వసూళ్ల డ్రైవ్‌ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడి, పన్నులు చెల్లించాల్సిన అవసరాన్ని వివరించి వారిని చెల్లింపులకు ప్రోత్సహించారు. ఈ సందర్భంగా వెంకట శేషయ్య మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్యం, డ్రైనేజీ, తాగునీటి వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి పన్నులే ప్రధాన ఆదాయం అని తెలిపారు. పంచాయతీ సిబ్బంది జీతభత్యాలు కూడా ఈ ఆదాయంతోనే చెల్లించబడతాయని చెప్పారు.ప్రస్తుతం పోరుమామిళ్ల పంచాయతీలో సుమారు 60 శాతం పన్నులు వసూలయ్యాయని వెల్లడించారు.పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణ తేజ ఈ నెల 15వ తేదీ లోపు 100 శాతం పన్ను వసూళ్లు పూర్తి చేయాలని లక్ష్యాన్ని నిర్దేశించారని, అందుకు అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉపేంద్ర రెడ్డి, ఇన్‌చార్జ్ ఈఓ ఖాసిం పీరా తదితరులు పాల్గొన్నారు.

# పాలకుల చేతిలోనే పతనమైన 'విద్యాహక్కు'

పల్లె వెలుగు

నిర్బంధోచిత ప్రాథమిక విద్యకోసం, పిల్లల హక్కులకు 140 సంవత్సరాలుగా దేశంలో సుదీర్ఘ పోరాటం జరిగింది. 1882లో మహాత్మా జ్యోతిరావు పూలే హంటర్ కమిషన్‌కు "అందరికీ విద్య" అందించాలని వినతి పత్రం అందించిన నాటి నుండి 1911 లో గోపాలకృష్ణ గోఖలే ఇంపీరియల్ లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో 6-10 సంవత్సరాల వయస్సు గల 'బాలురకు విద్యాహక్కు కోసం' ఒక ప్రైవేట్ బిల్లును అందజేయడం వరకు అనేక ప్రయత్నాలు జరిగాయి. 1937లో వార్ధాలో జరిగిన "జాతీయ విద్యా కాన్ఫరెన్సు"లో మహాత్మా గాంధీ "నయీ తాలిం"ను అమలు చేయాలని కోరారు. 1993లో ఉన్నికృష్ణన్ కేసులో సుప్రీంకోర్టు తీర్పునిస్తూ రాజ్యాంగంలోని ఆర్టికల్ 21లోని జీవించే హక్కులో భాగంగా విద్యాహక్కు భాగమని, 14 ఏళ్ల లోపు బాల బాలికలు అందరికీ హక్కు వర్తిస్తుందని, ప్రభుత్వాల ఆర్థిక స్థితిని అనుసరించి ఉన్నత విద్య కూడా ఉచితంగా అందించాలని తీర్పునిచ్చిన నేపథ్యంలో విద్యాహక్కు చట్టం రూపకల్పనకై దశాబ్దం పాటు అనేక చర్చలు జరిగాయి. చివరకు 6-14 ఏళ్ల బాల బాలికలకు విద్యాహక్కును వర్తింపజేస్తూ రాజ్యాంగానికి 86వ సవరణ 2003లో జరిగింది. దీని తర్వాత విద్యాహక్కు చట్టం రూపకల్పనకు తపస్ మజుందార్ కమిటీ చేసిన సిఫార్సుల మేరకు చట్ట రూపకల్పన జరిగింది. 2009లో పార్లమెంట్ ఆమోదం పొంది, 2010 ఏప్రిల్ 1వ తేదీ నుంచి "విద్యా హక్కు చట్టం" అమల్లోకి వచ్చింది. ఈ చట్టం అనేక సెక్షన్లు రూపొందించి అమలు చేయాలని చెప్పింది.కానీ పాలకుల చేతిలోనే చట్టం పూర్తి నిర్వీర్యమైంది. ఆరు నుంచి పద్నాలుగేండ్ల వయసుగల ప్రతి బిడ్డకు దగ్గరలోని పాఠశాలలో ఉచిత నాణ్యమైన విద్యను పొందే హక్కు తప్పనిసరిగా ఉండాలని చట్టం చెబుతున్నది. ఇప్పుడు ప్రభుత్వ(పొరుగు) పాఠశాలలు, గ్రామీణ పాఠశాలలు పిల్లలు లేక నిరుపయోగంగా మారుతున్న పరిస్థితి ఉంది. దేశంలో 2014-15, 2023-24 మధ్య కాలంలో 89,441 ప్రభుత్వ పాఠశాలలు మూతపడ్డాయి. కొఠారి కమిషన్ నివేదిక ప్రకారం కేంద్రం ప్రతి ఏడాది బడ్జెట్‌లో పదిశాతం విద్య కోసం కేటాయించాలి.కానీ అందులో సగం కూడా లేదు. రాష్ట్రంలో గత పదేండ్లుగా విద్యాబడ్జెట్ ఏడాదికేడాది తగ్గుతూ వచ్చింది. ఇప్పుడు కొత్త ప్రభుత్వం కూడా అదే మార్గంలో పయనించి తాజా బడ్జెట్‌లో 7.31 శాతానికి కేటాయిం పులు చేసింది. ఈ చట్టం అనేక అంశాల్ని పొందు పరిచింది. ప్రభుత్వాలతో తల్లి దండ్రుల విధుల గురించి నిర్దేశించింది. అందులో పిల్లలందరికీ తప్పనిసరిగా ప్రవేశం కల్పించడం, హాజరు ప్రాథమిక విద్య పూర్తి చేయడం, పాఠశాలలను అందుబాటులో ఉంచడం చేయాలి. పాఠశాల భవనాలను, తరగతి గదులను, మరుగుదొడ్లు, తాగునీటి వసతి, మౌలిక సదుపాయాల కల్పన చట్టంలోని నిబంధనల ప్రకారం కల్పిం చడం, బోధనా సిబ్బందితోపాటు బోధనోపకరణాలు అందు బాటులో ఉండేలా చూడాలి. సకాలంలో పాఠ్యపుస్తకాలు సరఫరా చేయడం, ఉపాధ్యాయులకు శిక్షణ సౌకర్యాలు అందించాలి. ఆరేండ్లవరకు పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్యను అందించాలని చెబుతున్నా మన రాష్ట్రంలో అమలు చేయలేదు. అలాగే రాష్ట్రాల్లో ప్రీప్రైమరీ లేదా ప్రైమరీ లేదా సెకండరీ విద్య కోసం ప్రామాణికమైన ప్రభుత్వ ఉపా ధ్యాయ విద్యాసంస్థలు ఇంకా ఏర్పాటు చేయలేదు. ఈ పరిస్థి తుల్లో నాణ్యమైన పూర్వ ప్రాథమిక విద్య అందే అవకాశం లేదు. రాష్ట్రంలో ప్రతి జిల్లాలో అంగన్వాడీ కేంద్రాలున్నా ప్రభుత్వ పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులను నిర్వహించాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది. నాణ్యమైన పూర్వ ప్రాథమిక విద్యా బోధన శిక్షణ లేని ఉపాధ్యాయులతో సాధ్యం కాదు. పైగా తగిన సంసిద్ధత లేకుండా ప్రణాళిక లేకుండా పూర్వ ప్రాథమిక విద్యా తరగతులు తల్లిదండ్రులకు ఆకర్షణీయంగా ఉండవు. ఆచరణలో ప్రభుత్వ విఫల ప్రయోగంలో మరొకటి చేరుతుంది తప్ప వేరేకాదు. చట్టంలోని సెక్షన్ 12 ప్రకారం ప్రైవేట్ పాఠశాలల్లో 25శాతం సీట్లు సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల(ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్) పిల్లల కోసం రిజర్వ్ చేయాలి. వారి విద్యా ఖర్చులను ప్రభుత్వం భరిస్తుంది. ఇది సమాన విద్యావకాశాలను ప్రోత్సహిస్తుంది. ఆచరణలో ఆ రిజర్వేషన్ అమలు కాలేదు. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ చేయలేదు. సెక్షన్ 13 "క్యాపిటేషన్ ఫీజు లేదు" అని చెబు తోంది.బడిలో ప్రవేశానికి ఎంపిక విధానాన్ని నిషేధించింది. అయినప్పటికీ పిల్లల అడ్మిషన్ కోసం లక్షల రూపాయలు విరాళంగా డిమాండ్ చేసే ప్రైవేట్ పాఠశాలలు, ప్రవేశ పరీక్షలు నిర్వహించే పాఠశాలలపై చర్యలేవు. చట్టాన్ని అమలు చేయని ప్రైవేట్ పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలని, జరిమానా విధించాలని చట్టంలో ఉన్నప్పటికీ ఆ ఊసే లేదు. అలాగే పాఠశాలల యాజమాన్య కమిటీల ఏర్పాటు, దాని విధుల గురించి ఉన్నా అవి అన్ని పాఠశాలల్లో పని చేయడం లేదు. రాష్ట్రంలో కొత్తగా అమ్మ ఆదర్శ కమిటీలు ఉనికిలోకి వచ్చినప్పటికీ నిధులు లేక వాటి పనితీరు నామమాత్రంగా మారింది. పాఠశాలల వార్షిక తనిఖీలో ధృవీకరించబడినట్లుగా ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులకు ఆ అర్హతలు ఉన్నాయా, లేవా? పరిశీలించి చర్యలు తీసుకున్నది లేదు. ఇక ఉపాధ్యా యుల విధుల గురించి మాట్లాడుకుంటే, వారు సక్రమమైన పనితీరు కనబరుస్తున్నారా అంటే జవాబుదారితనంతో కూడిన పర్యవేక్షణ లేదు. అందుకే ఫౌండేషన్, అక్షరాస్యత, సంఖ్యాశాస్త్రంతో సహా అచీవ్‌మెంట్ సర్వేలో తెలుగు రాష్ట్రాలు అట్ట డుగునా ఉన్నాయి. తగినంత మంది ఉపాధ్యా యులను పాఠశాలలో నియమించాలి. చట్టంలో ఆదేశిం చినట్లు ప్రతి ఏడాది లేదా కనీసం రెండేండ్లకు ఒకసారి డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ నియామకాలు ఉండటం లేదు. పదవీ విరమణ, ఇతర కారణాలతో ఖాళీ అయిన ఉపాధ్యా యుల పోస్టుల భర్తీకి నిర్దిష్ట మైన చర్యల్లేవు. ప్రాథమిక విద్యకు పాఠ్యప్రణాళికను, బోధనా పద్ధతులను, మూల్యా ంకన విధానాన్ని అకడమిక్ అథారిటీ అయిన ఎస్సీఈఆర్టీ రూపొందించాలి. ఎస్సీఈఆర్టీలో అధ్యాపక పోస్టుల ఖాళీలతో ఆ విధులను అది నిర్వహించడం లేదు. ఈ అంశాలను అమలు చేయడంలో బాలల హక్కుల సం రక్షణకు జాతీయ, రాష్ట్ర కమి షన్లకు అదనపు విధు లను, అధి కారాలను కల్పించింది. అయితే ఈకాలంలో జాతీయ, రాష్ట్ర కమిషన్లు చట్టాల ఉల్లంఘనపై తన అధికారాలను విని యోగించలేదనేది క్షేత్రస్థాయిలోని వాస్తవం. అంటే విద్యాహక్కు చట్టం కేవలం దిష్టిబొమ్మగానే మిగిలి పోయింది. పైగా తప్పులు చేసిన అధికారులపై ప్రాసిక్యూషన్ చేపట్టడానికి పైఅధికారి నుండి అనుమతి పొందాలని ఉన్నప్పటికీ ఇది అధికారులపై చర్యలు తీసుకోకుండా ఇచ్చే రక్షణ. అందుకే చట్టం అమలు ఉత్తదైంది. "విద్యాహక్కు చట్టం -2009"పేరు ఉచ్చరించడానికే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఇష్టపడటం లేదు.విద్యాహక్కు చట్టం చదువుకునే విద్యార్థులకు" నాన్-డిటెన్షన్"విధానం అమ లు జరపాలని, సెక్షన్ ఆరు ప్రకారం విద్యార్థులు తమ వయస్సు ఆధారిత తరగతిలో ఉండాలని చట్టం స్పష్టంగా నిర్దేశిస్తుండగా, కేంద్ర ప్రభుత్వం ఆసర్ నివేదిక సాకుగా చూపి, గీతాబుక్కల్ కమిటీ చేసిన ఓ చిన్న వెసులుబాటును ఆసరాగా 5, 8 తరగతులకు "డిటెన్షన్"విధానం చట్టాన్ని అమలు చేయని ప్రైవేట్ పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలని, జరిమానా విధించాలని చట్టంలో ఉన్నప్పటికీ ఆ ఊసే లేదు. అలాగే పాఠశాలల యాజమాన్య కమిటీల ఏర్పాటు, దాని విధుల గురించి ఉన్నా అవి అన్ని పాఠశాలల్లో




పని చేయడం లేదు. రాష్ట్రంలో కొత్తగా అమ్మ ఆదర్శ కమిటీలు ఉనికిలోకి వచ్చినప్పటికీ నిధులు లేక వాటి పనితీరు నామమాత్రంగా మారింది. పాఠశాలల వార్షిక తనిఖీలో ధృవీకరించబడినట్లుగా ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులకు ఆ అర్హతలు ఉన్నాయా, లేవా? పరిశీలించి చర్యలు తీసుకున్నది లేదు. ఇక ఉపాధ్యా యుల విధుల గురించి మాట్లాడుకుంటే, వారు సక్రమమైన పనితీరు కనబరుస్తున్నారా అంటే జవాబుదారితనంతో కూడిన పర్యవేక్షణ లేదు. అందుకే ఫౌండేషన్, అక్షరాస్యత, సంఖ్యాశాస్త్రంతో సహా అచీవ్‌మెంట్ సర్వేలో తెలుగు రాష్ట్రాలు అట్ట డుగునా ఉన్నాయి. తగినంత మంది ఉపాధ్యా యులను పాఠశాలలో నియమించాలి. చట్టంలో ఆదేశిం చినట్లు ప్రతి ఏడాది లేదా కనీసం రెండేండ్లకు ఒకసారి డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ నియామకాలు ఉండటం లేదు. పదవీ విరమణ, ఇతర కారణాలతో ఖాళీ అయిన ఉపాధ్యా యుల పోస్టుల భర్తీకి నిర్దిష్ట మైన చర్యల్లేవు. ప్రాథమిక విద్యకు పాఠ్యప్రణాళికను, బోధనా పద్ధతులను, మూల్యా ంకన విధానాన్ని అకడమిక్ అథారిటీ అయిన ఎస్సీఈఆర్టీ రూపొందించాలి. ఎస్సీఈఆర్టీలో అధ్యాపక పోస్టుల ఖాళీలతో ఆ విధులను అది నిర్వహించడం లేదు. ఈ అంశాలను అమలు చేయడంలో బాలల హక్కుల సం రక్షణకు జాతీయ, రాష్ట్ర కమి షన్లకు అదనపు విధు లను, అధి కారాలను కల్పించింది. అయితే ఈకాలంలో జాతీయ, రాష్ట్ర కమిషన్లు చట్టాల ఉల్లంఘనపై తన అధికారాలను విని యోగించలేదనేది క్షేత్రస్థాయిలోని వాస్తవం. అంటే విద్యాహక్కు చట్టం కేవలం దిష్టిబొమ్మగానే మిగిలి పోయింది. పైగా తప్పులు చేసిన అధికారులపై ప్రాసిక్యూషన్ చేపట్టడానికి పైఅధికారి నుండి అనుమతి పొందాలని ఉన్నప్పటికీ ఇది అధికారులపై చర్యలు తీసుకోకుండా ఇచ్చే రక్షణ. అందుకే చట్టం అమలు ఉత్తదైంది. "విద్యాహక్కు చట్టం -2009"పేరు ఉచ్చరించడానికే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఇష్టపడటం లేదు.విద్యాహక్కు చట్టం చదువుకునే విద్యార్థులకు" నాన్-డిటెన్షన్"విధానం అమ లు జరపాలని, సెక్షన్ ఆరు ప్రకారం విద్యార్థులు తమ వయస్సు ఆధారిత తరగతిలో అమలు జరపాలని విద్యాహక్కు చట్టాన్ని సవరించింది. డిటెన్షన్ అమలైతే విద్యార్థుల్లో డ్రా పౌట్లు పెరిగి, అందరికీ విద్య ప్రశ్నా ర్థకంగా మారుతోంది. మన పాల కులు అంతర్జాతీయ ఫోరమ్‌ల పై ప్రాథమిక స్థాయి నుండి 12 వ తరగతి వరకు ఉచిత, నాణ్యమైన/ గుణాత్మక విద్య పిల్లలకందిస్తామని ఒప్పుకుంటారు. ఈ నేపథ్యంలో సమాన విద్యావ్యవస్థ అనగా సమాజంలోని సభ్యు లందరికీ సమానంగా, నాణ్యమైన విద్య లేదా సమాన నాణ్యత గల విద్య అని అర్థం. ఈ సమాజంలోని ప్రతి బాలుడికి, బాలికకు స్వేచ్ఛ, సమాన త్వాలతో కూడిన విద్యా అవకాశాలను కచ్చి తంగా అంది వ్వడమే ఈ సమాన విద్యాభావన. ఇది ఒక రకంగా పద్నాలు గేండ్ల వరకు బాలబాలికలకు నిర్బంధంగా విద్య నందివ్వడం అవు తుంది. అనేక పోరాటాల ఫలితంగా రూ పొందించిన విద్యా హక్కు చట్టాన్ని అమలు చేసే క్రమంలో మన ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం చెందాయి.ప్రభుత్వాలు తాము చేసిన చట్టాన్ని తామే ఉల్లంఘిస్తున్న పరిస్థితుల్లో బాల బాలికలకు సమాన విద్య అందించే కృషిలో పౌర సమాజం, మేధావి వర్గం బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

# లక్షల విలువైన నల్లా పైపులు గల్లంతు

పల్లె వెలుగు

గ్రామాలలో తాగునీటి కోసం గత ప్రభుత్వంలో ఇంటింటికి మిషన్ భగీరథ వాటర్ సరఫరా కోసం అన్ని కొన్ని గ్రామాలలో నల్ల టాపులను ఏర్పాటు చేసింది. నిల్వ ఉన్న లక్షలు విలువచేసే నల్ల పైపులు ప్రస్తుతం గల్లంతయ్యాయి. అధికారులు సంవత్సరాల కొద్ది వారి పర్యవేక్షణ లేక పోవడంతో దొంగలు యధేచ్ఛగా దొంగిలించారు. మూడు రోజుల తర్వాత అధికారులు కళ్ళు తెరిచారు. గతంలో ఓ సామెత మాదిరిగా అధికారులు లేటుగా కళ్ళు తెరిచారు. ఇల్లంద గ్రామంలో 2,689 నల్ల కనెక్షన్ పైపులు, సుమారు రూ. 2 లక్షల పై చిలుకు విలువైన నల్ల



టాపులు గల్లంతయ్యాయి. ఫిబ్రవరి 9వ తేదీ స్థానిక పోలీస్ స్టేషన్ లో మిషన్ భగీరథ అధికారి ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని పోలీసులు




కొంతమందిని విచారిస్తున్నారు. నేటికీ పూర్తి వివరాలు మాత్రం రాకపోవడంతో నల్ల పైపుల దొంగలు ఎవరని వర్ధన్నపేట మండలంలో చర్చనీయాంశంగా మారింది.

# బీజేపీ ఉచ్చులో తెలుగు రాష్ట్రాల ప్రాంతీయ పార్టీలు

**పల్లె వెలుగు**

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణం పున:ప్రారంభోత్సవం ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా జరిగింది. ఈ విధంగా ఒకే చోట ఒకే ప్రధాని రెండుసార్లు ప్రారంభించడం ఎక్కడా జరిగి ఉండదు. దేశంలోనూ రాష్ట్రంలోనూ నెలకొన్న అసాధారణ రాజకీయ పరిస్థితులు, రాజకీయ పార్టీల అవకాశవాద పోకడలకు అద్దం పట్టే సందర్భమిది. 2015 అక్టోబర్‌లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఇదే కూటమి అధికారంలో ఉన్నప్పుడే అమరావతికి శంకుస్థాపన జరిగింది. జనసేన అధిపతి పవన్ కళ్యాణ్ ఎన్నికల్లో పోటీ చేయకపోవడం మినహా మిగిలిన వాతావరణం అచ్చం అదే. అందరూ వాళ్లే అయినప్పుడు పదేళ్ళ ఆలస్యంగా మళ్లీ ప్రారంభించుకోవాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందని ప్రశ్న అనివార్యం. అప్పుడు కూడా ఇదే నాయకులు, ఇవే మాటలు చెప్పడం విన్న ప్రజలకు ఈ సందేహం రావడం సమర్థనీయమే. 2015–19 మధ్య కాలమంతా చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు ఆ దశలో సింగపూర్ భాగస్వామ్యం గురించి గొప్ప ప్రచారం కూడా జరిగినప్పటికీ రాజధాని ముందుకు కదల్లేదు. ఎందుకు ?శాసనసభ చర్చలో ఈ రాజధానికి మద్దతు ప్రకటించి, అధికారంలోకి వస్తే తాము దాన్ని నిలిపివేస్తామన్న ప్రచారంలో నిజం లేదని భరోసా ఇచ్చిన వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి హయాంలో అది ఎందుకు నిలిచి పోయింది? అప్పుడు ఇప్పుడు మధ్య జగన్ హయాంలోనూ రాష్ట్ర పాలకులతో రాజకీయ సాన్నిహిత్యం నడిపిన వెంట తిప్పుకున్న ప్రధాని మోడీకీ ప్రతిష్ట సంబంధం లేదా? జగన్ దాన్ని నిలిపివేసినప్పుడు అధికారికంగా గాని రాజకీయంగా గాని జోక్యం చేసుకున్నది లేదు. రాజధాని పూర్తిగా రాష్ట్ర శాసనసభ నిర్ణయమని ఉన్నత న్యాయస్థానాల్లో అఫిడవిట్‌లు కూడా దాఖలు చేశారు. కేంద్ర ఆధ్వర్యంలోని నలభై సంస్థలకు విలువైన భూములు కేటాయించినప్పటికీ ఏ నిర్మాణాలు చేసింది లేదు. ఇన్ని అనుభవాలున్నాయి కనుక పునః ప్రారంభోత్సవం ఎంత ఆర్భాటంగా జరిపినా ఆచరణలో ఏం జరుగుతుందన్న ప్రశ్న తప్పనిసరి. అప్పుడు మట్టి.. ఇప్పుడు మాటలే! గతం ఏమైనప్పటికీ అమరావతిలో కదలిక రావడాన్ని స్వాగతించవచ్చు. కానీ చరిత్ర పునరావృత మవుతుందన్నట్లు నరేంద్ర మోడీ ప్రసంగం సాగింది. 2017లో వచ్చినప్పుడు ఎలాంటి ఆర్థిక సహాయం కాని ప్రకటించింది లేదు. ప్రత్యేక హోదాకు విభజన చట్టంతో పాటు అవకాశం కల్పించిన చంద్రబాబు అడిగింది, మోడీ ఇచ్చింది శూన్యం. రూ.42 వేల కోట్ల మేరకు ఆర్థిక సహాయం కావాలని అప్పట్లో ప్రభుత్వం అడిగితే కేంద్రం రూ.1500 కోట్లు మాత్రమే సచివాలయం, శాసనసభ, రాజ్ భవన్ వంటి వాటికోసం కేంద్రం సహాయం చేసిందన్నారు. అవీ తాత్కాలిక నిర్మాణాలు గానే ఉండిపోయాయి. ఉత్సాహం కోసం నాడు చంద్రబాబు గ్రామ గ్రామాల నుంచి మట్టి తెప్పిస్తూ, నేను సైతం అన్నట్టుగా మోడీ ఢిల్లీ నుంచి మట్టి, నీళ్లు తీసుకువచ్చి హాస్యాస్పద సన్నివేశం సృష్టించారు. ఎందుకంటే ఈసారైనా నిర్దిష్టమైన ప్రకటనలు గాని నిధుల మంజూరు కానీ లేవు. ప్రపంచ బ్యాంకు, హడ్కోల నుంచి 50 వేల కోట్ల అప్పు మాత్రం ఇప్పిస్తున్నారు. నక్షత్రకుడిలా వాళ్లు మోడీ కన్నా ముందుగానే అమరావతి సందర్శించి ఆదేశాలు జారీచేసి వెళ్లారు. కనీసం కేంద్ర ప్రభుత్వ సంస్థలను వేగంగా పూర్తి చేస్తామన్న హామీ కూడా మోడీ నుంచి వచ్చింది లేదు. కనెక్టివిటీ రాకపోకల సంబంధాల పెరుగుదల గురించే ఆయన ఎక్కువగా మాట్లాడారు. చంద్రబాబు సాంకేతిక విజన్ గురించి గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉండగానే తాను అధ్యయనం చేశానని మోడీ ప్రశంసలు కురిపించడం బాగానే ఉంది. కానీ 2018లో వీరిద్దరూ విడిపోయి ఎంతగా ఆరో పణలు చేసుకున్నారో ఎలా మర్చిపోతాం? మోడీ నాయకత్వం ఉన్నందువల్లే భారతదేశం ప్రపంచశక్తిగా ఆవిర్భవిం చిందని చంద్రబాబు పొగిడితే బాబు దార్శనికత వల్లే అమరావతి పునఃప్రారంభమవుతోందని మోడీ కొనియాడారు. కేంద్ర వైఖరిలో మార్పును సూచించే ప్రకటనలు, నిధుల విడుదల లేకుండా కేంద్ర సంస్థలపై నిర్మాణం చేపట్టకుండా మోడీ వచ్చారని మురిసి పోవడంలో ఔచిత్యం ఉందా? భుజం కాయటం అండగా నిలబడటం లాంటి మాటలు రాజధాని పూర్తిచేస్తాయా? జగన్ ప్రభుత్వం అమరావతిని ఉన్న ఫలానా నిలిపివేసినప్పుడు కూడా మోడీ ఆయనతో ఉన్నారు అమరావతి ఉద్యమం పట్ల బీజేపీ వైఖరి ఏమిటన్నది కూడా చాలాకాలం పాటు అయోమయంగానే ఉండింది చివరకు రైతులు తిరుపతి యాత్ర చేసిన సమయంలోనే బీజేపీ బహిరంగంగా మద్దతు తెలిపింది. ఏది ఏమైనా రాజధాని నిర్మాణం భారం ఏపీ ప్రభుత్వమే మోయాల న్నది మోడీ వైఖరిగా స్పష్టమవుతుంది. ప్రపంచ బ్యాంకు అప్పు కేంద్రమే చెల్లిస్తుందని ఏపీ బీజేపీ నాయకులు చెప్పే మాటలకు ఆధారంగా




అధికార పత్రం ఏమైనా ఉందా? మధ్యలో దాన్ని నిలిపివేసిన జగన్ పైన కూడా ఆయన ఏమి పెదవి మెదపలేదు. చంద్రబాబు రాకతో అమరావతికి దుష్టగ్రహాలు తొలగిపోయాయని మోడీ చేసిన వ్యాఖ్య జగన్‌ను ఉద్దేశించిందేనని అనుకూల మీడియా చేస్తున్న ప్రచారం ఆధార రహితం. సందేహాల మధ్య 'నమో' భజన.. బాబు, పవన్, లోకేష్‌ల విషయానికి వస్తే అమరావతి నమో భజనతో మార్మోగింది. నమో మిసిలి అని కూడా లోకేష్ అభివర్ణించారు. కాశ్మీర్‌లో ఉగ్రవాద మారణకాండ నేపథ్యంలో పాకిస్థాన్‌తో ఏర్పడిన ఉద్రిక్తతలను ప్రస్తావిస్తూ మోడీని మహాశక్తిగా అలౌకిక భాషలో కీర్తించటం హాస్యాస్పదం. అన్ని పార్టీలు ఉగ్రవాదంపై పోరాటానికి మద్దతునిచ్చిన మాట నిజమే. వ్యక్తిగతంగా మోడీ ఏదో ఒంటరిగా పోరాడుతున్నట్లు చెప్పడం అశేష ప్రజానీకాన్ని తక్కువ చేయటం లాంటిదే. ఈ ముగ్గురి ప్రసంగాల్లోనూ జగన్ నిర్వాకాన్ని తీవ్రంగానే అభిశంసించారు. కానీ ఆయనకు మోడీ ఆశీర్వాదాలు అందించాలనే అంశాన్ని దాటేశారు. రాజధాని నిలిచిపోయిన సమయంలో పోరాడిన రైతులను ముఖ్యంగా మహిళలను ప్రశంసించటం బాగుంది. కానీ 9 14 సిఆర్‌డిఏ ఒప్పందంలోని అనేక అంశాలను ఇంకా అమలు చేయలేకపోయిన పరిస్థితిని మాత్రం చెప్పలేదు. విమానాశ్రయం కోసం మరో 45 వేల ఎకరాలు సేకరించటం, సమీకరించటం గురించి మాట్లాడలేదు. రైతాంగంలో ఇప్పటికే అసంతృప్తి వ్యక్తమవటం ఇందుకు కారణం కావచ్చు. పదేళ్ల తర్వాత పునః ప్రారంభం చేసుకుంటున్న అమరావతినిపై సర్వ శక్తి యుక్తులు పెట్టే బదులు మరేదో నిర్మించాలని భూమి సేకరించటం అంతు పట్టని విషయం. గన్నవరం విమానాశ్రయం కోసం సేకరించిన భూములకే ఇంకా పరిష్కారం దొరకలేదు. అమరావతి వేగంగా అభివృద్ధి చెందాలని కోరుకోవడం ఒకటైతే అది విశ్వనగరంగా దేశ అభివృద్ధికి కేంద్రంగా మారిపోతుందని చెప్పడం ఎలా కుదురుతుంది. కొద్దిరోజుల కిందట మంత్రి నారాయణ మాట్లాడుతూ విజయవాడ గుంటూరుతో కలిపి అమరావతిని మెగాసిటీగా తీర్చిదిద్దుతామన్నారు.అదే విధానమైతే చాలా సమస్యలే వచ్చి ఉండేవే కావు. ఇప్పుడు కూడా ఒకే చోట మొత్తం కేంద్రీకరిస్తే ప్రజలు ఆమోదించరు. అది గ్రహించబట్టే చంద్రబాబు సమగ్రాభివృద్ధికి చర్యలు తీసుకుంటామని లేట్‌గా ట్వీట్ చేశారు. మారని వైసీపీ అదేపాట.. ఇదే సమయంలో వైయస్సార్ పార్టీ నాయకులు పున:ప్రారంభంపై చేసే విమర్శలో ఔచిత్యం లేదు. దాన్ని పూర్తిగా పక్కకు నెట్టి మూడు రాజధానుల ముచ్చటతో కాలం గడిపి ఇప్పుడు దీనిపైన దాడి చేయటాన్ని ప్రజలు హర్షించరు. రాజధానికి లక్ష కోట్లు ఎలా వస్తాయని సవాళ్లు విసరవచ్చు. కానీ భూ సమీకరణతో సహా జరిగిన ప్రక్రియ వాస్తవికంగా ముగించాలి కదా? రాజధాని కట్టేబదులు మహానగరం అంటూ చంద్రబాబు పక్కదోవ పట్టించారని వారు అంటున్నారు. మరి తాము రాజధాని వరకే పరిమితమై కట్టి ఉండాలి కదా? దాదాపు పూర్తయిన భవనాలను కూడా పాడు పెట్టడం, మొత్తం అడవిలా అల్లుకుపోతుంటే ఉపేక్షించడం ఎంత బాధ్యతరాహిత్యం? తమకు నలభై శాతం మంది ఓట్లేశారు కనుక వారంతా అమరావతికి వ్యతిరేకమేనని కొంతమంది వైసీపీ వర్గాలు చెప్పుకోడం ఆశ్చర్యం కలిగిస్తుంది. కర్నూల్‌లో హైకోర్టు ఏర్పాటుకు అన్ని పార్టీలు అంగీకారం తెలిపినప్పటికీ ఆ దిశలోనైనా వైసీపీ ప్రభుత్వం చేసింది ఏంటి ?విశాఖలో పాలన రాజధాని అంటూ రిషికొండపై వేల కోట్లు ఖర్చు చేయడం తప్ప నిజంగా జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు ఏమిటి? ప్రజా రాజధానిగా అమరావతి అనే పల్లవిని మళ్లీ వినిపిస్తున్నది గానీ పెట్టుబడిపెట్టే ప్రపంచ బ్యాంకు అందుకు ఒప్పుకోవటం జరిగే పనేనా? ఇప్పటికే రాజధానిలో టోల్స్‌తో సహా పెట్టిన ఖర్చు రాబట్టడం ఎలాగనే చర్చ బ్యాంకు లేవనెత్తుతున్నది. ఆ అప్పులతో రాజధాని కట్టడం అంటే అడుగడుగునా ఆంక్షలు షరతులకు తలవంచడమే. ఏమైనా రాజధాని ప్రక్రియను వేగంగా, ప్రజోపయోగకరంగా పూర్తి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం పైనే ఉంది. మూడేళ్లలో పనులు పూర్తవుతాయి అంటే, అర్థం అప్పటికి ఈ ప్రభుత్వం చివరి ఏడాది పాలనలో ఉంటుంది. కానీ 9 14 సిఆర్‌డిఏ ఒప్పందంలోని అనేక అంశాలను ఇంకా అమలు చేయలేకపోయిన

పరిస్థితిని మాత్రం చెప్పలేదు. విమానాశ్రయం కోసం మరో 45 వేల ఎకరాలు సేకరించటం, సమీకరించటం గురించి మాట్లాడలేదు. రైతాంగంలో ఇప్పటికే అసంతృప్తి వ్యక్తమవటం ఇందుకు కారణం కావచ్చు. పదేళ్ల తర్వాత పునః ప్రారంభం చేసుకుంటున్న అమరావతినిపై సర్వ శక్తి యుక్తులు పెట్టే బదులు మరేదో నిర్మించాలని భూమి సేకరించటం అంతు పట్టని విషయం. గన్నవరం విమానాశ్రయం కోసం సేకరించిన భూములకే ఇంకా పరిష్కారం దొరకలేదు. అమరావతి వేగంగా అభివృద్ధి చెందాలని కోరుకోవడం ఒకటైతే అది విశ్వనగరంగా దేశ అభివృద్ధికి కేంద్రంగా మారిపోతుందని చెప్పడం ఎలా కుదురుతుంది. కొద్దిరోజుల కిందట మంత్రి నారాయణ మాట్లాడుతూ విజయవాడ గుంటూరుతో కలిపి అమరావతిని మెగాసిటీగా తీర్చిదిద్దుతామన్నారు.అదే విధానమైతే చాలా సమస్యలే వచ్చి ఉండేవే కావు. ఇప్పుడు కూడా ఒకే చోట మొత్తం కేంద్రీకరిస్తే ప్రజలు ఆమోదించరు. అది గ్రహించబట్టే చంద్రబాబు సమగ్రాభివృద్ధికి చర్యలు తీసుకుంటామని లేట్‌గా ట్వీట్ చేశారు. మారని వైసీపీ అదేపాట.. ఇదే సమయంలో వైయస్సార్ పార్టీ నాయకులు పున:ప్రారంభంపై చేసే విమర్శలో ఔచిత్యం లేదు. దాన్ని పూర్తిగా పక్కకు నెట్టి మూడు రాజధానుల ముచ్చటతో కాలం గడిపి ఇప్పుడు దీనిపైన దాడి చేయటాన్ని ప్రజలు హర్షించరు. రాజధానికి లక్ష కోట్లు ఎలా వస్తాయని సవాళ్లు విసరవచ్చు. కానీ భూ సమీకరణతో సహా జరిగిన ప్రక్రియ వాస్తవికంగా ముగించాలి కదా? రాజధాని కట్టేబదులు మహానగరం అంటూ చంద్రబాబు పక్కదోవ పట్టించారని వారు అంటున్నారు. మరి తాము రాజధాని వరకే పరిమితమై కట్టి ఉండాలి కదా? దాదాపు పూర్తయిన భవనాలను కూడా పాడు పెట్టడం, మొత్తం అడవిలా అల్లుకుపోతుంటే ఉపేక్షించడం ఎంత బాధ్యతరాహిత్యం? తమకు నలభై శాతం మంది ఓట్లేశారు కనుక వారంతా అమరావతికి వ్యతిరేకమేనని కొంతమంది వైసీపీ వర్గాలు చెప్పుకోడం ఆశ్చర్యం కలిగిస్తుంది. కర్నూల్‌లో హైకోర్టు ఏర్పాటుకు అన్ని పార్టీలు అంగీకారం తెలిపినప్పటికీ ఆ దిశలోనైనా వైసీపీ ప్రభుత్వం చేసింది ఏంటి ?విశాఖలో పాలన రాజధాని అంటూ రిషికొండపై వేల కోట్లు ఖర్చు చేయడం తప్ప నిజంగా జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు ఏమిటి? ప్రజా రాజధానిగా అమరావతి అనే పల్లవిని మళ్లీ వినిపిస్తున్నది గానీ పెట్టుబడిపెట్టే ప్రపంచ బ్యాంకు అందుకు ఒప్పుకోవటం జరిగే పనేనా? ఇప్పటికే రాజధానిలో టోల్స్‌తో సహా పెట్టిన ఖర్చు రాబట్టడం ఎలాగనే చర్చ బ్యాంకు లేవనెత్తుతున్నది. ఆ అప్పులతో రాజధాని కట్టడం అంటే అడుగడుగునా ఆంక్షలు షరతులకు తలవంచడమే. ఏమైనా రాజధాని ప్రక్రియను వేగంగా, ప్రజోపయోగకరంగా పూర్తి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం పైనే ఉంది. మూడేళ్లలో పనులు పూర్తవుతాయి అంటే, అర్థం అప్పటికి ఈ ప్రభుత్వం చివరి ఏడాది పాలనలో ఉంటుంది. జమిలి ఎన్నికలు వంటి మాటలు వింటున్న దృష్ట్యా ఈలోగా ఏం జరుగుతుందో చూడాల్సిందే. ఉచ్చులోనే ప్రాంతీయ పార్టీలు రాజధాని విషయంలో ఏపీ రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్రంగా విరుచుకు పడే వైసీపీ కేంద్రాన్ని మాత్రం పల్లెత్తు మాట అనదు. వైసీపీ విషయంలో బీజేపీ ఇంకా పాత సంబంధాలు తెంచుకోలేదనే సమాచారం ఒకటైతే వీరు కూడా దాన్ని కాపాడుకోవాలని చూస్తున్నారని ఆ వర్గాల కథనం. ఈ సమయంలో తెలంగాణ రాజకీయాలు చూస్తే రజతోత్సవం పేరిట భారీగా సభ జరిపిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కూడా తన సుదీర్ఘ ప్రసంగంలో ఒక్క వాక్యం మినహా బీజేపీని, కేంద్రాన్ని విమర్శించింది లేదు. తెలంగాణకు కాంగ్రెస్ విలన్ అని, ఏకైక విలనని పదేపదే చెప్పడం ద్వారా ఆయన బీజేపీకి సంతోషం కలిగించారు. వచ్చేసారి తామే ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని బీజేపీ అదే పనిగా ప్రచారం చేసుకుంటున్నా బీఆర్ఎస్‌కు బీజేపీతో పోరాడటం ప్రధానాంశంగా లేదని కేసీఆర్ తేల్చేశారు. పవన్‌కళ్యాణ్ వంటి వారు ఎంతగా బీజేపీని మోస్తున్న ప్పటికీ తెలంగాణలో తాము ఒంటరిగానే పోటీ చేస్తామని ఆ పార్టి నేతలు ప్రకటించేసారు. అయినా ఏపీలో మాత్రం వారు పూర్తిగా బీజేపీని సంతోషపెట్టే దిశలోనే పనిచేస్తున్నారు. విజయసాయిరెడ్డి రాజీనామాతో ఖాళీ అయిన రాజ్యసభ స్థానాన్ని కూడా ఇటీవల తెలుగుదేశం బీజేపీకే కేటాయించింది. కాశ్మీర్ ఉగ్రవాద హత్యాకాండ సాకుగా చూపి మతాల మధ్య స్పర్థ పెంచటం మంచిది కాదని సరైన మాట చెప్పినందుకు తెలుగుదేశం అధికార ప్రతినిధి గాయత్రిని బీజేపీ? సస్పెండ్ చేయించింది. ఈ విధంగా తెలుగు రాష్ట్రాల్లో నాలుగు ప్రాంతీయ పార్టీలు బీజేపీ ఉచ్చులో పడిపోవటం ఆమోదించలేని విషయం.

# వంటగ్యాస్ ధరల పెంపును వెంటనే ఉపసంహరించుకోవాలి



**పల్లె వెలుగు**

గృహ వినియోగ వంట గ్యాస్ ధరల పెంపును కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు ఎస్.వీరయ్య డిమాండ్ చేశారు. సోమవారం చౌటుప్పల్ పట్టణం కందాల రంగారెడ్డి స్మారక భవనంలో జరిగిన సీపీఐ(ఎం) చౌటుప్పల్ మున్సిపల్ కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. వంట గ్యాస్ సిలిండర్‌పై రూ.60 పెంపు చేయడం సామాన్య ప్రజలపై గుదిబండలా మారిందని ఆయన విమర్శించారు. వాణిజ్య గ్యాస్ సిలిండర్లపై రూ.115 పెంపు కూడా చివరికి వినియోగదారులపైనే భారం పడుతుందని పేర్కొన్నారు. ఇప్పటికే నిత్యావసరాల ధరలు పెరిగి మధ్యతరగతి, శ్రామిక వర్గాలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో గ్యాస్ ధరల పెంపు మరింత భారాన్ని మోపుతోందని అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా మళ్లిస్తూ పేద ప్రజలపై అదనపు భారాలు మోపుతోందని విమర్శించారు. గ్యాస్ సిలిండర్లపై పన్నుల ద్వారా వచ్చే ఆదాయాన్ని వదులుకోవడానికి ప్రభుత్వం నిరాకరించడం ప్రజా వ్యతిరేక విధానాలకు నిదర్శనమని అన్నారు. పశ్చిమాసియా యుద్ధ వివాదాన్ని కారణంగా చూపుతూ ధరలు పెంచడం తమ తప్పులను కప్పిపుచ్చుకునే ప్రయత్నమని విమర్శించారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ మాట్లాడుతూ.. ఇంధన ధరల పెంపు కారణంగా ద్రవ్యోల్బణం పెరిగి సామాన్య ప్రజల జీవన వ్యయం మరింత పెరుగుతుందని అన్నారు. గ్యాస్ ధరల పెంపును సీపీఐ(ఎం) తీవ్రంగా ఖండిస్తుందని, ప్రభుత్వం వెంటనే ఈ పెంపును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) చౌటుప్పల్ మున్సిపల్ కమిటీ కార్యదర్శి గోశిక కరుణాకర్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా,అవ్వారీ రామేశ్వరి నాయకులు బండారు నరసింహ, బత్తుల దాసు, ఆకుల ధర్మయ్య, తూర్పునూరి మల్లేశం, ఎండి రేష్మ, భావండ్లపల్లి స్వామి, కందగట్ల ఆనంద్, చిక్కూరు ఈదయ్య, గుణముని ఐలయ్య, మోగుదాల రాములు, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

# దర్గా అభివృద్ధికి చేయూతనిచ్చిన యువ నాయకులు

**తిక్క స్వామి తాత దర్గాకు సొంత నిధులతో రంగులు వేయిస్తానని హామీ. కమిటీ సభ్యులతో పాటు దర్గాను సందర్శించిన యువ నాయకులు సిద్ధార్థ నాయుడు.**







**ఆదోని (పల్లె వెలుగు):**

ఈరోజు తిక్క స్వామి తాత దర్గా కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు టిడిపి యువ నాయకులు కొంకా సిద్ధార్థ నాయుడు పాల్గొన్నారు. మూడు రోజుల క్రితం దర్గా కమిటీ సభ్యులు టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు కలిసి దర్గాలో జరుగుతున్న పనుల గురించి వివరించారు. ఈ సందర్భంగా తిక్క స్వామి తాత దర్గాకు సొంత నిధులతో రంగులు వేయిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఈరోజు యువ నాయకులు సిద్ధార్థ నాయుడు తిక్క స్వామి తాత దర్గాను సందర్శించి అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు హౌసింగ్ బోర్డ్ డైరెక్టర్ రామకృష్ణ, అంబేద్కర్ నగర్ లక్ష్మీనారాయణ, ఎక్స్ కౌన్సిలర్ బాలాజీ, సదుల్లా, పాండవుగల్ అయ్యన్న, రాయ్ నగర్ విజయ్, శంకర్, అరిఫ్, వెంకటేష్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పుస్తకాలు మానవాళికి మార్గదర్శకాలగును



బిజెపి నాయకులు బాజీరావు పటేల్

పుస్తకాలు మానవాళికి మార్గదర్శకాలగునని బిజెపి నాయకులు బాజీరావు పటేల్ పేర్కొన్నారు. ముధోల్ లోని రబింద్రా ఉన్నత పాఠశాలలో ప్రముఖ కవులు మరియు పోస్టల్ డిపార్ట్మెంట్కు చెందిన రెడ్ల బాలాజీ రాసిన భువన విజయం అనే పుస్తకాన్ని బిజెపి నాయకులు బాజీరావు పటేల్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బాజీరావు మాట్లాడుతూ ఈ పుస్తకంలో అనేక విలువలతో కూడి ఉన్నదని చాలా అద్భుతమైన విషయాలను పొందపరచారని అన్నారు. ఎన్నో అవార్డులు అందుకున్న రెడ్ల బాలాజీ పోస్టల్ డిపార్ట్మెంట్ కి చెందినప్పటికీ కూడా భాషపై మక్కువతో నాలుగు పుస్తకాలు రాశాడని అన్నారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ సాయినాథ్ సార్ మాట్లాడుతూ దాదాపు ఈ పుస్తకంలో 20 అంశాలను పొందపరచారని దేశభక్తి రైతులు సైనికులు తల్లిదండ్రులు మొదలగు విషయాల గురించి వివరించారని చాలా అద్భుతమైన పుస్తకం అని ఇది మార్గదర్శనం చేయగల పుస్తకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కవి రెడ్ల బాలాజీ మిత్రులు వినాయక రావు, పాఠశాల కరస్పాండెంట్ రాజేందర్, విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సుంకులమ్మ గుడి నిర్మాణానికి విరాళం

వైకాపా రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి కురువ శశికళ కృష్ణ మోహన్





ఆదోని (పల్లె వెలుగు):

హోళగుంద మండలంలోని మర్లమడికి గ్రామంలో కొలువైన సుంకులమ్మ దేవి నూతన దేవాలయ నిర్మాణానికి వైకాపా రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి కురువ శశికళ కృష్ణమోహన్ 15000/- రూపాయలు విరాళాన్ని అందించారు, అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో శాంతిని నెలకొల్పేందుకు శక్తిమాతలైన అమ్మవారి దేవాలయాలు నిర్మించడం సంతోషంగా ఉందని గ్రామ శాంతి కోసం ధర్మ రక్షణ కోసం తన వంతు సహకారంగా 15 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నట్లు ఆమె తెలిపారు.

# మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

పెద్ద తుంబలం ఎస్సై విద్య శ్రీ

పెద్ద తుంబలంలో మహిళల హక్కులు, భద్రతపై అవగాహన సదస్సు.

ఆదోని (పల్లె వెలుగు):



ఆదోని మండలం పెద్ద తుంబలం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మహిళల హక్కులు, భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద తుంబలం ఎస్సై విద్య శ్రీ పాల్గొని మహిళా సంఘ సభ్యులు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, సచివాలయ సిబ్బందికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని, బాల్య వివాహాలను అరికట్టాలని, మహిళలపై అఘాయిత్యాలను నివారించేందుకు సమాజం చైతన్యవంతం కావాలని ఆమె సూచించారు.

# ఫాసిజం మీద కమ్యూనిజం గెలుపునకు 80 వసంతాలు

పల్లె వెలుగు

ఫాసిజం మీద విజయం సాధించిన 80వ వార్షికోత్సవాన్ని యావత్ ప్రపంచం మే 9న జరుపుకోనున్నది. ఫాసిస్ట్ మూకను సమూలంగా ఓడించి, 1945లో ఇదే రోజున సోవియట్ యూనియన్ ఎర్రసైన్యం బెర్లిన్ పార్లమెంట్ భవనం మీద ఎర్రజెండా ఎగరవేసింది. ఓటమి అనివార్యం అని గ్రహించిన హిట్లర్ ఏప్రిల్ 30న ఆత్మహత్య చేసుకున్నాడు. ఫాసిజం మీద సాధించిన ఈ విజయం ఈనాటి జాతీయ అంతర్జాతీయ పరిస్థితుల దృష్ట్యా ఎంతో ప్రాముఖ్యత కలిగి వుంది. 1920ల నాటి మహామాంద్యాన్ని అధిగమించి, రాజ్యాధికారంపై తమ అధిపత్యాన్ని నిలబెట్టుకోవటానికి పాలక వర్గాలు ఫాసిజాన్ని ఎంచుకున్నాయి. ఆ దశాబ్దాల కాలంలో చాలా దేశాల్లో విస్తారంగా కార్మికవర్గ పోరాటాలు జరుగుతున్నాయి. కమ్యూనిస్టు ఉద్యమ ప్రభావం ప్రబలంగా ఉంది. 1917లో మహత్తర అక్టోబర్ సోషలిస్ట్ విప్లవం విజయం సాధించటం, అన్నిరకాల దోపిడీ రూపాలను అంతమొందించటానికి అది చేస్తున్న బృహత్తర కృషి యావత్ ప్రపంచంలోని ప్రజలకు ఉత్తేజాన్ని ఇచ్చింది. అప్పుడే ఆవిర్భవించిన సోవియట్ రాజ్యం, తనను మట్టుబెట్టాలని చుట్టుముట్టిన సామ్రాజ్యవాదాన్ని ఓడించటం, మాజీ రష్యన్ పాలకులు దేశంలో అంతర్ యుద్ధాన్ని రెచ్చగొట్టే ప్రయత్నాలను విజయవంతంగా అడ్డుకోవడం ప్రపంచ ప్రజానీకం ప్రత్యక్షంగా చూసింది. ఈ పరిణామాలతో ఉత్తేజితులైన కార్మిక వర్గం జర్మనీ, హంగేరీ వంటి దేశాల్లో పాలకవర్గాలను అధికారం నుంచి కూలదోయాలని ప్రయత్నించింది. అనేక కారణాలతో ఈ ప్రయత్నాలు విఫలమైనాయి. కానీ ఈ ప్రయత్నాలు పాలక బూర్జువాలకు హెచ్చరికలుగా పనిచేశాయి. ఆర్థిక సంక్షోభ కాలంలో కమ్యూనిస్టు పార్టీలు, కమ్యూనిస్టు పార్టీల నాయకత్వంలోని కార్మిక వర్గం రాజ్య అధికారాన్ని చేజిక్కించుకోవడానికి చేసే ఇటువంటి ప్రయత్నాలను అడ్డుకోవడానికై పాలకవర్గాలు వివిధ రూపాల్లో ఫాసిస్ట్ శక్తులను ఇటలీలో ముసోలిని, జర్మనీలో హిట్లర్, జపాన్‌లో హీరో హీటో ప్రోత్సహించాయి. ఇది కేవలం దేశీయ బూర్జువాల మద్దతుతో పెరిగిన ఫాసిజం కాదు. ఆనాడు దాదాపు అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ వంటి అన్ని ప్రధాన పెట్టుబడిదారి దేశాలు, ఫాసిజాన్ని పెంచి పోషించడంలో తమ వంతు పాత్ర నిర్వహించాయి. ఫోర్డ్, రాక్ ఫెల్లర్, కోకాకోలా లాంటి బడా పారిశ్రామిక సంస్థలు ఫాసిజం అభివృద్ధికి బహిరంగంగా సహాయపడ్డాయి. ఇటువంటి సందర్భంలోనే కమ్యూనిస్ట్ ఇంటర్నేషనల్ నాయకుడు, ఫాసిస్టు వ్యతిరేక పోరాటయోధుల్లో ఒకడైన జార్జ్ డిమిట్రోవ్ ఫాసిజాన్ని ఈ విధంగా నిర్వచించారు–" కార్మిక వర్గాన్ని భయపెట్టే విత్త పెట్టుబడి బహిరంగ భయోత్పాత నిరంకుశత్వమే ఫాసిజం."ఈ దేశాల పాలకవర్గాలు హిట్లర్ తిరిగి జర్మనీకి ఆయుధ సంపత్తిని సమకూర్చుకోవడంలో ఉన్న ప్రమాదాన్ని పట్టించుకోలేదు. హిట్లర్ చేసే ప్రకటనలను, భూగోళం నుంచి కమ్యూనిజాన్ని తుడిచిపెట్టాలనే హిట్లర్ సంకల్పాన్ని వీరు నమ్మారు. ముఖ్యంగా విన్స్టన్ చర్చిల్ కమ్యూనిజం పట్ల తనకున్న విపరీత ద్వేషాన్ని ఎప్పుడూ దాచిపెట్టుకోలేదు. సోవియట్ యూనియన్ ని హిట్లర్ ఓడిస్తాడని వీరంతా ఆశపడ్డారు. కమ్యూనిజం పట్ల ఉన్న గుడ్డిద్వేషంతో హిట్లర్ యూరప్ మీద దండయాత్రను అడ్డుకోవటానికి నిరాకరించారు. ఫాసిజానికి వ్యతిరేకంగా జట్టు కట్టటానికి స్టాలిన్ ఇచ్చిన పిలుపును బ్రిటన్, ఫ్రాన్స్, అమెరికాలు నిష్కర్షగా వ్యతిరేకించాయి. హిట్లర్ సాయుధ దాడిని ప్రారంభించి, ఫ్రాన్స్‌ను ఓడించి, బ్రిటన్ ముంగిట ప్రమాదం ప్రత్యక్షంగా పొంచి ఉన్నప్పుడు మాత్రమే తమ దేశాలకు ప్రమాదం ఏర్పడిందని ఈ దేశాలు గ్రహించడం మొదలుపెట్టాయి. అప్పటికి కూడా , కలిసి పోరాడదాం అని సోవియట్ యూనియన్ పదేపదే చేసిన విజ్ఞప్తులను వీరు లక్ష్యపెట్టలేదు. సోవియట్ యూనియన్‌ని ఓడించే మొనగాడని హిట్లర్ మీద, హిట్లర్ సామర్థ్యం మీద ఆశలు పెట్టుకుని కూర్చున్నారు. ఫాసిజానికి వ్యతిరేకంగా అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్‌లు రెండో యుద్ధ రంగాన్ని తెరవడంలో జరిగిన ఆలస్యానికి కారణం ముఖ్యంగా ఇదే. ఇన్ని అవరోధాలు ఉన్నప్పటికీ, సోవియట్ యూనియన్ ఫాసిజానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో అగ్రభాగాన ఉండి, దాన్ని ఓడించడంలో అత్యంత కీలక పాత్రను పోషించింది. ఈ యుద్ధంలో రెండుకోట్ల మంది సోవియట్ పౌరులు ప్రాణాలు పోగొట్టుకున్నారు. వీరిలో దాదాపు 30లక్షల మంది కమ్యూనిస్టు పార్టీ సభ్యులే. సోవియట్ దేశం అంతులేని సంపదను నష్టపోయింది. దాని పరిశ్రమలు, వ్యవసాయం ధ్వంసమయ్యాయి. ఇళ్లు, స్కూళ్లు, ఆసుపత్రులు లాంటి కీలక పౌర సదుపాయాలు శిథిలమయ్యాయి. సోవియట్ యూనియన్ భూభాగాలైన స్టాలిన్ గ్రాడ్, లెనిన్ గ్రాడ్, కుర్స్‌లలో జరిగిన యుద్ధాలు ప్రతిఘటనకు, దృఢ సంకల్పానికి ప్రతీకగా నిలిచాయి. మాతృభూమిలోనే ప్రతి అంగుళాన్ని కాపాడుకోవటానికి సోవియట్ సైన్యం భీకరమైన పోరాటం చేసింది. అంతిమంగా ఈ రంగాల్లో ఎర్రసైన్యం సాధించిన విజయాలే హిట్లర్ ఓటమికి కారణంగా ప్రపంచం గుర్తించక తప్పలేదు. సోవియట్ సైన్యం నిర్ణయాత్మకంగా ఫాసిస్టు శక్తులను సోవియట్ భూభాగం నుంచి పారద్రోలటం ప్రారంభంకాగానే, మిత్రపక్షాలు హడావుడిగా రెండవ యుద్ధ రంగాన్ని తెరిచాయి. కమ్యూనిస్టు అంతర్జాతీయతకు కట్టుబడిన స్ఫూర్తికలిగిన ఎర్రసైన్యం తమ దేశాన్ని విముక్తి చేయటంతో ఆగలేదు. జైత్రయాత్రను బెర్లిన్ వైపునకు సాగించారు. మార్గమధ్యంలో నాజీలు ఆక్రమించిన అనేక దేశాలను విముక్తి చేశారు. రెడ్ ఆర్మీకి మద్దతుగా ఫాసిస్ట్ ఆక్రమిత దేశాలలోని కమ్యూనిస్టు పార్టీలు నిర్వహించిన పాత్ర కూడా అంతే వీరోచితమైనది. శత్రుశ్రేణుల వెనక గెరిల్లా ఎత్తుగడలను ఉపయోగించి ప్రతిఘటనా పోరాటాన్ని నిర్వహించడంలో అనేకమంది తమ జీవితాలను అంకితం చేశారు. వారి ధీరోదాత్త ప్రయత్నాలు విస్తృతంగా కొనియాడ బడ్డాయి. హిట్లర్ ఓటమి తర్వాత ఈ దేశాల్లోని ప్రజలు అనేకమంది తమ దేశాన్ని నడిపే నాయకత్వాన్ని కమ్యూనిస్టు పార్టీల చేతుల్లో పెట్టారు. ఈ విధంగా అనేక తూర్పు యూరోప్ దేశాలు సోషలిజం వైపు మళ్లాయి. ఫ్రాన్స్, స్పెయిన్ లాంటి పశ్చిమ యూరప్ దేశాల్లో కమ్యూనిస్టు పార్టీలు బలమైన రాజకీయ శక్తిగా ఆవిర్భవించాయి. కమ్యూనిజం పెరిగి, సోషలిజం విస్తరిస్తుండటంతో, బూర్జువా ఆధిపత్యాన్ని నిలబెట్టుకోవడానికై యూరప్ దేశాల పునర్నిర్మాణమంటూ అమెరికా మార్షల్ ప్లాన్ ప్రవేశపెట్టింది. సామాజిక సంక్షేమ విధానాల ఆవిర్భావాన్ని, సంక్షేమ రాజ్యాల ఏర్పాటును ఈ కాలం చూసింది. ఫాసిజాన్ని ఓడించటంలో సోవియట్ యూనియన్, ఎర్రసైన్యం పాత్రను తుడిచి పెట్టాలని పెట్టుబడిదారీ వర్గం ఎంత గట్టిగా ప్రయత్నించినా, ఆ విషయంలో విజయం సాధించలేకపోయింది. చరిత్రను వక్రీకరించడానికి సంస్కృతిని ఒక ప్రధాన ఆయుధంగా వారు ఉపయోగించారు. రెండవ ప్రపంచ యుద్ధం మీద వందలకొద్దీ హాలీవుడ్ సినిమాలు నిర్మించారు. ఈ సినిమాల్లో ఎక్కువ భాగం, రెండవ ప్రపంచ యుద్ధంలో ఎర్రసైన్యం నిర్వహించిన నిర్ణయాత్మక పాత్రను బుద్ధిపూర్వకంగా ఉపేక్షించి, అమెరికా, బ్రిటన్‌ల పాత్రను అతిగా కీర్తించేవిగా ఉన్నాయి. సోషలిజానికి ఎదురుదెబ్బ తగిలి, సోవియట్ యూనియన్ కూలిపోయిన తర్వాత, చరిత్రను తిరిగి రాసే ప్రయత్నాలు మళ్లీ ప్రారంభమయ్యాయి. అనేక తూర్పు యూరోపియన్ దేశాల్లో కమ్యూనిస్టు పార్టీల చిహ్నాలైన ఎర్ర జెండా, సుత్తి కొడవలివంటి గుర్తులతో పాటు కమ్యూనిస్టు పార్టీలను నిషేధించారు. ఒక పద్ధతి ప్రకారం పాఠ్య పుస్తకాలు



1945 మే 9న జర్మనీ రాజధాని బెర్లిన్ పార్లమెంట్ భవనంపై విజయానికి సంకేతంగా ఎర్రజెండా ఎగరేస్తున్న సోవియట్ సైన్యం

తిరిగి రాయటం మొదలైంది. చరిత్రకు సంబంధించిన నవలలు అనే ముసుగు వేసుకుని, కమ్యూనిస్టు పార్టీలను, ఫాసిజాన్ని ఓడించిన దాని పాత్రను తూలనాడుతూ వందల పుస్తకాలు భారీ ఎత్తున ప్రచురిం చడం జరిగింది. కానీ వీరంతా ఒక విషయాన్ని మర్చిపోయారు– చరిత్ర ఒకసారి నిర్మితమైతే, దాన్ని తప్పించటం ఎవరి వల్లా కాదు. ఫాసిజం మీద విజయం సాధించిన 80వ వార్షికోత్సవాన్ని భారీ ఎత్తున జరపడానికి రష్యా ఇప్పుడు సన్నద్ధమవుతున్నది. రష్యా అధ్యక్షుడు పుతిన్ కమ్యూనిస్టు కాదు. నిజానికి, కమ్యూనిజాన్ని, కమ్యూనిస్టు పార్టీని, మరీ ముఖ్యంగా మహత్తర అక్టోబర్ సోషలిస్టు విప్లవ నాయకుడు లెనిన్‌ని అనేకసార్లు దూషించాడు. అయినప్పటికీ, ఈ స్మారక మహోత్సవంలో రెడ్‌ఆర్మీ చిహ్నాలను, స్టాలిన్‌ని జ్ఞప్తి చేసుకోవలసిన అగత్యం ఏర్పడింది. ఎర్రసైన్యం వీరోచిత పాత్రను తెలియజేస్తూ మాస్కోలోని దుకాణాలు ఎర్రజెండాలతో, చిత్రాలతో అలంకరించబడ్డాయి. బెర్లిన్ పార్లమెంట్ భవనం రిచిస్టాగ్ మీద రెడ్ ఆర్మీ సైనికుడు ఎర్ర జెండా ఎగరవేసే అద్భుత ఘట్టాన్ని చూపే బొమ్మలు చాలా దుకాణాల్లో పెట్టారు. యుద్ధంలో వివిధ ఘట్టాల్లో ఎర్రసైన్యం ధైర్య సాహసాలను, సోవియట్ ప్రజల త్యాగాలను మాస్కోలోని విక్టరీ మ్యూజియం ప్రదర్శనకి పెట్టింది. వీటిలో స్టాలిన్, సుత్తి కొడవలి ఉన్న ఎర్ర జెండాలతో కూడిన అనేక అనేక చిత్రాలు, వీడియోలు ఉన్నాయి. రెండవ ప్రపంచ యుద్ధాన్ని గురించి,ఫాసిజాన్ని ఓడించటంలో సోవియట్ యూనియన్ ప్రజలు నిర్వహించిన వీరోచిత కథనాల గురించి తెలుసు కోవటానికి ప్రజలు బృందాలుగా మ్యూజియం కి వస్తున్నారు. అలా వచ్చేవారిలో యువత కూడా గణనీయంగా ఉంది. ఎర్రసైన్యం వీరోచిత పాత్రను చరిత్ర పుటల నుంచి తుడిచి పెట్టలేరని ఇవన్నీ నిరూపిస్తున్నాయి..ఫాసిజంపై సాధించిన విజయాన్ని పురస్కరించుకుని రష్యా ఫెడరేషన్ కమ్యూనిస్టు పార్టీ(సిపిఆర్ఎఫ్) ఎనభయ్యవ వార్షికోత్సవం సందర్భంగా ఏప్రిల్ 21–25 దాకా ఫాసిస్ట్ వ్యతిరేక వేదికను నిర్వహించింది. ఈ కార్యక్రమంలో 91 దేశాల నుంచి పార్టీలు, సంస్థల నుంచి 164 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. కమ్యూనిస్టు పార్టీ రష్యా ఫెడరేషన్ చైర్ పర్సన్ గెన్నాడి జ్యుగనోవ్ వేదికను ప్రారంభించారు. ఎర్రసైన్యం నిర్వహించిన మహోన్నతమైన పాత్రను, సోవియట్ ప్రజలు చేసిన ఎనలేని త్యాగాలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. చైనా కమ్యూనిస్టు పార్టీ, క్యూబా కమ్యూనిస్టు పార్టీ ప్రతినిధులు కూడా ప్రారంభోత్సవ సమావేశంలో ప్రసంగించారు. ప్రారంభ సమావేశం తర్వాత, ఈనాడు ప్రపంచం ఎదుర్కొంటున్న ఫాసిస్టు ప్రమాదాన్ని, దాని వివిధ రూపాల గురించి మూడు ప్లీనరీ సమావేశాల్లో చర్చించారు. దాదాపు 60 పార్టీలు పత్రాలను సమర్పించి, పెరుగుతున్న ఫాసిజం ప్రమాదం గురించి, సామ్రాజ్యవాదం దురాక్రమణ గురించి ఆలోచనలను పంచుకున్నారు. గాజా, పాలస్తీనాపై ఇజ్రాయిల్ దురాక్రమణను, ఆయుధాలు అందించడంలో, అనేక ప్రాంతాల్లో ఉద్రిక్తతలు పెంచడంలో అమెరికా పాత్రను సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులందరు ఖండించారు. 1967కి పూర్వం ఉన్న సరిహద్దులతో, తూర్పు జెరూసలేం రాజధానిగా సార్వభౌమాధికార పాలస్తీనాను ఏర్పాటు చేయటంలో తమ నిబద్ధతను ఏకగ్రీవంగా పునరుద్ఘాటించారు.

# ఇండిగో విమాన ప్రయాణంలో అనూహ్య పరిణామం



ఇండిగో విమాన ప్రయాణంలో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి మాంచెస్టర్‌కు బయలుదేరిన ఇండిగో ఫ్లయిట్ 6ఇ33 బోయింగ్ 787-9 డ్రీమ్‌లైనర్ అనూహ్యంగా గాలిలో ఉండగానే 'యూటర్న్' తీసుకుని వెనక్కి తిరిగొచ్చింది. ఇథియోపియా సరిహద్దు సమీపంలో ఇండిగో విమానం యూటర్న్ తీసుకుంది. అయితే దీనికి కారణం ఏమిటనేది వెంటనే తెలియలేదు. పశ్చిమాసియా నెలకొన్న యుద్ధం కారణంగా అనేక విమాన సర్వీసులు రద్దైన విషయం తెలిసిందే. ఇరాన్, గల్ఫ్ దేశాల్లో ఎయిర్‌స్పేస్ పరిమితుల కారణంగా మధ్యప్రాచ్యం, ఎంపిక చేసిన అంతర్జాతీయ గమ్యాలకు ఫిబ్రవరి 29 నుంచి మార్చి 3 వరకూ 500కు పైగా విమానాలను రద్దు చేసినట్టు ఈ నెల మొదట్లో ఇండిగో ప్రకటించింది. పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నట్టు తెలిపింది.

# ఆదోని మండలం పెద్ద హరివాణం



**పల్లె వెలుగు**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఏ. తౌఫిక్, హెచ్. అజయ్, హెచ్. మధుమతి, బి.పి.ఉమా నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ కు ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ పి రామచంద్రారెడ్డి గారు తెలియజేశారు విద్యార్థుల అభివృద్ధికి కృషి చేసిన గణిత ఉపాధ్యాయుడు జి నాగేంద్రను, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు రవికుమార్, జీవ శాస్త్ర ఉపాధ్యాయులు ఎ. నవీన్ కుమార్ ను ఉపాధ్యాయులు, విద్యా కమిటీ చైర్మన్ శ్రీ రమేష్ గారు, గ్రామ పెద్దలు మరియు తల్లి దండ్రులు అభినందించడం జరిగినది.

# అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకాల్లో అన్యాయం



తెలంగాణలోని విశ్వవిద్యాలయాల్లో డైరెక్ట్ రిక్రూట్మెంట్ పద్ధతిలో అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపడం అభినందించ దగ్గ విషయం. గత దశాబ్ది తెలంగాణలో విద్యావ్యవస్థ అభివృద్ధికి అనేక పరిమి తులు ఏర్పడ్డాయి. ప్రాథ మిక విద్య మొదలు ఉన్నత విద్యవరకు గత ప్రభుత్వం సరైన దృష్టి సారించలేదన్న విషయాన్ని గత ప్రభుత్వాన్ని గద్దె దించి తెలంగాణ సమాజం అర్థం చేయించింది. ఏ సమాజంలో నైనా విద్య మొదటి ప్రాధాన్యత అవ్వాలి. కానీ, మన రాష్ట్రంలో ఆ పరిస్థితి లేదు. కర్ణుని చావుకి సవాలక్ష కారణాలంటూ దీనికి అనేక కారణాలు న్నాయి.కానీ, వర్తమాన సమాజం ఈ పరిస్థితి మారాలని కోరుకుం టున్నది. ప్రపంచీకరణ ప్రభావం, పెట్టుబడి ప్రవాహం వల్ల విద్య ప్రాథమిక హక్కుగా, నైతిక బాధ్యతగా గుర్తించ బడటం లేదు. కేవలం ఒక పారిశ్రామిక రంగంగా తయారైంది. తెలంగాణ రాజధానిగా, మిని ఇండియాగా పిలవబడుతున్న హైదరాబాద్లో ఉన్నత విద్య ముఖ్యంగా ప్రయివేటు రంగం చేతుల్లోకి వెళ్లిపోయింది. ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యపై దృష్టిని కేంద్రీకరించడం లేదు. గత మూడు దశాబ్దాలుగా నెలకొన్న రాజకీయ, ఆర్థిక కారణాల వల్ల దేశవ్యాప్తంగా ఒక అసమ సమాజం ఏర్పడింది. దీనివల్ల పేద, మధ్య తరగతి వర్గాలకు నాణ్యమైన విద్య దూరమైంది, ఈ పరిస్థితి మారాలి. రాష్ట్రంలో ఉన్నత విద్యాశాఖ పరిధిలోని పన్నెండు విశ్వవిద్యాలయాల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ల భర్తీకి తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి విధి, విధానాలను 4ఏప్రిల్ 2025 జీవో నెంబర్21 ద్వారా ఖరారు చేసింది. ఇది నియ మించిన ఉన్నతస్థాయి కమిటీ ఈ సిఫారసులను చేసినట్లు, వాటిని ఆమోదించినట్లు ప్రకటిం చింది. నిజానికి ఈ విశ్వవిద్యాలయాల్లో గత ఇరవైయేండ్లుగా పనిచేస్తున్న కాంట్రాక్ట్, పార్ట్ టైమ్ అధ్యాపకుల స్థానాన్ని నిర్ధారించకుండా రిక్రూట్మెంట్ ప్రస్తావన తీసుకురావడం ద్వారా గత నెలరోజులుగా వివిధ రూపాల్లో నిరసన వ్యక్తమ వుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. ఇక జీవో 21ని క్షుణ్ణంగా పరిశీలిస్తే గనుక గతంలో ఉన్న నిబంధనల స్థానంలో మూడు దశల స్క్రూటినీ విధానాన్ని అనుసరిస్తూ విశ్వవిద్యాల యాలు ఖాళీలను భర్తీ చేయాలని ప్రతిపాదించింది. ఈ విధా నాలను ప్రతీ విశ్వవిద్యాలయం తమ పాలకమండలిలో ప్రవేశపెట్టి, ఆమోదించుకోవాల్సి ఉంటు ందని ఉన్నత విద్యామండలి సూచించింది. జీవో నెం. 21 అనుబంధం 1లో ఎ,బి,సి అనే విభజనల్లో స్క్రూటినీ విధా నాలను సూచించింది. ఈ మూడు దశల్లో అభ్యర్థి విషయ పరి జ్ఞానం, సబ్జెక్ట్ ప్రెజెంటేషన్, రీసెర్చ్ ఆప్టిట్యూడ్, వ్యక్తిత్వాల ఆధా రంగా మార్కులు కేటాయిస్తుంది. ఇది మా ర్కుల విభజన, స్క్రూటినీ విధా నం. ఇది సహజ న్యాయానికి, యూజీసి నిబంధనలకు పూర్తి విరుద్ధం.. ఉన్నత విద్యామండలి ప్రతిపాదించిన స్క్రూటినింగ్ విధా నాలను లోతుగా గమనిస్తే అనేక లోటు పాట్లు ఉన్నాయనే విషయం అర్థమవు తున్నది. అసిస్టెంట్ ప్రొఫెసర్ల భర్తీకి సంబం ధించి ఇప్పటివరకు రెండు దశల స్క్రూటినీ పద్ధతినే పాటిస్తున్నారు. మొదటి దశలో ఎపిఐ స్కోర్ వంద మార్కులు, ఇంటర్వ్యూ, ప్రజం టేషన్కి యాభై మార్కులను కేటాయి స్తారు. ఈ పద్ధతినే చాలా వరకు కేంద్రీయ విశ్వ విద్యాల యాలు అనుసరిస్తున్నాయి. కానీ, తెలంగాణ ఉన్నత విద్యామండలి ప్రతిపాదిత కమిటీ రూపొం దించిన ఈ జీవోలో ఈ పద్ధతిని మార్చారు. స్క్రూటినింగ్ విధానాన్ని మూడు దశలకు పెంచి, ఎ– 50, బి 30, సి 20 అని మార్కులకు పరిమితం చేస్తూ, మిగతా వాటితో కలపకుండా వాటిని కట్టడి చేశారు. ఇది అనాలోచిత నిర్ణయం. ఇక ప్రతిపాదిత 'ఎ' దశలో పీహెచ్డీకి పది మార్కులు మాత్రమే కేటాయిం చారు. నిజానికి దేశవ్యాప్తంగా చాలా రాష్ట్రాలు, కేంద్రీయ విశ్వవిద్యాలయాలు అసిస్టెంట్ ప్రొఫె సర్ల నియామకాల్లో 25 నుండి 30 మార్కులను కేటాయిస్తున్నాయి. ఇక్కడ గమనించాల్సిన విషయమేమిటంటే అత్యున్నత డిగ్రీగా పేరు ఉన్న పీహెచ్డీ కన్నా, పీజీకి మార్కులు అధికంగా కేటాయించారు. ఇదెక్కడి విధానమో జీవో రూపకర్తలకే తెలియాలి.అలాగే బోధనాను భవానికి ఏడాదికి ఒక మార్కు చొప్పున గరిష్టంగా పది మార్కులిస్తున్నారు. అలాగేపోస్ట్ డాక్టోరల్, రీసెర్చ్ అసోసియేట్ షిప్లకి సంబంధించి ఐదు మార్కులు వేస్తున్నారు.ఇందులో అభ్యర్థి ముప్పై మార్కుల్లో సాధిం చిన మార్కుల ఆధారంగానే ప్రతి పాదిత సి దశలోకి 1:5 పద్ధతిలో ఎంపిక చేస్తామని ప్రకటించారు.

# యుద్ధోన్మాదం: మిలిటరీ బడ్జెట్ పెంపు–పౌర సంక్షేమానికి కోత

**పల్లె వెలుగు**



డోనాల్డ్ ట్రంప్ పిచ్చిపనులే కాదు యుద్ధోన్మాదంతో కూడా రెచ్చిపోతున్నాడు. ఒకవైపు ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపుతానంటాడు, మరోవైపు గాజాలో మారణకాండకు మద్దతు, ఎమెన్పై ప్రత్యక్షంగా దాడులు జరిపిస్తాడు. ఇలాంటి దుర్మార్గాలకు మరింతగా పాల్పడేందుకు మిలిటరీ బడ్జెట్ను భారీగా పెంచేందుకు పూనుకున్నాడు. 2026 సంవత్సర బడ్జెట్లో మిలిటరీకి 13శాతం పెంచి లక్ష కోట్ల డాలర్లకు చేర్చాలని, అందుకు గాను విద్య, వైద్యం, పర్యావరణం, ప్రజాసాయం, అదనపు పోషకాహార సాయ పథకం(మన ఉచిత బియ్యం వంటిది), బలహీన వర్గాల గృహనిర్మాణం వంటి సంక్షేమ పథకాలకు కోత పెట్టాలని ప్రతిపాదించాడు. ఈ మేరకు అధ్యక్ష భవనం ఈనెల రెండవ తేదీన ఒక ముసాయిదా బడ్జెట్ను ఆవిష్కరించింది.ఈ కోతలు ఇంకా పెరగవచ్చు. ప్రపంచ కుబేరుడు ఎలన్మస్క్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రభుత సామర్ధ్య శాఖ(డోజె) ఇప్పటికే పెద్ద ఎత్తున ఉద్యోగులను తొలగించి, ఉద్యోగాలకు కోత పెట్టి పొదుపు చర్యలంటూ అనేక సంస్థలకు నిధుల కోతకు పాల్పడింది. బడ్జెట్లో రెండు రకాలు ఉంటాయి.విధిగా కేటాయింపులు జరపాల్సినవి, విచక్షణతో అమలు జరపాల్సినవి. రెండో రకం పథకాల మొత్తం వచ్చే ఏడాది 1.7లక్షల కోట్ల డాలర్లు ఉంటుందని, వర్తమాన బడ్జెట్తో పోలిస్తే 7.6శాతం కోత విధించినట్లని చెబుతున్నారు. ఇవి ప్రధానంగా సంక్షేమ పథకాలకు చెందినవే. అమెరికా రాజ్యాంగం ప్రకారం బడ్జెట్ మీద అధికారం పార్లమెంటుదే, అయితే నిబంధనల మేరకు అధ్యక్ష భవనం తన వాంఛలను తెలియచేస్తూ పార్లమెంటుకు ప్రతిపాదనలు పంపాల్సి ఉంటుంది. అయితే వాటిని పార్లమెంటు ఆమోదించవచ్చు, తిరస్కరించవచ్చు, సవరించవచ్చు. అవి అధ్యక్షుడికి నచ్చకపోతే 1974లో సవరించిన చట్ట ప్రకారం తనకున్న అధికారాల ద్వారా ఉత్తరువులు జారీ చేసి అమలు చేయవచ్చు. మిలిటరీ బడ్జెట్ పెంచినప్పటికీ అధికారపక్షం నుంచి విమర్శలు వచ్చాయి.అమెరికా బలం పెంచుకోవటం ద్వారా ప్రపంచంలో శాంతి సాధించాలని ఎన్నికల్లో ట్రంప్ ప్రచారం చేశాడని, సలహాదారులు దానికి అనుగుణంగా వ్యవహరించటంలేదని ఆరోపించారు. సాయుధ దళ సేవల సెనెట్ కమిటీ అధ్యక్షుడు వికర్ ఒక ప్రకటన చేస్తూ ఆసియాలో అమెరికాకు వ్యతిరేకంగా యుద్ధం ప్రారంభించకుండా ఉండాలన్నా, రష్యా, ఇరాన్ దేశాలకు హమస్, హౌతీల వంటి సాయుధులకు మిలిటరీ మద్దతివ్వకుండా ఉండాలంటే అమెరికా మరింతగా మిలిటరీ రీత్యా బలపడాలని పేర్కొన్నాడు. బడ్జెట్ ప్రతిపాదనలు మిలిటరీ సామర్థ్యాలను దెబ్బతీస్తాయని ఆరోపించాడు. సాయుధ దళ సేవల పార్లమెంటరీ కమిటీ అధ్యక్షుడు మైక్ రోజర్స్ మరింతగా రెచ్చిపోతూ నాటో దేశాలు జీడీపీలో ఐదుశాతం రక్షణకు ఖర్చు పెట్టాలని ట్రంప్ చెబుతుంటే మనం చాలా తక్కువ ఖర్చుచేస్తే సత్తా ఎలా పెంచుతా మంటూ రంకెలు వేశాడు.మొత్తానికి లాలూచీ విమర్శలతో నాటకాన్ని రక్తి కట్టిస్తున్నారు. స్టాకహేఖమ్ ఇంటర్నేషనల్ పీస్ రిసర్చ్ ఇనిస్టిట్యూట్ (సిప్రి) తాజాగా విడుదల చేసిన నివేదిక ప్రకారం 2024లో ప్రపంచ మిలిటరీ ఖర్చు 2.7లక్షల కోట్ల డాలర్లని, దీనిలో మూడోవంతు అమెరికా ఖర్చు 997బిలియన్ డాలర్లని పేర్కొన్నది. హిట్లర్ వారసురాలైన జర్మనీ అంతకు ముందు సంవత్సరంతో పోల్చితే 28శాతం పెంచి 88.5బి.డాలర్లు, మరో యుద్ధోన్మాది జపాన్ 21శాతం పెంచి 55.3 బిలియన్ డాలర్లు ఖర్చు చేసింది.మిలిటరీ ఖర్చులో ఏడవ స్థానంలో ఉన్న జర్మనీ నాలుగుకు ఎగబాకింది. ఉక్రెయిన్పై యుద్ధం చేస్తున్న రష్యా 149 బి.డాలర్లు ఖర్చు చేస్తే ఎలాంటి దాడుల్లో ప్రత్యక్షంగా పాల్గొనని నాటో దేశాలు పదిరెట్లు అదనంగా 1.5లక్షల కోట్ల డాలర్లు ఖర్చు పెట్టాయి. మొత్తం ఖర్చు 2015లో ఉన్న 1.67లక్షల కోట్ల డాలర్లతో పోలిస్తే 2024లో 2.7లక్షల కోట్ల డాలర్లకు పెరిగింది.యుద్ధోన్మాదం లేదా మిలిటరీ ఖర్చు పెరుగుదల తీరు ముప్పును సూచిస్తున్నది. ఐరోపా మీద పెత్తనం చెలాయించాలని చూస్తున్న జర్మనీ యుద్ధ సన్నాహాలకు గాను అంటే మిలిటరీ అవసరాలకు సైతం ఉపయోగపడేవిధంగా రోడ్లు, వంతెనలు, ఆస్పత్రుల వంటి మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసేందుకు 1.13లక్షల కోట్ల డాలర్లు ఖర్చు చేసేందుకు పూనుకుంది, ఇది మొదటి ప్రపంచ యుద్ధం తొలి ఏడాదిలో జర్మనీ చేసిన ఖర్చులో 8.6శాతం కాగా రెండో ప్రపంచ యుద్ధానికి ముందు సంవత్సరం చేసిన ఖర్చుకు దగ్గరలో ఉందని పోలికలు వెల్లడిస్తున్నాయి. ఈ ప్రయత్నాలన్నీ యుద్ధ పరిశ్రమలు ముఖ్యంగా అమెరికా సంస్థలకు లబ్ది చేకూర్చేందుకు దోహదం చేస్తున్నాయి. సిప్రి అంచనా ప్రకారం 2023లో ఆయుధ తయారీలో అగ్రభాగాన ఉన్న 100 కంపెనీలు 632 బిలియన్ డాలర్ల మేర విక్రయించగా ఒక్క అమెరికా ఉత్పత్తిదారులకే 317 బిలియన్ డాలర్లు దక్కాయి. రెండవ ప్రపంచ యుద్ధంలో నాజీలకు ఆయుధాలను విక్రయించిన జర్మన్ కంపెనీ రెయిమెటాల్ ఆయుధ అమ్మకాల వృద్ధి 2024లో 36శాతం ఉండగా వర్తమాన సంవత్సరంలో 25 నుంచి 30శాతం వరకు ఉండవచ్చని అంచనా. నాటో కూటమి దేశాల మిలిటరీ ఖర్చు జీడీపీలో 3.5శాతానికి పెంచాలన్న లక్ష్యాన్ని జర్మనీ, ఫ్రాన్సు, బ్రిటన్ ఆమోదిస్తే 2030 నాటికి 400బిలియన్ యూరోల విలువ గల ఆర్డర్లు పెరుగుతాయని రెయిమెటాల్ చెప్పింది. వీటి కోసం అమెరికా సంస్థలతో ఐరోపా కంపెనీలు పోటీపడతాయని, ఆక్రమంలో విబేధాలు తలెత్తినా ఆశ్చర్యం ఉండదని చెప్పవచ్చు. ఈ తీరును చూసినపుడు ప్రపంచంలో తమ ఆర్థిక, భౌగోళిక రాజకీయ లక్ష్యాలను సాధించటానికి సామ్రాజ్యవాదులందరూ పూనుకున్నట్లు కనిపిస్తోంది. ఇది ఏ పరిణామాలు, ఏ పర్యవసానాలకు దారి తీస్తుందో చూడాలి. 2014లో అమెరికా, జర్మనీ చేసిన కుట్రలో భాగంగా రష్యాకు అనుకూలంగా ఉన్న ఉక్రెయిన్ అధ్యక్షుడిని పదవీచ్యుతుని గావించి తమ అనుకూల శక్తులను రంగంలోకి తెచ్చాయి. ఆ కుట్రకు విరుగుడుగా గతంలో తన ప్రాంతంగా ఉన్న క్రిమియాను విలీనం చేసుకోవటమే గాక 2022లో మిలిటరీ చర్య ప్రారంభించి అనేక ప్రాంతాలను తన ఆధీనంలోకి తెచ్చుకుంది. ఆప్రాంతాలను రష్యాకు అప్పగించి లేదా స్వతంత్ర ప్రాంతాలుగా ఉంచి యుద్ధాన్ని ముగిస్తామని డోనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటన, వైఖరి ఐరోపాలో అసంతృప్తికి దారితీసింది, ఎత్తుగడా లేక నిజంగానే అమెరికా వైఖరిలో మార్పు వచ్చిందా అని జర్మనీ పరిస్థితిని గమనిస్తున్నది. ఉక్రెయిన్కు చేసిన మిలిటరీ సాయాన్ని తీర్చే స్థితిలో లేదు గనుక అక్కడి విలువైన ఖనిజాలను అమెరికాకు రాసి ఇచ్చి ఒప్పందం చేసుకుంది. ఆర్థికరంగంలో తనకు సవాలు విసురుతున్న చైనాను దెబ్బతీసేందుకు వీలైతే తైవాన్ సమస్య ముసుగులో దాడికి తెగబడేందుకు అమెరికా పావులు కదుపుతున్నది. ఈ పూర్వరంగంలో చైనా కూడా తన మిలిటరీ నవీకరణ, ఆయుధాలకు పెద్ద ఎత్తున ఖర్చుచేయాల్సి వస్తున్నది. జో బైడెన్ అధికారానికి వచ్చిన రెండువారాల్లో జాతీయ రక్షణ వ్యూహం పేరుతో అమెరికా ఒక పత్రాన్ని విడుదల చేసింది. దాన్లో మిలిటరీ ఖర్చును భారీ మొత్తంలో పెంచాలని పేర్కొన్నది. ఎందుకటా, రానున్న దశాబ్దం నిర్ణయాత్మకమైనదని అమెరికాకు పెను సవాలుగా మారుతున్న చైనా, రష్యాలను ఓడించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మధ్య ప్రాచ్యంలో చమురు సంపదలున్న ప్రాంతం మీద తిరుగులేని ఆధిపత్యం సాధించాలన్న ఎత్తుగడ కారణంగానే గాజాలో ఇజ్రాయిల్ సాగిస్తున్న మారణకాండకు నిస్సిగ్గుగా అమెరికా మద్దతు ఇస్తున్నది, దాన్ని వ్యతిరేకిస్తున్న ఎమెన్పై దాడులు చేస్తున్నది. అమెరికా, జర్మనీ బిలియన్ల డాలర్ల విలువగల ఆయుధాలను ఇజ్రాయెల్కు సరఫరా చేస్తున్నాయి. ఇరాన్ మీద దాడికి అవకాశం కోసం చూస్తున్నది, దాని దగ్గర ఉన్న అణ్వాయుధాల గురించి తటపటాయిస్తున్నది. అమెరికా తన ప్రయోజనాలకే ఎప్పుడూ పెద్ద పీటవేస్తుందని ఐరోపాకు తెలిసినప్పటికీ గతంలో తగిలిన ఎదురుదెబ్బల కారణంగా దానితో జూనియర్ భాగస్వామిగా కలసి ప్రయాణిస్తున్నది. స్వతంత్ర పాత్ర పోషించేందుకు ఐరోపా సమాఖ్య, ఉమ్మడి కరెన్సీని కూడా ఏర్పాటు చేసుకుంది.రెండూ దాగుడుమూతలాడుతున్నాయి, మొత్తమ్మీద చూసినపుడు మిత్ర వైరుధ్యాలు పెరుగుతున్నాయి తప్ప తగ్గటం లేదు. కాగల కార్యం గంధర్వుడు తీర్చినట్లు తాము చేయలేని పనిని చైనా చేయటాన్ని గమనిస్తున్నాయి. అయితే దానితో చేతులు కలిపే అవకాశం లేదు గనుక దాన్ని చూపి అమెరికాతో బేరమాడు తున్నాయి. అమెరికాకే అగ్రస్థానం పేరుతో డోనాల్డ్ ట్రంప్ అజెండాను ముందు పెట్టిన తర్వాత కొన్ని సందర్భాల్లో ప్రతిఘటిస్తామని చెప్పటం తాజా పన్నుల యుద్ధంలో చూశాము.ఈ విషయంలో ట్రంప్ వెనక్కు తగ్గినా అలాంటి కత్తి వేలాడుతూనే ఉంటుంది గనుక ఐరోపా తన రక్షణ తానే చూసుకొనేందుకు పూనుకోవటం ఖాయం. దాన్లో భాగమే జర్మనీ పెద్ద మొత్తంలో మిలిటరీ ఖర్చుకు పూనుకోవటం.ఇరవై ఏడు దేశాల ఐరోపా సమాఖ్య 800బిలియన్ యూరోల మిలిటరీ ఖర్చు అదనంగా చేసేందుకు నిర్ణయించింది, ఐరోపా జనాభాలో 24శాతం మంది దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నప్పటికీ ఈ ఖర్చు చేయటాన్ని గమనించాలి.ధనిక దేశాల్లోని కులీనులందరూ తమ లాభాలకు ముప్పులేకుండా భారాలన్నింటినీ కార్మికవర్గం భరించే విధంగా విధానాలను రూపొందిస్తున్నారు. సామాజిక సంక్షేమ కోతలకు ఎలా పూనుకుంటారో ముందే చెప్పినట్లుగా దీనికి ఎదురయ్యే ప్రతిఘటనలను అణచివేసేందుకూ పూనుకుంటారు. ఉక్రెయిన్ విషయంలో అమెరికా, ఐరోపాల స్నేహ బండారం త్వరలోనే బయటపడుతుంది. చైనా మిలిటరీ బడ్జెట్ 258 బిలియన్ డాలర్లని వార్తలు వచ్చాయి. ఆర్థికరంగంలో తనకు సవాలు విసురుతున్న చైనాను దెబ్బతీసేందుకు వీలైతే తైవాన్ సమస్య ముసుగులో దాడికి తెగబడేందుకు అమెరికా పావులు కదుపుతున్నది. ఈ పూర్వరంగంలో చైనా కూడా తన మిలిటరీ నవీకరణ, ఆయుధాలకు పెద్ద ఎత్తున ఖర్చుచేయాల్సి వస్తున్నది. జో బైడెన్ అధికారానికి వచ్చిన రెండువారాల్లో జాతీయ రక్షణ వ్యూహం పేరుతో అమెరికా ఒక పత్రాన్ని విడుదల చేసింది. దాన్లో మిలిటరీ ఖర్చును భారీ మొత్తంలో పెంచాలని పేర్కొన్నది. ఎందుకటా, రానున్న దశాబ్దం నిర్ణయాత్మకమైనదని అమెరికాకు పెను సవాలుగా మారుతున్న చైనా, రష్యాలను ఓడించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మధ్య ప్రాచ్యంలో చమురు సంపదలున్న ప్రాంతం మీద తిరుగులేని ఆధిపత్యం సాధించాలన్న ఎత్తుగడ కారణంగానే గాజాలో ఇజ్రాయిల్ సాగిస్తున్న మారణకాండకు నిస్సిగ్గుగా అమెరికా మద్దతు ఇస్తున్నది, దాన్ని వ్యతిరేకిస్తున్న ఎమెన్పై దాడులు చేస్తున్నది. అమెరికా, జర్మనీ బిలియన్ల డాలర్ల విలువగల ఆయుధాలను ఇజ్రాయెల్కు సరఫరా చేస్తున్నాయి. ఇరాన్ మీద దాడికి అవకాశం కోసం చూస్తున్నది, దాని దగ్గర ఉన్న అణ్వాయుధాల గురించి తటపటాయిస్తున్నది. అమెరికా తన ప్రయోజనాలకే ఎప్పుడూ పెద్ద పీటవేస్తుందని ఐరోపాకు తెలిసినప్పటికీ గతంలో తగిలిన ఎదురుదెబ్బల కారణంగా దానితో జూనియర్ భాగస్వామిగా కలసి ప్రయాణిస్తున్నది. స్వతంత్ర పాత్ర పోషించేందుకు ఐరోపా సమాఖ్య, ఉమ్మడి కరెన్సీని కూడా ఏర్పాటు చేసుకుంది.రెండూ దాగుడుమూతలాడుతున్నాయి, మొత్తమ్మీద చూసినపుడు మిత్ర వైరుధ్యాలు పెరుగుతున్నాయి తప్ప తగ్గటం లేదు. కాగల కార్యం గంధర్వుడు తీర్చినట్లు తాము చేయలేని పనిని చైనా చేయటాన్ని గమనిస్తున్నాయి. అయితే దానితో చేతులు కలిపే అవకాశం లేదు గనుక దాన్ని చూపి అమెరికాతో బేరమాడు తున్నాయి. అమెరికాకే అగ్రస్థానం పేరుతో డోనాల్డ్ ట్రంప్ అజెండాను ముందు పెట్టిన తర్వాత కొన్ని సందర్భాల్లో ప్రతిఘటిస్తామని చెప్పటం తాజా పన్నుల యుద్ధంలో చూశాము.ఈ విషయంలో ట్రంప్ వెనక్కు తగ్గినా అలాంటి కత్తి వేలాడుతూనే ఉంటుంది గనుక ఐరోపా తన రక్షణ తానే చూసుకొనేందుకు పూనుకోవటం ఖాయం. దాన్లో భాగమే జర్మనీ పెద్ద మొత్తంలో మిలిటరీ ఖర్చుకు పూనుకోవటం.ఇరవై ఏడు దేశాల ఐరోపా సమాఖ్య 800బిలియన్ యూరోల మిలిటరీ ఖర్చు అదనంగా చేసేందుకు నిర్ణయించింది, ఐరోపా జనాభాలో 24శాతం మంది దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నప్పటికీ ఈ ఖర్చు చేయటాన్ని గమనించాలి.ధనిక దేశాల్లోని కులీనులందరూ తమ లాభాలకు ముప్పులేకుండా భారాలన్నింటినీ కార్మికవర్గం భరించే విధంగా విధానాలను రూపొందిస్తున్నారు. తైవాన్కు ఆయుధాలు విక్రయించటం, దక్షిణ చైనా సముద్రంలో అమెరికా రెచ్చగొట్టుడు చర్యల కారణంగా ఇటీవలి కాలంలో దాని బడ్జెట్ గణనీయంగా పెరిగినట్లు విశ్లేషకులు చెబుతున్నారు. ప్రపంచంలో వంద ఆయుధాలు ఎగుమతి అవుతుంటే వాటిలో 42 అమెరికా, ఫ్రాన్సు, రష్యాల నుంచి పదకొండు చొప్పున, చైనా 5.8, జర్మనీ 5.6 ఎగుమతి చేస్తున్నాయి. ఇక దిగుమతుల్లో అగ్రస్థానంలో ఉన్న భారత్ 9.8, సౌదీ అరేబియా 8.4,కతార్ 7.6, ఉక్రెయిన్ 4.9, పాకిస్తాన్ 4.3, చైనా 2.9 చొప్పున దిగుమతి చేసుకుంటున్నాయి. సిప్రి సమాచారం ప్రకారం మొత్తం తొమ్మిది దేశాల్లో12,121అణ్వాయుధాలు ఉన్నాయి.దేశాల వారిగా మోహరించినవి లేదా సురక్షిత ప్రదేశాల్లో నిల్వ ఉంచినవిగానీ దేశాల వారీ ఇలా ఉన్నాయి.బ్రాకెట్లలోని అంకెలు మోహరించినవి. రష్యా 5,580(1,710), అమెరికా 5,044(1,770), చైనా 500(24), ఫ్రాన్సు 290(280), బ్రిటన్ 225(120), భారత్ 172, పాకిస్తాన్ 170,ఇజ్రాయెల్ 90, ఉత్తర కొరియా 50 కలిగి ఉన్నాయి. మన దేశం దగ్గర అణ్వాయుధాలున్నా వాటిని ప్రయోగించే అవకాశం లేదు గనుక సాంప్రదాయ ఆయుధాలను పెద్ద ఎత్తున దిగుమతి చేసు కోవటంతో ఆయుధ ఎగుమతి దేశాలన్నీ ప్రధాని నరేంద్రమోడీని విశ్వగురువు అంటూ ఆకాశానికెత్తి ఆయుధ ఆర్డర్లు పొందుతున్నాయంటే అతిశయోక్తి కాదు!ఈ విషయంలో ట్రంప్ వెనక్కు తగ్గినా అలాంటి కత్తి వేలాడుతూనే ఉంటుంది గనుక ఐరోపా తన రక్షణ తానే చూసుకొనేందుకు పూనుకోవటం ఖాయం. దాన్లో భాగమే జర్మనీ పెద్ద మొత్తంలో మిలిటరీ ఖర్చుకు పూనుకోవటం.ఇరవై ఏడు దేశాల ఐరోపా సమాఖ్య యూరోల మిలిటరీ ఖర్చు అదనంగా చేసేందుకు నిర్ణయించింది.

# తెలంగాణ కళాకారుల ఎత ఎన్నటికి తీరేను

**పల్లె వెలుగు**

ఈ విషయం అర్థమయితేనే.. సాంస్కృతిక రంగం గురించి అవగతమవుతుంది. పదేండ్లపాటు ఒకరు, రెండేండ్లుగా మరొకరు, ఇద్దరు ముఖ్యమంత్రులు మారినా సాంస్కృతిక శాఖకు ప్రత్యేకంగా ఒరిగిందేమీ లేదు. ఇప్పటికీ తెలంగాణ'పాట'కు ఒక సమగ్ర ప్రణాళిక లేదంటే అతిశయోక్తి కాదు. గత ప్రభుత్వం దశాబ్దాకాలంగా 'పాట'ను బిచ్చగత్తెను చేస్తే దానికి తెలంగాణ కవులు చరమగీతం పాడారు. కొందరికి కోట్లు, ఇండ్ల ప్లాట్లు? ఇచ్చారు. మరి గ్రామీణ జానపద, యక్షగాన, గిరిజన ఆదివాసి కళాకారులకు పరిస్థితి ఏంటి? ఈ వ్యత్యాసం, ఈ వివక్ష ఎందుకని కళాకారులు అడుగుతున్నా.. ఆందోళనలు చేస్తున్నా ఎవరూ పట్టించుకోలేదు. ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో అన్నీ వాగ్దానాలే తప్ప ఆచరణ లేదు. తమ జీవితాలను బాగు చేయాలని, మేనిఫెస్టోలో చెప్పిన అంశాలన్నీ అమలు చేయాలని విన్నవిస్తున్నా వారి గోస వినేవారు లేరు. 550 మంది కళాకారులు ప్రగతి భవన్‌లో ప్రణామ ప్రగతి గానాలు పాడినంత మాత్రాన తెలంగాణలో సాంస్కృతిక రంగానికి వైభవం వస్తుందా? యావత్తు లక్షలాదిమంది కళాకారుల సంక్షేమం మాటేమిటి ? వారి జీవన భృతి ఏమిటి? పాలకులు ఎప్పుడైనా ఆలోచించారా? పల్లెపాటపై పగబట్టిన వారు నాడు, నేడు ఒకే తానులోని గుడ్డ ముక్కలేనా? అన్న సంశయం అందరినోళ్లలో నానుతున్నది. కోటి ఆశల తెలంగాణ కనీస కోరికలు తీరనే లేదు, కొట్లాట తప్పనే లేదు, కళాకారుల వైపు నుండి ఎమ్మెల్సీలున్నా చేసిందేమీ లేదు.సర్వత్రా సాంస్కృతిక రంగం సంక్షోభంలో ఉన్నా..తెలంగాణ కళాకారుల గోడు ఏనాడూ శాసనమండలిలో ప్రతిధ్వనించలేదు. ఇగ రవీంద్ర భారతి అంటే? అది ఆధిపత్య హారతి, మూస కార్యక్రమాలు, అవి కూడా కొంతమందికే పరిమితమై అధికారి అనుచరగణంతో అలరారుతున్నది. ఏడాది పొడవునా అన్‌లైన్ బుకింగ్‌లు తప్ప జానపద వృత్తి కళా కారులకు ఆదివాసి, గిరిజన, కళలకు చోటు దక్కడం లేదు. అవార్డులు, రివార్డులు, పుట్టిన రోజు పురస్కారాలకు దాసోహానికి నిలయంగా మారిందనే అపవాదును అది మూటకట్టుకుంది. ఇక భాషా సంస్కృతి శాఖను చూస్తే.. ఏనాడైనా సాంస్కృతిక సంస్థలతో సమావేశం ఏర్పాటు చేసి సం యుక్త అభిప్రాయం తీసుకుందా? ఇష్టారాజ్యంగా వందిమాగదుల లాలన పాలనలో



పాలకుల మెప్పు తప్ప కళాకారుల అవేదన పట్టించుకున్నదా? రవీంద్రభారతి చుట్టూ తిరిగే కొంతమంది కళాకారులతో ఒక వ్యవస్థగా ఏర్పడిందే తప్ప, అడుగంటిన కళారూపాలను వెలికితీయాలన్న కనీససోయి లేకుండా ఉన్నది. సామాజిక సాంస్కృతిక, సాహిత్య ప్రదర్శనలతో నిత్యం ప్రేక్షకులను అలరించే కళావేదిక కావాలన్న సంకల్పం, ఒకప్పుడు రవీంద్రభారతి సాధించుకున్నదంతా.. ఇప్పుడున్న పాలక,అధికార యంత్రాంగం హయాంలో మొత్తం పోతున్నది. తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాల గురించి కూడా చర్చించిన పరిస్థితి లేదు. భాష రోజురోజుకూ కనుమరుగవుతున్నా దాన్ని కాపాడుకోవాలనే ఆలోచన లేదు. ఆ శాఖలో కూడా అంతా ఆధిపత్యం రంగరించుకున్నదన్న ఆరోపణ ఉండనే ఉన్నది. ఓవైపు జవాబుదారితనం లేక, పారదర్శకత కనపడక, కళాకారుల పట్ల కనికరం కూడా కరువైందనే ఆవేదన వ్యక్తమవుతున్నది. కర్నాటకను కాంగ్రెస్ ప్రభుత్వం ఆదర్శంగా తీసుకుంటున్నదని ఇక్కడి అధికార యంత్రాంగం చెబుతున్నది. మంచిదే, కానీ అక్కడ జానపద అకాడమీ ఏర్పాటు చేసింది. ఇక్కడ ఎందుకు అమలు చేయట్లేదన్న ప్రశ్నకు సమాధానం లేదు. సాంస్కృతిక రంగానికి రూ.74 కోట్లు కేటాయిస్తే సాంస్కృతిక సారథి కళాకారుల జీతభత్యాలకు 34 కోట్ల 35 లక్షలు పోతుంటే, మరి గ్రామీణ కళాకారుల పరిస్థితి ఏంటి? వారికి పట్టెడన్నం, పాత వస్త్రం ఇచ్చే కనీస సంక్షేమం పథకమైన ప్రవేశపెట్టిందా? మిగిలిన నలభై కోట్లు దేనికోసం ఉపయోగిస్తున్నారనే వివరాలు కూడా లేవు. ఇలాగైతే తెలంగాణలో అడుగంటిన కళలన్నీ ఏ విధంగా అభివృద్ధి చేస్తారు? కళాకారుల ఆటా, పాటలు కనుమరుగయ్యేలా పాలకులు పాటపై పగబట్టినా, కడుపు గట్టుకొని పేగులు తెగినా ఆ పాటనే నమ్ముకున్న కళాకారులకు చేయూతను అందించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి లేదా? కనీసం వారి అభిప్రాయాలు తెలుసుకునే ప్రయత్నం చేయకపోవడాన్ని ఏమనుకోవాలి? ఉమ్మడి ఏపీలో ఒకప్పుడు డిపిఆర్ఓ పరిధిలో గ్రామీణ కళాకారులకు గుర్తింపు ఉండేది. బస్సు, రైలు ప్రయాణ సౌకర్యాలు, గుర్తింపు కార్డులు ఉపాధి అవకాశాలుండేవి. కానీ, ప్రత్యేక తెలంగాణలో రవీంద్రభారతి చుట్టూ చెప్పులరిగేలా తిరిగినా ఒక్క కార్డు దొరకని దుస్థితి ఉందంటే ఇది ఏకపక్ష పాలన కాకుంటే సంక్షేమ పాలన అంటారా? కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రతి కళాకారునికి రూ. ఐదువేల పింఛన్ ఇస్తామని పేర్కొంది. తెలుగు సినిమా, సాంస్కృతిక రంగానికి ఒక విధానాన్ని తీసుకొస్తామని చెప్పింది. ఇందులో ఏ చర్చ కూడా జరగలేదు. తెలంగాణ సినిమా అకాడమీ, తెలంగాణ ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలన్న ఆలోచనే చేయడం లేదు. కళాకారులకు ఎన్నో హామీలిచ్చి, ఓట్లు వేయించుకుని గద్దెనెక్కాక ఇప్పుడు పూర్తిగా విస్మరిస్తున్నది. తెలంగాణలో పంచభూతాలు శోకని నేల ఉండొచ్చు. కానీ జానపదానికి పరవశించని మనిషి ఉండడు. ఆలాంటి జానపదానికి నాడు, నేడు, ఏన్నడూ జానెడు చోటు దక్కడం లేదు.తెలంగాణ కళా కారులకు పాలకుల సానుభూతి అక్కర్లేదు. ప్రజల సంఘీభావం కావాలి. అందరి కష్టాల్లో..బాధల్లో భాగమైన కళాకారులు అందరి స్వేచ్ఛలోనే తన స్వేచ్ఛ ఉందని నమ్మిన కళాకారులు ప్రభుత్వాలను ఏనాడూ యాచించింది లేదు. పాలకులు ఆదరించనూ లేదు.వీళ్ల కళను కీర్తించేందుకు ప్రోత్సహించడానికి చేసిన ప్రయత్నాలు ఏ ఒక్కటి లేవు. అందుకే తెలంగాణలో సినిమా, జానపద,సకల కళల జాయింట్ యాక్షన్ కమిటీ పదహారు సంఘాలతో ఏర్పడి చర్చించిన సమస్యలు ప్రభుత్వం దృష్టికి తెచ్చినా కనీస స్పందన లేదు. ఇక ఓపిక నశించింది.తెలంగాణ కోసం డప్పులు కొట్టిన చేతులు 'దండోరా' వేస్తున్నాయి. కోలాటం ఆడాల్సిన చేతులు క్రోధగీతాలు పాడుతున్నాయి. పథకాలు ప్రచారం చేయాల్సిన చేతులు నేడు పిడికిళ్లు ఎత్తుతున్నాయి. పాలకుల మెడలు వంచి హామీలు అమలు చేయించాలి. తెలంగాణ పోరాటం వలే ఆటాపాటల రూపంలో మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టాలి. దీనికి యావత్తు కళాకారులు సమయత్తమవ్వాలి.సర్కారుకు తమ సత్తా చాటాలి.

# సుప్రీంకోర్టుకు రాష్ట్రపతి ప్రశ్నలు ఆశ్చర్యకరం

అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టుకు దేశ రాష్ట్రపతి పద్నాలుగు ప్రశ్నలు సంధించడం, న్యాయ సలహా కోరడం ఆశ్చర్యంగా ఉంది. రాజ్యాంగ మౌలిక సూత్రాలను పరిరక్షిస్తూ అన్ని వ్యవస్థలను కాపాడవలసిన ప్రధాన బాధ్యత రాజ్యాంగ వ్యవస్థలదే. ప్రథమ పౌరుడు అంటే రాష్ట్రపతి నుండి మొత్తం పౌరులందరికీ చట్టం అందరికీ సమానంగా వర్తిస్తుంది. ప్రతిఒక్కరూ తమ విధులను సకాలంలో నిర్వర్తించాలి. ఎవరికీ ఎటువంటి మినహాయింపు ఉండకూడదు. నిర్దిష్ట కాల పరిమితిలో రాష్ట్రపతి నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు చెప్పడంలో తప్పేమీలేదు. అది పూర్తిగా సముచితమే. మరి అసలు సమస్య ఎక్కడ ఉత్పన్నమైంది? ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాలు అసెంబ్లీలో అనేక బిల్లులు ప్రవేశపెడతాయి. వాటి ఆమోదం తర్వాత మాత్రమే ఆ బిల్లులను గవర్నర్ల వద్దకు తుది ఆమోదముద్ర కోసం పంపిస్తారు. తమిళనాడు, కేరళతో సహా ఆయా రాష్ట్రాల అసెంబ్లీలు ఆమోదించిన తర్వాత కూడా గవర్నర్లు రాజకీయ ఉద్దేశాలతో ఆ బిల్లులను అనేక నెలలపాటు ఎటువంటి నిర్ణయం తీసుకోకుండా తొక్కిపెట్టారు. రాష్ట్రాల హక్కులను హరించడమే కాకుండా, దాడి కూడా. అందువల్లనే ఇటీవల కొన్ని రోజుల కిందట సుప్రీంకోర్టు జోక్యం చేసుకుంది. ఇందులో కీలకమైన తీర్పు ఏమిటో కూడా చూడాలి. గవర్నర్లను కచ్చితంగా ఆమోదించి తీరాలని కోర్టు ఎక్కడా చెప్పలేదు. కాలయాపన లేకుండా నిర్దిష్ట సమయంలో నిర్ణయం తీసుకోమని మాత్రమే స్పష్టం చేసింది. అసలు రాజ్యాంగ అధిపతి అయిన రాష్ట్రపతి తగిన విధంగా జోక్యం చేసుకుని తనకున్న విశిష్టమైన అధికారాలతో గవర్నర్లకు సరైన దిశానిర్దేశం చేస్తే ఇలాంటి సమస్యలు ఉత్పన్నమయ్యేవే కాదు. పైగా గవర్నర్ల నియామకాల్లో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం



అనుసరిస్తున్న తీరు కూడా తీవ్ర విమర్శలకు తావిస్తున్నది. రాజ్యాంగ వ్యవస్థలే కాదు, స్వతంత్రంగా వ్యవహరించాల్సిన సంస్థలపైనా ఆధిపత్యం చెలాయించే ధోరణి పెరిగింది. ఇప్పటికైనా రాజ్యాంగ వ్యవస్థల మధ్య సమన్వయం అవసరం. దానికి రాజకీయపరమైన వివాదాలకు తావివ్వకుండా గవర్నర్లు వ్యవహరిస్తేనే ఈ సమస్యకు ముగింపు. అందుకు కేంద్ర ప్రభుత్వం హుందాగా వ్యవహరించాలి. అన్ని రాష్ట్రాలను వివక్షలేకుండా సమానంగా చూడాలి. నిధులు, ఇతర అభివృద్ధి విషయాల్లో సహకరించాలి. అసలు రాజ్యాంగ అధిపతి అయిన రాష్ట్రపతి తగిన విధంగా జోక్యం చేసుకుని తనకున్న విశిష్టమైన అధికారాలతో గవర్నర్లకు సరైన దిశానిర్దేశం చేస్తే ఇలాంటి సమస్యలు ఉత్పన్నమయ్యేవే కాదు. పైగా గవర్నర్ల నియామకాల్లో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు కూడా తీవ్ర విమర్శలకు తావిస్తున్నది. రాజ్యాంగ వ్యవస్థలే కాదు, స్వతంత్రంగా వ్యవహరించాల్సిన సంస్థలపైనా ఆధిపత్యం చెలాయించే ధోరణి పెరిగింది. ఇప్పటికైనా రాజ్యాంగ వ్యవస్థల మధ్య సమన్వయం అవసరం. దానికి రాజకీయపరమైన వివాదాలకు తావివ్వకుండా గవర్నర్లు వ్యవహరిస్తేనే ఈ సమస్యకు ముగింపు. అందుకు కేంద్ర ప్రభుత్వం హుందాగా వ్యవహరించాలి. అన్ని రాష్ట్రాలను వివక్షలేకుండా సమానంగా చూడాలి. నిధులు, ఇతర అభివృద్ధి విషయాల్లో సహకరించాలి. గవర్నర్లను అడ్డుపెట్టుకుని కక్ష సాధింపు చర్యలు సమచితం కాదన్న విషయాన్ని గ్రహించాలి.సామ్రాజ్యవాదం, యుద్ధోన్మాదంతో అమెరికా, ఇజ్రాయిల్ జరిపిన దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా ఖమేనీ హత్యకు గురికావడం పట్ల కానెల్ తీవ్ర సంతాపం తెలిపారు. ఈ మేరకు ఆయన హవానాలోని ఇరాన్ రాయబార కార్యాలయాన్ని సందర్శించారు. ఖమేనీ హత్య జరిగిన విషయం తెలుసుకొని తీవ్ర దు:ఖం, బాధ కలిగిందని తెలిపారు. అమెరికా, ఇజ్రాయిల్ దాడి క్రూరమైన చర్యగా పేర్కొన్నారు. ఇది అంతర్జాతీయ చట్టాలు, నైతిక ప్రమాణాల ఉల్లంఘన అని ఆరోపించారు. ఖమేనీని ఇరాన్ ప్రజల గొప్ప నాయకుడిగా, అంతర్జాతీయస్థాయిలో గౌరవనీయ రాజనీతిజ్ఞుడుగా గుర్తు చేసుకుంటామని కానెల్ తెలిపారు. ఈ అంశాలపై చర్చించాలని డిమాండ్ చేశారు. వాటి ఆమోదం తర్వాత మాత్రమే ఆ బిల్లులను గవర్నర్ల వద్దకు తుది ఆమోదముద్ర కోసం పంపిస్తారు. తమిళనాడు, కేరళతో సహా ఆయా రాష్ట్రాల అసెంబ్లీలు ఆమోదించిన తర్వాత కూడా గవర్నర్లు దీనికి ప్రభుత్వం అంగీకరించలేదు. ప్రతిపక్ష నేతలు ఇలా నినాదాలు చేయడంతో సభా కార్యక్రమాలు సజావుగా సాగలేదు. దీంతో పలుమార్లు సభ వాయిదా పడింది. చివరకు మధ్యాహ్నం మూడు గంటలకు సభను వాయిదా వేశారు. తిరిగి సభ మంగళవారం ప్రారంభమవుతుందని ప్రకటించారు. అనంతరం కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ మీడియాతో మాట్లాడారు. ఇరాన్ యుద్ధం మన దేశంపై కూడా తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. దేశ ఆర్థిక పరిస్థితి దిగజారుతుందని, ఇప్పటికే స్టాక్ మార్కెట్లు నష్టపోతున్నాయని రాహుల్ అన్నారు. చమురుర ధరలు కూడా పెరుగుతున్నాయని, ఇవన్నీ ప్రజా సమస్యలే అని రాహుల్ వ్యాఖ్యానించారు.

# పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరం

**టిడిపి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు మాధవరావు దేశాయ్**



**నందవరం పల్లె వెలుగు మార్చి 9**

నందవరం మండలంలో నందవరం గ్రామం ప్రజలు పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరమని టిడిపి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు మాధవరావు దేశాయ్ తెలిపారు.సీఎం రిలీఫ్ ఫండ్ కింద చెక్కులు పొందిన వడ్డగిరి నరసింహులు,దేవేంద్ర,మాధవరావు దేశాయ్ ను శాలువా,పూలమాలతో సంబంధించిన సోమవారం సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.పేద ప్రజలు అనారోగ్యాలకు తమ సంపాదనను ఖర్చు చేసుకుంటున్నారని,వైద్య ఖర్చులతో చాలా కుటుంబాలు అప్పుల ఊబిలో ఇరుక్కుపోతున్నాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కొరకు కోట్ల రూపాయలను ఖర్చు చేసిందని తెలిపారు. పేదలు వైద్యం కోసం ఖర్చు చేసిన ఆర్థిక భారాన్ని కూటమి ప్రభుత్వం సీఎం సహాయ నిధి కింద ఆర్థిక సహాయాన్ని అందిస్తూ పేద ప్రజలకు ఆర్థిక భరోసా కల్పిస్తుందని తెలిపారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మండలంలో వందల మంది పేద ప్రజలకు కోట్ల రూపాయలను అందించామన్నారు. లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు,ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డికి,అదేవిధంగా ప్రభుత్వ సహాయాన్ని అందించడంలో సహకారం అందించిన మాధవరావు దేశయ్ కు ధన్యవాదాలు తెలిపారు.

# మృతుని కుటుంబానికి ఆటో యూనియన్ ఆర్థిక చేయూత

**వెల్దండ మార్చి 09 పల్లె వెలుగు దినపత్రిక:**



వెల్దండ మండలం ఉప్ప గట్టు గ్రామపంచాయతీ పరిధిలోని మల్లాయ గుండు తండాకు చెందిన చంద్యా నాయక్ (64) ఆటో ఇటీవల తీవ్ర అస్వస్థతకు గురికావడంతో హైదరాబాద్ లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ.. ఆదివారం సాయంత్రం చంద్యా నాయక్ మరణించడం జరిగింది. ఈ విషయాన్ని తెలుసుకున్న ఆటో యూనియన్ అధ్యక్షులు పోలే తిరుపతయ్య ఆటో యూనియన్ సభ్యులందరి సహకారంతో జమ చేసిన రూ. 3 వేల రూపాయలను మృతుని కుమారునికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆపద కాల సమయంలో ఆటో డ్రైవర్లకు ఆటో యూనియన్ సంఘం సభ్యులు అండగా నిలిచినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. యూనియన్ సభ్యుల సహకారంతో మరింత ముందుకు వెళ్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పకాడి. అంజయ్య, ఆటో యూనియన్ సభ్యులు శివ నాయక్, లోకి లాల్ నాయక్, పాండు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# లంచం తీసుకుంటూ ఇద్దరు ఎస్ఐలు ఏసీబీకి చిక్కారు

**తెలంగాణ స్టేట్ బ్యూరో / రామన్న/ మార్చి 9 (నంది పత్రిక)**



హైదరాబాద్‌లో లంచం తీసుకుంటూ ఇద్దరు సబ్‌ఇన్‌స్పెక్టర్లు అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, ఎల్బీనగర్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న ఎస్ఐలు బాబునాయక్, ప్రమోద్ ఒక కేసులో నిందితుడికి 41 నోటీసులు ఇవ్వాల్సిన విషయమై ఫిర్యాదుదారుడి వద్ద నుంచి రూ.1 లక్ష లంచం డిమాండ్ చేశారు. దీనిపై బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించగా, వారి సూచనల మేరకు ఫిర్యాదుదారు లంచం అందజేస్తుండగా ఏసీబీ అధికారులు దాడి చేసి ఇద్దరు ఎస్ఐలను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఏసీబీ అధికారులు వెల్లడించారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com